

మేం వచ్చాక
అన్నీ సరిచేస్తాం: పెద్దిరెడ్డి

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక





ఎవరికీ భయపడను..
నా బ్రాండ్ ఇమేజ్ అదే

సంపుటి : 03 సంచిక : 312 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, శనివారం 27-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## రాహుల్ గాంధీనే మా నేత, ఆయనను పీఎం చేయడమే ప్రియాంక లక్ష్యం..

ప్రియాంక గాంధీ ఏకైక లక్ష్యం దేశ ప్రధానిగా రాహుల్‌గాంధీని చూడటం'

- రాహుల్ గాంధీనే తమకు, తన పార్టీ కార్యకర్తలకు నాయకుడు
- ప్రధానమంత్రి కావాలనే కోరిక ప్రియాంకగాంధీకి కూడా లేదని, రాహుల్‌ను దేశ ప్రధానిని చేసేందుకు ఆమె కట్టుబడి ఉన్నారు





న్యూఢిల్లీ: ప్రియాంక గాంధీని పార్టీ ప్రధాని అభ్యర్థిగా ప్రకటించాలనే డిమాండ్లు వస్తున్నాయన్నాంటూ జరుగుతున్న ప్రచారాన్ని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తోసిపుచ్చారు. ఇవన్నీ ఊహాగానాలేనని అన్నారు. రాహుల్ గాంధీనే తమకు, తన పార్టీ కార్యకర్తలకు నాయకుడని చెప్పారు. ప్రధానమంత్రి కావాలనే మిగతా..2లో

## స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానంలో సేవలందించాలి



అమరావతి: స్వర్ణాంధ్ర లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి సీఎస్ విజయానంద్‌తో పాటు జలవనరులు, రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానంలో వేగంగా పౌరులకు మెరుగైన సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. సుస్థిరాభివృద్ధితో పాటు స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు నిర్దేశించుకోవాల్సిన అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. ప్రభుత్వ శాఖల మధ్య మెరుగైన సమన్వయం, తక్కువ వ్యయంతో ఇంధనం, విద్యుత్, రవాణా, నీటి భద్రత అందించటమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జీరో పావర్టీ, మానవ వనరుల అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, సాంకేతికత మేళవింపు తదితర అంశాల ఆధారంగా లక్ష్యాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.



## సర్పంచ్‌లకు నేరుగా ప్రత్యేక అభివృద్ధి నిధులు ఇస్తాం

కొడంగల్ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లకు తీపి కబురు చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం ఇకపై సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ప్రకటించారు. పెద్ద గ్రామాలకు రూ.10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ.5 లక్షలు చొప్పున ప్రత్యేక అభివృద్ధి నిధిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నిధులు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల జోక్యం లేకుండా నేరుగా గ్రామ పంచాయతీలకు అందుతాయని సీఎం స్పష్టం చేశారు. దీని ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు జారీ మిగతా..2లో

## ప్రధాని అభ్యర్థిగా ప్రియాంక గాంధీ పేరును ప్రతిపాదించిన కాంగ్రెస్ ఎంపీ..



ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రియాంక గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఉండాలనే చర్చపై బీజేపీ స్పందించింది. మిగతా..2లో

## రైతు భరోసా పథకంపై కీలక మార్పులు



ఇకపై నాగలి పట్టి సాగు చేసే రైతులకే రైతు భరోసా నిధులని స్పష్టం చేసిన సీఎం రేవంత్

హైదరాబాద్: ఈ పథకం అమలు, మార్గదర్శకాలపై జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమైన ప్రకటన చేశారు. మిగతా..2లో

## సంక్రాంతికి పల్లె సీమల్లో అన్న క్యాంటీన్లు



- 3.16 కోట్ల మంది మధ్యాహ్న భోజనం
- గ్రామీణ ప్రాంతాలైన నియోజకవర్గ, మండల కేంద్రాల్లో 70 క్యాంటీన్లు



## 20 ఏళ్ల తర్వాత చేతులు కలిపిన ఠాక్రే సోదరులు

- కలిసి పోటీ చేస్తామని ప్రకటించిన శివసేన (యూబీటీ, ఎంఎన్ఎస్)
- ముంబైకి మరాఠీ మేయర్ వస్తారన్న రాజ్ ఠాక్రే
- ముంబై మాతోనే ఉంటుందన్న ఉద్ధవ్ ఠాక్రే

మహారాష్ట్ర: మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రెండు దశాబ్దాల తర్వాత ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే కలుసుకున్నారు. బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ఎన్నికల్లో శివసేన (యూబీటీ), ఎంఎన్ఎస్ కలిసి పోటీ చేస్తాయని ఇరువురు అగ్రనేతలు ప్రకటించారు. ముంబైకి మరాఠీ మేయర్ వస్తారని మిగతా..2లో

## 2029 ఎన్నికల్లో అదే చేస్తానని ప్రకటన!



- పెద్దల భూములను కాపాడటం కోసం పేదల భూములు లాక్కున్నారు
- బీఆర్ఎస్ లోకి వెళ్ళేది లేదు
- కేంద్రమంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తా
- రీజినల్ రింగ్ రోడ్ నిర్వాసిత రైతుల కోసం పోరాటం చేస్తా

## కేసీఆర్‌కు అధికారం దక్కనివ్వను.. ఇదే నా శపథం

- నేను రాజకీయాల్లో ఉన్నంత వరకు కల్వకుంట్ల కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం: రేవంత్ రెడ్డి
- కొడంగల్ బిడ్డగా ఇదే గడ్డ మీద నుంచి చెబుతున్నానని సవాల్
- బీఆర్ఎస్ గతం కాంగ్రెస్ భవిష్యత్తు అన్న రేవంత్ రెడ్డి
- కేసీఆర్ నన్ను జైలుకు పంపించి నా కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టాడని వ్యాఖ్య



కోస్గి: తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్, ఆయన కుటుంబానికి అధికారం దక్కనివ్వనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శపథం చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన సభలో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "రెండేళ్ల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి తోలు తీస్తానంటున్నారు. కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు. గతంలో నన్ను, నా కుటుంబాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారు. పగ సాధించడం మెదలుపెడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని వదిలిపెట్టా. నేను ప్రమాణం చేసినప్పుడే కూలబడ్డారు.. ఇంతకంటే పెద్ద శిక్ష ఇంకేం ఉంటుంది. ఫాంహౌస్‌ను కేసీఆర్ బందీఖానాగా మార్చుకుని చుట్టూ పోలీసులున్నారు. చర్లపల్లికైనా, చంచల్‌గూడ జైలుకు పంపినా అదే పరిస్థితి ఉంటుంది కదా. నన్ను గెలకవద్దు.. మిగతా..2లో

## వృద్ధురాలికి ఇచ్చిన మాట కోసం.. ఇప్పటంలో పవన్ పర్యటన

వైకాపా హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లు కూల్చివేశారు

- జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతో ఇలా చేశారనే ఆరోపణలున్నాయి
- వృద్ధురాలికి రూ.50వేలు,





ఆమె మనవడి చదువుకు రూ.లక్ష ఆర్థిక సాయం

తాడేపల్లి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటంలో పర్యటించారు. వైకాపా హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లు కూల్చివేశారు. జనసేన ఆవిర్భావ మిగతా..2లో



## నిర్దేశిత గడువులోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

- ధాన్యం కొనుగోళ్లు సహా వివిధ పంట ఉత్పత్తుల మార్కెటింగ్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష
- మామిడి రైతులకు ప్రాసెసింగ్ యూనిట్లు సహకరించాలని సూచన

అమరావతి: ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రైతులకు ప్రయోజనం చేకూరేలా రబీ - ఖరీఫ్ - రబీ పంటలకు సంబంధించిన క్యాలెండర్‌ను రూపొందించాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. పంటల హార్వెస్టింగ్, మార్కెటింగ్ ప్రక్రియలు సక్రమంగా జరిగేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలో ధాన్యం సేకరణ, వివిధ పంట ఉత్పత్తుల మిగతా..2లో

## తిరుపతి వైకుంఠ ఏకాదశి భద్రతా ఏర్పాట్లపై సమీక్షా సమావేశం



- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం
- డిసెంబరు 30, 31, జనవరి 1వతేదీల్లో లక్షా 80వేలమంది భక్తులు దర్శనం చేసుకునే అవకాశం
- తిరుపతి బస్టాండ్, రైల్వేస్టేషన్, ప్రధాన కూడళ్లు, స్థానిక ఆలయాల వద్ద భద్రతను రెట్టింపు చేస్తున్నాం
- డ్రోన్ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తాం

అఖండ భూమి

శనివారం 27-12-2025

## సర్పంచ్‌లకు నేరుగా ప్రత్యేక
# అభివృద్ధి నిధులు ఇస్తాం

మొదటి పేజి తరువాయి

అలాగే గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. తన రాజకీయ ప్రయాణంలో కొడంగల్ ప్రజల సహకారాన్ని గుర్తు చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, "2009 నుంచి మీరు నన్ను మీ భుజాలపై మోశారు. మీ నమ్మకమే నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చింది" అని అన్నారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. గ్రామాల్లో వివక్ష లేకుండా పాలన సాగాలని, పార్టీలు-పంతాలు పక్కన పెట్టి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల అభివ ృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సీఎం కోరారు. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివ ృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం ముందుకు సాగుతాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందరరేగా గ్రామాలే దేశానికి వెన్నెముక అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## రైతు భరోసా పథకంపై
# కీలక మార్పులు

మొదటి పేజి తరువాయి

ఇకపై రైతు భరోసా నిధులను కేవలం సాగు చేసే రైతులకే అందించాలని ఆయన ఆదేశించారు. సాగుకు అనుకూలంగా లేని భూములకు గతంలో ఇచ్చినట్లుగా ఇవ్వడం సాధ్యం కాదని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పథకాన్ని ప్రారంభించింది. రైతన్నలకు పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ.4 వేల చొప్పున రెండు సీజన్లకు రూ.8 వేలు మొదట చెల్లించింది. ఆ తర్వాత పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.5 వేలకు పెంచింది. అయితే, ఈ పథకంలో అనర్హులు లబ్ధి పొందుతున్నారని ఆరోపణలు వచ్చాయి. వ్యవసాయం చేయని వారు, బీడు భూములు, కొండలు, గుట్టలు ఉన్న భూములకు కూడా నిధులు పొందినట్లు గుర్తించారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు బంధు పథకాన్ని రైతు భరోసా పథకంగా మార్పు చేస్తూ, ఎకరాకు పెట్టుబడి సాయం రూ.6 వేలకు పెంచింది. ఈ పథకం ద్వారా అనర్హులు సైతం లబ్ధి పొందుతున్నారని రేవంత్ ప్రభుత్వం గుర్తించింది. ఈ క్రమంలో అర్హులైన రైతులకే ఈ పథకాన్ని వర్తింపజేయాలని నిర?యానికి వచ్చింది. సాగు చేసే భూములకు మాత్రమే పెట్టుబడి సాయం అందించాలని నిర్ణయించారు.

## వృద్ధురాలికి ఇచ్చిన మాట కోసం..
# ఇప్పటంలో పవన్ పర్యటన

మొదటి పేజి తరువాయి

సభకు భూములు ఇచ్చారనే కక్షతో ఇలా చేశారనే ఆరోపణలున్నాయి. అప్పట్లో పవన్ కల్యాణ్ ఈ గ్రామంలో పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల్లో గెలిచాక మళ్లీ రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మ అనే వ ృద్ధురాలు ఆయన్ను కోరింది. ఈ నేపథ్యంలో ఆమెకు ఇచ్చిన మాట మేరకు ఇప్పటం చేరుకున్న పవన్.. నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లారు. ఆయనకు వ ృద్ధురాలు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఆమెను పవన్ ఆత్మీయ ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. వ ృద్ధురాలికి రూ.50వేలు, ఆమె మనవడి చదువుకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. నాగేశ్వరమ్మ కుటుంబసభ్యులతో ఆయన మాట్లాడారు. ఆమె మనవడి చదువు కోసం ప్రతి నెలా తన వేతనం నుంచి రూ.5వేలు ఇవ్వాలని పవన్ నిర్ణయించారు. అనంతరం నాగేశ్వరమ్మ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పవన్ తమ ఇంటికి రావడం సంతోషంగా ఉందన్నారు. ఇంటికి పెద్ద కుమారుడిలా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారని ఆమె చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారని తెలిపారు.

## నిర్దేశిత గడువులోగా ధాన్యం
# కొనుగోళ్లు పూర్తి చేయాలి

మొదటి పేజి తరువాయి

వివిధ పంట ఉత్పత్తుల మార్కెటింగ్‌పై నిన్న ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రబీ- ఖరీఫ్- రబీ సీజన్లలో ఏయే పంటలు వేయాలి, రైతులకు ఏది లాభదాయకం అనే విషయాలపై రైతుల్లో అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. పంట ఉత్పత్తుల నాణ్యతను పెంచడంతో పాటు, కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు తగిన సూచనలు ఇవ్వాలని అన్నారు. కోల్డ్ చైన్ వ్యవస్థతో పాటు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు ఉత్పత్తులను తరలించేందుకు, వాటి ప్రాసెసింగ్‌పై ద ృష్టి సారించాలని సీఎం సూచించారు. దేశవ్యాప్తంగా వివిధ మార్కెట్లకు పంట ఉత్పత్తులను తరలించేందుకు వీలుగా రైల్ కార్గో వంటి లాజిస్టిక్స్ సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అన్నారు. వివిధ జిల్లాల్లో నిర్దేశించిన గడువులోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎదురవుతున్న బ్యాంకు గ్యారెంటీ సమస్యలను పరిష్కరించి, రైతులకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ఈ మేరకు సమీక్ష నుంచే రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కన్వీనర్‌తో ముఖ్యమంత్రి మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహాలో బ్యాంక్ గ్యారెంటీలు ఇవ్వాలని సీఎం బ్యాంకర్లను ఆదేశించారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానం మేరకు తక్షణమే చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతుల నుంచి చేసే కొనుగోళ్లలో మిల్లర్లు ఎక్కడా అక్రమాలకు పాల్పడకుండా చూడాలని సీఎం సూచనలు జారీ చేశారు. ఈ సమీక్షకు మంత్రులు కె. అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ వర్చువల్‌గా హాజరయ్యారు.

## 20 ఏళ్ల తర్వాత చేతులు కలిపిన ఠాక్రే సోదరులు

మొదటి పేజి తరువాయి

ముంబైకి మరాఠీ మేయర్ వస్తారని రాజ్ ఠాక్రే పేర్కొనగా, ఏం జరిగినా ముంబై తమతోనే ఉంటుందని ఉద్ధవ్ ఠాక్రే వెల్లడించారు. బ ృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు 28 కార్పొరేషన్లకు జనవరి 15న పోలింగ్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే, 32 జిల్లాల కౌన్సిళ్లు, 336 పంచాయతీ సమితులకు ఒకే విడతలో ఓటింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నట్లు ప్రకటించాయి. ఇదొక చారిత్రాత్మక ప్రారంభమని శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ అభివరి?ంచారు. బీజేపీ, ఏక్‌నాథ్ షిండే నేత ృత్వంలోని శివసేనతో అసంత ృప్తితో ఉన్న వారు తమతో కలిసి రావొచ్చని ఆహ్వానించారు. 2005లో విడిపోయిన వీరు దాదాపు 20 ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకున్నారు. కొన్ని నెలల క్రితం తొలిసారి ఈ ఇద్దరు ఒకే వేదికపై కనిపించారు. ఠాక్రే సోదరుల కలయికపై బీజేపీ స్పందించింది. వారి పొత్తు చారిత్రక ఓటమికి నాంది అవుతుందని పేర్కొంది. ఉద్ధవ్ ఠాక్రే కాంగ్రెస్, శరద్ పవార్‌లతో కలిసిన విషయాన్ని ఈ సందరరేగా బీజేపీ గుర్తు చేసింది. శివసేనతో కలిస్తే రాజ్ ఠాక్రేకు ఓటమి తప్ప మరేమీ ఉండదని అన్నారు.

## ప్రధాని అభ్యర్థిగా ప్రియాంక గాంధీ
# పేరును ప్రతిపాదించిన కాంగ్రెస్ ఎంపీ..

ఐఎన్‌సీ అంటే సాధారణంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అని కానీ ఈ పేరు కంటే 'ఐ నీడ్ కన్ఫ్యూజన్' అనే పేరు ఆ పార్టీకి బాగా సరిపోతుందని ఎద్దేవా చేశారు. జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో ముఠా రాజకీయాలు కనిపిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా షెహజాద్ పూనవాలా పలు అంశాలను ఉదహరించారు. రాజస్థాన్‌లో సచిన్ పైలట్, అశోక్ గెహ్లాట్, హిమాచల్ ప్రదేశ్‌లో ప్రతిభా సింగ్, సుఖ్విందర్ సింగ్ సఖు, కర్ణాటకలో డీ.కే. శివకుమార్, సిద్ధరామయ్య ఇలా నేతల మధ్య గ్రూపులు ఉన్నాయని గుర్తు చేశారు. ఇప్పుడు జాతీయ స్థాయిలో రాహుల్ కాంగ్రెస్, ప్రియాంక కాంగ్రెస్ వర్గాలుగా చీలిపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రకటనలు రాహుల్ గాంధీపై విశ్వాసం లేనట్లుగా స్పష్టంగా తెలుస్తోందని అన్నారు. కొన్నిసార్లు శశిథరూర్, రాహుల్ గాంధీ ప్రకటనలతో విభేదిస్తారని, ఇమ్రాన్ మసూద్ ప్రియాంక గాంధీని ప్రధానమంత్రిగా ప్రతిపాదిస్తారని, ఆ తర్వాత వివరణ ఇస్తుంటారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నుంచి బహిష్కరించబడిన మహమ్మద్ మోక్విమ్ కూడా రాహుల్ గాంధీ నాయకత్వ సామర్థ్యాన్ని ప్రశ్నించారని గుర్తు చేశారు. ప్రియాంక గాంధీకి పార్టీలో మరింత కీలక పాత్ర ఇవ్వాలని ఆయన సూచించారని గుర్తు చేశారు. ప్రియాంక గాంధీ ప్రధానమంత్రి కావాలనే వ్యాఖ్యలకు రాబర్ట్ వాద్రా కూడా మద్దతు పలికారని, ఇది కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత సంక్షోభాన్ని వెల్లడిస్తోందని పూనవాలా అన్నారు. రాహుల్ గాంధీ సామర్థ్యంపై రాబర్ట్ వాద్రాకు నమ్మకం లేనట్లుగా ఉందని అన్నారు. రాహుల్ గాంధీకి ప్రజల్లోనే కాదు, సొంత పార్టీలో కూడా నమ్మకం లేకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబ పార్టీ అని ఆయన విమర్శించారు. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షానవాజ్ హుస్సేన్ కూడా ఈ అంశంపై స్పందించారు. లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంలో తేజ్ ప్రతాప్ యాదవ్, తేజస్వి యాదవ్ మధ్య విభేదాలు ఉన్నట్లే, కాంగ్రెస్‌లో రాహుల్, ప్రియాంక మధ్య విభేదాలు తలెత్తాయని అన్నారు. ప్రధానమంత్రి కావాలనే కలలు కనే హక్కు అందరికీ ఉంటుందని ఆయన అన్నారు. బీజేపీలో ఎవరైనా ప్రధానమంత్రి కావొచ్చని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రియాంక గాంధీ ప్రధాని కావాలని కలలు కనే హక్కు రాబర్ట్ వాద్రాకు ఉందని, కానీ రాబోయే 50 ఏళ్లు బీజేపీయే అధికారంలో ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాగా, కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రియాంక గాంధీని ఎంపిక చేయాలని ఆ పార్టీ ఎంపీ ఇమ్రాన్ మసూద్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై రాబర్ట్ వాద్రా కూడా స్పందించారు.

# డాక్టర్ తంగరాజ్‌కు విజ్ఞానశ్రీ పురస్కారం

ఢిల్లీ: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా డాక్టర్. కె తంగరాజ్ విజ్ఞాన శ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. శాస్త్ర సాంకేతిక రంగంలో అత్యున్నత సేవలు అందించినందుకు గానూ కేంద్రం ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. మానవ జన్యుశాస్త్రంతో పాటు తదితర అంశాలపై డా.తంగరాజ్ విశేష పరిశోధనలు జరిపారు. డాక్టర్. తంగరాజ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ ఫింగర్ ప్రింటింగ్- అండ్ డయాగ్నోస్టిక్ సెంటర్ విభాగం డైరెక్టర్‌గా ఉన్నారు. ఈయన భారత జనాభాలోని జన్యు వైవిధ్యం అనే అంశంపై విస్త ృతంగా పరిశోధనలు చేశారు. వాటితో పాటు భారత ఉపఖండానికి సంబంధించిన పూర్వీకుల మూలాలు, వలసలు గురించి శాస్త్రీయంగా సమాకూర్చారు. అండమాన్ గిరిజన తెగలపై ఈయన చేసిన అధ్యయనాలు మానవ పరిణామ క్రమాన్ని అర్థం చేసుకోవడంలో ఎంతో ఉపయోగకరంగా నిలిచాయి. వీటితో పాటు డాక్టర్ తంగరాజ్ దక్షిణాసియాలో ఎక్కువగా కనిపించే జన్యు వ్యాధులు గురించి పరిశోధనలు జరిపి వాటి నిర్ధారణ పద్ధతులు తదితర అంశాలపై క ృషిచేశారు. దీంతో ఈయన సేవలకు మెచ్చిన కేంద్రప్రభుత్వం 2025 సంవత్సరానికి గానూ విజ్ఞాన శ్రీ పురస్కారానికి ఈయనను ఎంపిక చేసింది.

విజ్ఞాన్ శ్రీ పురస్కారం

విజ్ఞాన్ శ్రీ పురస్కారాన్ని కేంద్రప్రభుత్వం 2024లో ప్రవేశ పెట్టింది. శాస్త్రసాంకేతిక రంగాల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచేవారి గౌరవార్థం ఈ వార్డును అందజేస్తారు. దీనిని నాలుగు విభాగాలుగా అందజేస్తారు.

విజ్ఞాన రత్న- అత్యున్నత గౌరవం జీవిత కాల క ృషికి, విజ్ఞాన్ శ్రీ- మధ్యస్థాయి శాస్త్రవేత్తలకు, విజ్ఞాన్ యువ- యువ శాస్త్రవేత్తలకు, విజ్ఞాన్ బ ృందం- శాస్త్రవేత్తల బ ృందానికి, ఇలా నాలుగు విభాగాలలో ఈ అవార్డుని అందజేస్తారు. ఈ పురస్కార ప్రధానం రాష్ట్రపతి చేతుల మీదుగా జరుగుతుంది. గతంలో ఈ అవార్డును శాంతిస్వరూప్ భట్నాగర్ పేరుతో ప్రధానం చేసేవారు.

## కేసీఆర్‌కు అధికారం దక్కనివ్వను..
# ఇదే నా శపథం: సీఎం రేవంత్

మొదటి పేజి తరువాయి

"రెండేళ్ల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి తోలు తీస్తానంటున్నారు. కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు. గతంలో నన్ను, నా కుటుంబాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారు. పగ సాధించడం మెదలుపెడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని వదిలిపెట్టా. నేను ప్రమాణం చేసినప్పుడే కూలబడ్డారు.. ఇంతకంటే పెద్ద శిక్ష ఇంకేం ఉంటుంది. ఫాంహౌస్‌ను కేసీఆర్ బందీఖానాగా మార్చుకుని చుట్టూ పోలీసులున్నారు. చర్లపల్లికైనా, చంచల్‌గూడ జైలుకు పంపినా అదే పరిస్థితి ఉంటుంది కదా. నన్ను గెలకవద్దు.. మర్యాదగా ఉండదని మాట్లాడటం లేదు. నల్లమల నుంచి వచ్చి జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ తర్వాత సీఎం అయ్యా.

బీఆర్ఎస్, కేసీఆర్ గతమే..

2029 అసెంబ్లీ ఎన్నికల్లో 119 సీట్లు అయితే.. 2/3 వంతు మెజార్టీతో 80కి పైగా సీట్లతో మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం. ఒకవేళ 153 సీట్లయితే.. 100కి పైగా స్థానాల్లో విజయం సాధించి రెండో సారి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు రాసి పెట్టుకోండి.. ఇదే నా సవాల్. నేను రాజకీయం చేసినంత కాలం కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం. కొడంగల్ బిడ్డగా ఈ గడ్డపై నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం... వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి అధికారమనేది కల. భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ చరిత్ర ఖతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు. బీఆర్ఎస్, కేసీఆర్ గతమే.. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్. గత చరిత్రతో ఒరిగేదేమీ లేదు.

కేసీఆర్ అసెంబ్లీకి వస్తే.. ఏ అంశంపైనైనా చర్చిద్దాం

అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాం. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చాం. కంటోన్మెంట్‌లో బండకేసి కొట్టాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బోరబండలో బండ కింద పాతిపెట్టినం. 12,726 పంచాయతీల్లో 8,335 మంది సర్పంచ్‌లను గెలిపించుకున్నాం. ఇన్ని సార్లు ఓడించినా.. ఇంకా నాదే పైచేయి అంటారా? 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తేల్చుకుందాం రండి. ఇప్పటికైనా కేసీఆర్ వయసును గౌరవిస్తాం. ఈనెల 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగబోతున్నాయి. మీరు చెప్పిన అన్ని అంశాలపై చర్చిద్దాం రండి. అసెంబ్లీలో చర్చించకుండా ఫాంహౌస్‌లో నిద్రపోయి.. ఖాళీగా ఉన్నప్పుడు పార్టీ ఆఫీసుకు వచ్చి ప్రెస్‌మీట్‌లు పెట్టడం కాదు. నిజమైన చర్చ అసెంబ్లీలో చేద్దాం.. ఎవరు ఏం మాట్లాడుతున్నారో ప్రజలు వింటారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# 2029 ఎన్నికల్లో అదే చేస్తానని ప్రకటన!

హైదరాబాద్: తెలంగాణా జాగ ృతి అధ్యక్షురాలు కవిత తాను బీఆర్ఎస్ లోకి మళ్ళీ వెళ్ళేది లేదని, ఘర్ వాపసీ ఉండబోదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తానని కూడా కవిత ప్రకటించారు. తాను ఎవరూ వదిలిన బాణం కాదని, ప్రజలు వదిలిన బాణం అని ఆమె పేర్కొన్నారు. తనను ఆపరేట్ చేసే అంత సీన్ ఎవరికీ లేదన్నారు. 2029 ఎన్నికల్లో స్వతంత్రంగానే పోటీ చేస్తానని ఆమె ప్రకటించారు.

బీఆర్ఎస్ లోకి వెళ్ళేది లేదని తేల్చేసిన కవిత

యాదాద్రి భువనగిరిలోని వివేరా హోటల్లో 'జనం బాట' కార్యక్రమంలో భాగంగా విలేకరుల సమావేశంలో కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. తాను మళ్ళీ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా పార్టీలోకి రావాలని పిలిచినా వెళ్ళేది లేదన్నారు. కారణం చెప్పకుండా తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై ఆమె మరోసారి ఆవేదన వ్యక్తం చేశారు. తాను చేసిన తప్పు ఏమిటో చెప్పకుండా తనను సస్పెండ్ చేసి బయటకు గెంటేశారు అన్నారు.ఇప్పటివరకు 16 జిల్లాలను పర్యటించి ప్రజా సమస్యలను అధ్యయనం చేస్తూ, వాటిపై పోరాటానికి కార్యాచరణ రూపొందిస్తున్నానని కవిత తెలిపారు. ఉమ్మడి యాదాద్రి జిల్లాకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికి కూడా నీరు అందలేదని ఆమె విమర్శించారు. పెద్దల భూములు కాపాడేందుకు ట్రిపుల్ ఆర్ కోసం పేదల భూములను బలవంతంగా లాక్కున్నారని కవిత మండిపడ్డారు.రీజనల్ రింగ్ రోడ్ ప్రాజెక్టు నిర్వాసిత రైతుల సమస్యలపై రైతుల పక్షాన తాను పోరాటం చేస్తానని అన్నారు. రాయిగిరి, తిమ్మాపురం, బస్వాపూర్ వంటి ప్రాంతాల రైతులతో కలిసి మాట్లాడిన కవిత, ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో చిన్న రిజర్వాయర్‌ను పెద్దదిగా మార్చి రైతుల భూములు లాగేసుకున్నారని ఆరోపించారు.

## రాహుల్ గాంధీనే మా నేత, ఆయనను
# పీఎం చేయడమే ప్రియాంక లక్ష్యం.. డీకే వివరణ

మొదటి పేజి తరువాయి

ఇవన్నీ ఊహాగానాలేనని అన్నారు. రాహుల్ గాంధీనే తమకు, తన పార్టీ కార్యకర్తలకు నాయకుడని చెప్పారు. ప్రధానమంత్రి కావాలనే కోరిక ప్రియాంకగాంధీకి కూడా లేదని, రాహుల్‌ను దేశ ప్రధానిని చేసేందుకు ఆమె కట్టుబడి ఉన్నారని తెలిపారు. 'జరుగుతున్న పరిణామాల గురించి నాకు తెలియదు. మా నేత ఏఐసీసీ అధ్యక్షుడు. మా నాయకుడు విపక్ష నేత రాహుల్ గాంధీ. ప్రియాంక గాంధీ ఏకైక లక్ష్యం దేశ ప్రధానిగా రాహుల్‌గాంధీని చూడటం' అని బుధవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ డీకే చెప్పారు. ప్రియాంక గాంధీని అత్యున్నత పదవిలో చూడాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని ఆమె భర్త రాబర్ట్ వాద్రా ఒక ఇంటర్వ్యూలో పేర్కొనడం సంచలనమైంది. ప్రియాంక తన నాయకత్వ పటిమను ఇప్పటికే నిరూపించుకున్నారని, ప్రజలు ఆమెలో ఇందిరాగాంధీని చూస్తున్నారని వాద్రా అన్నారు. తనను సైతం రాజకీయాల్లోకి రాజకీయాల్లోకి రావాలని కోరుతున్నారని, ప్రస్తుతానికైతే ప్రజా సమస్యలపైనే తాము ద ృష్టి సారిస్తున్నామని చెప్పారు. అంతకుముందు కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ మాట్లాడుతూ, ప్రధాని అభ్యర్థిగా ప్రియాంకను ముందుకు తేవాలన్నారు.

# మేం వచ్చాక అన్నీ సరిచేస్తాం: పెద్దిరెడ్డి

పుంగనూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించారు. పుంగనూరు నల్లరాళ్లపల్లె గంగమ్మ గుడి సీసీ రోడ్డును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర పాలన పట్ల ప్రజలు విసిగి పోయారని.. అసంతృప్తితో ఉన్నారన్నారు.చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఇచ్చిన ఉచిత హామీలు నమ్మిన ప్రజలు.. ఓట్లు వేసి మోసపోయారు. అబద్ధపు హామీలు చెప్పి ప్రజల్ని మోసం చేశారు. వైఎస్ జగన్ ఐదేళ్లు పాలన ఎలా ఉంది, చంద్రబాబు ఏడాదిన్నర పాలనపై ప్రజలు బేరీజు వేసుకుంటున్నారు. చంద్రబాబు వైఫల్యాలే వైఎస్సార్‌సీపీని తిరిగి అధికారంలోకి తీసుకువస్తుంది. కూటమి ప్రభుత్వం తప్పులు మీద తప్పులు చేస్తోంది. మేం వచ్చాక అన్నీ సరిచేస్తాం" అని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పారు

# ఎవరికీ భయపడను.. నా బ్రాండ్ ఇమేజ్ అదే

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఎవరికీ భయపడను అని.. తాను కాంగ్రెస్‌లోనే ఉన్నట్టు కుండబద్దలు కొట్టారు. అదే తన బ్రాండ్ ఇమేజ్ అంటూ కామెంట్స్ చేశారు. దీంతో, తెలంగాణ రాజకీయాల్లో మరోసారి దానం హాట్ టాపిక్‌గా మారారు.ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తాజాగా సాక్షితో మాట్లాడుతూ.. నేను ఏ విషయమైనా డైరెక్ట్‌గానే చెబుతాను. ఎవరికీ భయపడే రకం కాదు. నేను కాంగ్రెస్ ఉన్నానని ధైర్యంగా చెబుతున్నాను. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం కోసం శ్రమిస్తాను. జీహెచ్ఎంసీ వార్డుల విభజన శాస్త్రీయబద్ధంగా జరిగింది. దేశంలో హైదరాబాద్ నెంబర్-1గా ఉండటానికి ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుంది. హైడ్రా నా సలహాలు పరిగణనలోకి తీసుకుంది. అందుకే పేద, మధ్య తరగతి ఇళ్ల జోలికి వెళ్లడం లేదు అని చెప్పుకొచ్చారు.

## 'బాహుబలి' రాకెట్ ప్రయోగం విజయవంతంపై ఇస్రోకు
## ఏపీ గవర్నర్, సీఎం అభినందనలు

శ్రీహరి: శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈరోజు విజయవంతంగా ప్రయోగించిన ఎల్వీఎం3-ఎం6 మిషన్‌పై దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహమైన బ్లూబర్డ్ బ్లాక్-2ను కక్ష్యలోకి చేర్చిన ఈ ప్రయోగాన్ని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు విజయవంతం చేశారు. ఈ ఘన విజయంపై ఏపీ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. భారత భూభాగం నుంచి ఇప్పటివరకు ప్రయోగించిన అత్యంత భారీ ఉపగ్రహమిదేనని పేర్కొన్న ఆయన, ఈ మిషన్ దేశానికి మరో మైలురాయిగా నిలిచిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు కూడా 'ఎక్స్' వేదికగా ఇస్రో బ ృందాన్ని అభినందించారు. అత్యంత భారీ ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టడం ద్వారా భారత వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం మరింత బలోపేతమైందన్నారు. ప్రపంచ స్థాయిలో విశ్వసనీయ లాంచ్ భాగస్వామిగా భారత్‌కు మరింత గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ, హెచ్ఆర్‌డీ శాఖ మంత్రి నారా లోకేశ్ కూడా 'బాహుబలి'గా పేరుగాంచిన ఎల్వీఎం3 రాకెట్ విజయంపై శాస్త్రవేత్తలను ప్రశంసించారు. ఇది భారత వాణిజ్య ప్రయోగాల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘట్టమని అన్నారు. ఇక వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కూడా ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేశారు. ఈ విజయం భారత శాస్త్రీయ ప్రతిభకు నిదర్శనమని, దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు.

## హెచ్-1బీ వీసాల లాటరీ విధానానికి స్వస్తి..
# భారత యువతకు సవాల్

ఢిల్లీ: అమెరికాలో హెచ్-1బీ వర్క్ వీసా విధానాన్ని డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం పూర్తిగా మార్చేందుకు సిద్ధమైంది. ఇప్పటివరకు అమలులో ఉన్న లాటరీ విధానాన్ని రద్దు చేసి, నైపుణ్యం, అధిక వేతనాల ఆధారంగా వీసాలు కేటాయించే 'వెయిటెడ్ సెలక్షన్' విధానాన్ని ప్రవేశపెట్టనుంది. ఈ కొత్త నిబంధనలు 2026 ఫిబ్రవరి 27 నుంచి అమల్లోకి రానున్నాయి. 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన హెచ్-1బీ రిజిస్ట్రేషన్ సీజన్ నుంచే ఈ మార్పులు వర్తిస్తాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ ప్రకారం ప్రతి ఏడాది సుమారు 85 వేల హెచ్-1బీ వీసాల కేటాయింపుపై ఈ విధానం ప్రభావం చూపనుంది. తక్కువ వేతనాలకు విదేశీ కార్మికులను తీసుకొచ్చేందుకు కొందరు యజమానులు లాటరీ వ్యవస్థను దుర్వినియోగం చేశారని యూఎస్‌సీఐఎస్ ప్రతినిధి మాథ్యూ ట్రాగెసర్ ఆరోపించారు. అందుకే అధిక నైపుణ్యం, ఎక్కువ జీతాలు పొందే ఉద్యోగులకు ప్రాధాన్యం ఇస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయం భారతీయులపై భారీ ప్రభావం చూపనుంది. హెచ్-1బీ వీసా ద్వారా అమెరికాలో ఉద్యోగాలు పొందుతున్న వారిలో భారతీయ టెక్ నిపుణులు, వైద్యులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ముఖ్యంగా కెరీర్ ఆరంభ దశలో ఉన్న యువ భారతీయులకు ఈ కొత్త వేతన ప్రమాణాలు అడ్డంకిగా మారనున్నాయి. ఇప్పటికే ట్రంప్ ప్రభుత్వం హెచ్-1బీ వీసాలపై ఏడాదికి అదనంగా 1 లక్ష డాలర్ల ఫీజు విధించే ప్రకటన చేసింది. మరోవైపు ధనవంతుల కోసం 10 లక్షల డాలర్ల 'గోల్డ్ కార్డ్' వీసాను కూడా ప్రవేశపెట్టింది. అమెరికా కంపెనీలు ఆవిష్కరణలు, ఆర్థిక వ ృద్ధికి హెచ్-1బీ వీసాలు కీలకమని సమర్థిస్తుంటే, విమర్శకులు మాత్రం ఇవి ఎంట్రీ-లెవెల్ ఉద్యోగాలకే ఎక్కువగా వెళ్తున్నాయని వాదిస్తున్నారు. మొత్తం మీద ఈ కొత్త విధానం అమెరికా ఉద్యోగ విపణిపైతో పాటు వేలాది భారతీయుల భవిష్యత్తుపై కూడా ప్రభావం చూపనుంది.

# భాజపా విధానాలతో చిరు వ్యాపారులకు దెబ్బ
## భాజపా మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాడాలి

ఇంటర్నెట్‌డెస్క్: భాజపా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు చిన్న వ్యాపారాలు చేసేవారిని.. ముఖ్యంగా వైశ్య వర్గాన్ని దెబ్బతీస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ వర్గానికి తాను మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భాజపా మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వైశ్య వర్గానికి చెందిన వ్యాపారులతో రాహుల్ భేటీ అయ్యి మాట్లాడారు. చర్చల అనంతరం వారి సమస్యలపై రాహుల్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'మా వ్యాపారం పతనానికి దగ్గరగా ఉంది.. అంటూ వైశ్య సమాజం నుంచి వచ్చిన ఆవేదన నన్ను తీవ్రంగా కలచివేసింది. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదపడిన సమాజం.. నేడు ఇలా నిరాశలో కూరుకుపోవడం ఓ హెచ్చరిక లాంటిది. గుత్తాధిపత్య సంస్థలకు స్వేచ్ఛనిచ్చి.. చిన్న, మధ్యతరహా వ్యాపారులపై అధికారం, జీఎస్టీ వంటి విధానాలతో ప్రభుత్వం భారం మోపుతోంది. ఇది కేవలం విధాన వైఫల్యం మాత్రమే కాదు. ఉత్పత్తి, ఉపాధితో పాటు భారత భవిష్యత్తు పైనా ప్రత్యక్ష దాడి' అని ఆరోపించారు. భాజపా ప్రభుత్వ మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని రాహుల్ ఈ సందరరేగా పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో దేశ వాణిజ్యానికి వెన్నెముక అయిన వైశ్య వర్గానికి తాను మద్దతుగా నిలబడతానన్నారు.

# సంక్రాంతికి పల్లె సీమల్లో అన్న క్యాంటీన్లు

అమరావతి: గ్రామీణ ప్రజలకు సంక్రాంతి కానుకగా అన్న క్యాంటీన్లు రానున్నాయి. గ్రామీణ ప్రాంతాలైన నియోజకవర్గ, మండల కేంద్రాల్లో 70 క్యాంటీన్లు ఒకేసారి ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. వివిధ దశల్లో ఉన్న వీటి నిర్మాణాలు జనవరి 10లోగా పూర్తి చేయనున్నారు. జనవరి 13-15 మధ్య క్యాంటీన్లు ప్రారంభించాలని ప్రభుత్వం యోచిస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పట్టణ ప్రాంతాల్లో 205 అన్న క్యాంటీన్లు ప్రారంభించింది. రోజూ వీటిలో మూడు పూటలా కలిపి 2 లక్షల మందికిపైగా ప్రజలు భోజనం చేస్తున్నారు. ఉదయం, రాత్రి అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారు. పూటకు రూ.5కే ఆహారం సరఫరా చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ క్యాంటీన్లు ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం 70 మంజూరు చేసింది

7.20 కోట్ల మందికి

నగరాలు, పట్టణాల్లో ప్రారంభించిన 205 క్యాంటీన్లలో ఇప్పటి వరకు 7.20 కోట్ల మందికిపైగా పేదలకు ఆహారం అందించారు. వీరిలో అత్యధికంగా 3.16 కోట్ల మంది మధ్యాహ్న భోజనం చేశారు. ఉదయం అల్పాహారం 2.62 కోట్లు, రాత్రిఅల్పాహారం 1.42 కోట్ల మందికి సరఫరా చేశారు. విశాఖపట్నం, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో అత్యధిక సంఖ్యలో పేదలు వస్తున్నారు.

## న్యూ ఇయర్ వేడుకల వేళ.. హద్దులు దాటితే కఠిన చర్యలు
## హైదరాబాద్ సీపీ సజ్జనార్

హైదరాబాద్: నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకునేలా చూడడానికి హైదరాబాద్ పోలీసులు సమాయత్తమవుతున్నారు. ఈ క్రమంలో న్యూ ఇయర్ ఈవెంట్లలో నిర్వాహకులు గానీ, ప్రజలు గానీ హద్దులు దాటినా లేక నిబంధనలు అతిక్రమించినా కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. "నిబంధనలు ఉల్లంఘిస్తే కొత్త సంవత్సరం సంతోషం లేకుండా పోతుంది" అంటూ ఆయన వార్నింగ్ ఇచ్చారు. న్యూ ఇయర్ సందర్భంగా నగరంలో నిర్వహించే పార్టీలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన విధి విధానాలపై సీపీ సజ్జనార్ క్షేత్రస్థాయి పోలీస్ సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందరరేగా భద్రతా ఏర్పాట్లపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఈవెంట్ జరిగే ప్రాంతంలో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అలాగే పార్టీల నిర్వహణకు ముందుగా పోలీస్ అనుమతిని తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి పొందాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించే వేడుకల్లో సౌండ్ సిస్టమ్‌లు, లౌడ్ స్పీకర్లు రాత్రి 10 గంటలకే పూర్తిగా నిలిపివేయాలని సీపీ స్పష్టం చేశారు. శబ్ద కాలుష్యంపై ఫిర్యాదులు వస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. మహిళల భద్రతపై ప్రత్యేక ద ృష్టి సారించిన పోలీసులు, 15 షీ టీమ్స్ బ ృందాలను మఫ్టీలో రంగంలోకి దింపనున్నట్లు తెలిపారు. ఈ నెల 31 అర్ధరాత్రి నగరమంతటా డ్రంకెన్ డ్రైవ్‌పై ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు సీపీ సజ్జనార్ వెల్లడించారు. రాత్రి 9 గంటల నుంచే డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ప్రారంభమవుతాయని, అన్ని ప్రధాన రహదారులు, జంక్షన్ల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రజలు ఆనందంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని, అయితే చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని హైదరాబాద్ పోలీసులు కోరుతున్నారు.

# అధికారుల నిర్లక్ష్యాన్ని సహించం

ఖమ్మం: రాష్ట్ర ప్రగతిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాధికారులు, ఉద్యోగులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, ఇకపై నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. "మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం ఎదిగేందుకు 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించాం. మానవ సంపద స ృష్టించడం కీలకం. తద్వారా రాష్ట్రానికి పెద్ద ఎత్తున సంపద సమకూరుతుంది. విలువైన మానవ వనరులను స ృష్టించేందుకు విద్యారంగంపై ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతోంది. విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం, న్యూట్రిషన్ ఫుడ్ ద్వారా వారికి మంచి ఆరోగ్యం అందించి విలువైన మానవ వనరులు స ృష్టించాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యం. ప్రభుత్వ, జిల్లా పరిషత్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. జిల్లా కలెక్టర్ మొదలు అధికారులు అందరూ విద్యాసంస్థలను పర్యవేక్షించి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. ఈ కార్యక్రమం పక్కాగా జరిగితే అదుతమైన ఫలితాలు సాధిస్తాం. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఏదైనా ఘటన జరిగితే అందుకు ఇన్‌ఛార్జి అధికారిని బాధ్యునిగా చేస్తాం. గోదాముల్లో వస్తువులను కుక్కినట్టుగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులను నమోదు చేసుకుంటున్నారు. ఇక నుంచి ప్రైవేటు విద్యాసంస్థలకు ఉండాల్సిన అర్హతలు, సౌకర్యాలపై ఒక చెక్ లిస్ట్ పెట్టుకొని అవన్నీ ఉంటేనే అధికారులు అనుమతులు ఇవ్వాలి. సౌకర్యాలు లేని విద్యాసంస్థలను అప్‌గ్రేడ్ చేసుకోవాలని వెంటనే తెలియజేయండి" అని డిప్యూటీ సీఎం అన్నారు.

## తిరుపతి వైకుంఠ ఏకాదశి భద్రతా ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

తిరుపతి : తిరుపతి ఎస్పీ కార్యాలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు, భద్రతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరామయుడు హాజరయ్యారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. డిసెంబరు 30, 31, జనవరి 1వతేదీల్లో లక్షా 80వేలమంది భక్తులు దర్శనం చేసుకునే అవకాశం టీటీడీ

## జర్నలిస్టు అక్రిడిటేషన్ జీవో (నెంబర్ 252 ) ని నిరసిస్తూ కామారెడ్డి లో నేడు ఛలో కలెక్టరేట్

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( టీయూడబ్ల్యుజే హెచ్ 143 ) పిలుపు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 27 న శనివారం రోజున ఉదయం 10.30 గంటలకి నిరసన కార్యక్రమం..గౌరవ కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరుగుతుంది. జిల్లా లోని జర్నలిస్ట్ లు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి జర్నలిస్ట్ ల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**ఆలేరు డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గొలనుకొండ గ్రామానికి చెందిన వంగాల భారతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత శుక్రవారం నాడు భారత మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందూరి యాదిరెడ్డి, ఉప సర్పంచ్ బాకీ యాదగిరి, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు బాకీ లక్ష్మీ రామ్ మల్లయ్య, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు బంధారపు మధు, సీనియర్ నాయకులు తండా యాదగిరి, ఇందూరి రామకృష్ణారెడ్డి, పర్నే వేణు, కొమ్మరాజుల యాదగిరి, వార్డు సభ్యులు కొలిపాక సత్యనారాయణ, బాకీ పద్మ అశోక్, భువనగిరి ఆండాలు యాదగిరి, ఎగమామిడి కవిత, ఆలేరు బీర్ల యువసేన నాయకులు భీమగాని శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు తండా నవీన్ కుమార్, బాకీ సురేష్, మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## ప్రపంచ మానవ మనుగడకు ఎర్రజెండా నే దిక్సూచి

సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి....



**భువనగిరి డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** ప్రపంచ మానవ మనుగడకు ఎర్రజెండా అనే దిక్సూచి అని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు సిపిఐ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ జెండాను నాయకులతో కలిసి ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి, దోపిడి రహిత సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎర్రజెండాకు తాత్కాలిక ఆటుపోట్లు వస్తూ ఉంటాయని చెప్పారు. మనిషిని మనిషి దోచే విధానాల వ్యతిరేకంగా నికరంగా పోరాడుతున్న ఎర్రజెండాను ప్రజలు నిరంతరం ఆదరిస్తుంటారని అన్నారు. పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ, ప్రజల పక్షాన నిలబడి, నికర పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు. భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీలు ఏకమై, ప్రజా వ్యతిరేక విధానాలు కొలంబిస్తున్న దోపిడి పాలకులకు తగిన బుద్ధి చెప్పేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎండి ఇమ్రాన్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## బెల్లంపల్లి పట్టణ సిపిఐ కార్యాలయంలో అరుణ పథకా విష్కరణ



**బెల్లంపల్లి డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా బెల్లంపల్లి పట్నంలోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం బాసెట్టి గంగారం విజ్ఞాన్ భవన్ లో శుక్రవారం సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ సందర్భంగా పట్టణ పార్టీ కార్యదర్శి ఆడెపు రాజమౌళి పతాక ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి అనంతరం అయన మాట్లాడుతూ..ఈ దేశంలో 1925 సంవత్సరం డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో ఎంఎన్ రాయ్, ఏ వల్లన్ రాయ్,అబాని ముఖర్జీ, రోసాపిట%శీ% గోన్,మహమ్మద్ అలీ, మహమ్మద్ షఫిక్ ల నాయకత్వంలో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రారంభించబడినదన్నారు.జనరల్ సెక్రెటరీగా ఎస్వి గాటే ఎన్నికైనారు.ఈ దేశ స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించినదన్నారు.అనేక ప్రజా పోరాటాలు నిర్వహించినది ఈ తెలంగాణలో నైజాముకు వ్యతిరేకంగా దొరల దోపిడీకి,దౌర్జన్యాలకు వ్యతిరేకంగా దున్నే వాడికి భూమి చెందాలని,కార్మిక చట్టాల గురించి,పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి అనేకమైన పోరాటాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉన్నదన్నారు.కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అలాగే కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను బడా పారిశ్రామికవేత్తలకు దారా దత్తం చేస్తూ సంపన్నులను ఇంకా సంపన్నులను చేస్తూ పేదలను నిరుపేదలుగా మారుస్తూ ప్రజా కంటక ప్రభుత్వంగా తయారయిందన్నారు.ఈ పాసిస్తూ బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరంతర ప్రజా పోరాటాలు చేయవలసి ఉన్నది.నేటికీ 100 సంవత్సరాలు అవుతున్నందున దేశమంతా ఈ ఉత్సవాలు జరుపబడుచున్నవన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ సహకార దర్శి బొల్లం తిలక్ అంబేద్కర్,మండల కార్యదర్శి బొందల లక్ష్మీనారాయణ, బికేయంయు జాతీయ సమితి సభ్యులు అక్క పెల్లి బాబు,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు బొల్లం సోని,జిల్లా సమితి సభ్యులు రత్నంరాజం,నాయకులు బొంకూర్ రామచందర్,బండారి శంకర్, సమ్మయ్య,మహేందర్ రెడ్డి,తిరుపతి, శంకర్ గౌడ్,ఇనుముల రాయ మల్లు, కలువల రాయమల్లు,శని గారపు జక్కయ్య,స్వామిదాస్,అందుగుల రాజేందర్,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఫరెవర్ మిస్ టీన్ తెలంగాణ'గా ప్రీతి యాదవ్: జైపూర్‌లో మెరిసిన తెలుగు తేజం

– భద్రాచలం పట్టణానికి చెందిన ప్రీతి యాదవ్



**భద్రాచలం, డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** జైపూర్,రాజస్థాన్ వేదికగా జరిగిన ప్రతిష్టాత్మక మిస్ టీన్ ఇండియా' గ్రాండ్ ఫినాలేలో తెలంగాణ అమ్మాయి ప్రీతి యాదవ్ తన ప్రతిభతో ఆకట్టుకుంది.ఈ పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఆమె,ఫరెవర్ మిస్ టీన్ తెలంగాణ' కిరీటాన్ని కైవసం చేసుకుని రాష్ట్ర కీర్తిని చాటింది.ఈ పోటీల కోసం దేశం నలుమూలల నుండి దాదాపు 10,000 మంది యువతులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు.ఎంతో మంది పోటీదారుల మధ్య జరిగిన వివిధ వడపోత దశలను దాటుకుని,తుది పోరులో ప్రీతి యాదవ్ విజేతగా నిలిచింది.జైపూర్‌లో అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ గ్రాండ్ ఫినాలేలో,మోడలింగ్ రంగంలోని ప్రముఖులు మరియు న్యాయనిర్ణేతలు పాల్గొన్నారు. ఆత్మవిశ్వాసం,వ్యక్తిత్వం మరియు తెలివితేటలతో న్యాయనిర్ణేతలను మెప్పించిన ప్రీతి,తెలంగాణ ప్రతినిధిగా టైటిల్ గెలుచుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కలలు కనడం మాత్రమే కాదు,వాటిని నిజం చేసుకోవడానికి పడే శ్రమ ముఖ్యం"అని నిరూపిస్తూ ప్రీతి యాదవ్ ఈ ఘనత సాధించింది.

## సర్పంచ్ నరసింహులును సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



**ఆలేరు డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామ నూతన సర్పంచిగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన ముగ్గుల గాని నరసింహులు శుక్రవారం నాడు హైదరాబాదులోని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ సొంత కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా నరసింహులును శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల మద్దతుతో గెలిచిన నరసింహులు ప్రజల ఆకాంక్షల మేరకు గ్రామాన్ని అభివృద్ధి చేసి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు సింగిల్ విండో మాజీ చైర్మన్ మొగులగాని మల్లేశం, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# వయసుతో పని లేకుండ మృగంలా మారిన కామాంధుడు

### అతని కళ్ళకి చిన్న పాపలు కనపడితే చాలు కామానికి బలి తీస్తాడు

### చిన్న పెద్ద తేడా లేకుండా బలి తీస్తున్న కామాంతుకుడు



**పుల్లల చెరువు అఖండ భూమి డిసెంబర్ 26 న్యూస్:** యర్రగొండపాలెం మండలం నర్సాయిపాలెం గ్రామానికి చెందిన పిక్కిలి ఆంజనేయులు అనే వక వ్యక్తి వయసుతో నాకు పని లేదు అంటూ మదమెక్కిన ఒక కామాంధుడు అని గ్రామస్తులు తెలిపారు. మనమరాలి వయసులో ఉన్న ఒక చిన్న పాప 8 సంవత్సరాలు వయసు ఒక పాప చిన్న పిల్లలతో కలిసి ఆడుకుంటున్న ఆ పాపలని చాక్లెట్ ఇస్తా రమ్మని ఇంట్లోకి తీసుకెళ్లి ఆ మదమెక్కిన కామంతుడు ఆ చిన్న పాపని కరుణ కటాక్షం లేకుండా బలత్కారం చేశాడు ఆ చిన్న పాప కన్నీళ్ళతో తల్లిదండ్రులను తలుచుకుంటూ అమ్మ కాపాడండి నాన్న కాపాడండి అంటున్న ఆ కామాంతుకుడునుంచి కాపాడండి అంటూ బాధపడుతున్న చిన్న పాప నోటిలో గుడ్డ పెట్టి అతని కామం తీర్చుకున్నాడు. ఆ ఎనిమిది సంవత్సరాలు పాప ఏమి చేయాలో అర్థం కాక కళ్ళనిండా దుఃఖంతో తల్లిదండ్రులకు తెలపగా మదమెక్కిన కామంతుడిని పోలీస్ స్టేషన్ కి తరలించారు. బజారున ఆటపాటలతో ఆడుకుంటున్న చిన్నారులని అతనీ కామానికి బలి చేస్తున్నాడు అంటూ. పలువురు గ్రామస్తులు ప్రజలు విషయం తెలిసి ఈ కామాంతుకుడిని ఉరితీయాలంటూ గ్రామ మహిళలు కోరుతున్నారు. మహిళల మీద సంస్కారం లేనిటువంటి ఒక కామాంతుకులని సమాజంలో బ్రతకనివ్వకూడదంటూ ఆ గ్రామ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అతని మనమరాలు వయసు ఉన్న చిన్న పాపని అతను బలాత్కారం చేయడానికి మనస్సు ఎలా ఒప్పిందో ఊహించుకుంటేనే తీవ్రంగా ఉందంటున్నారు . మహిళల మీద ఒక మృగంలా దాడి చేస్తున్న అతని కంటికి చిన్నపిల్లలు, యుద్ధాంగులు, వికలాంగులు, మసిస్థిమితం లేనివారు, చూపు లేనివారు, ఇలా ఎవరు అయినా తేడా లేకుండా వాళ్ల మీద పడి ఒంటరిగా దొరికితే చాలు తన కామానికి బలి తీస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని చట్టపరమైన నేరానికి బలి తీయాలని గ్రామ పెద్ద న్యాయవాదులను కోరుచున్నారు. ఇతన్ని ఇలానే వదిలేస్తే గ్రామంలో చిన్న పిల్లలని వదిలి పనులకు వెళ్లాలంటే తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ విషయంపై పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ నర్సాయిపాలెం గ్రామానికి చెందిన పిక్కిలి ఆంజనేయులు అనే వక వ్యక్తి గ్రామంలో ఆటపాటలతో అచ్చినరులు గ్రామంలో అడుకంటున అచ్చినరులను అతని కళ్ళతో కమంగచూసి ఆ చిన్నారి భవిష్యత్ బుగ్గిపాలు చేస్తున్నాడని ఆ చిన్నారుల మీద కూసంత జాలికూడా సుపాకుండ ఒక మృగంల ప్రవర్తిస్తున్న అతనిని చూస్తుంటే ఒకసారి అక్కడున్న చిన్నపిల్లల చెప్పుల దండ వేసి గుండు గీసి ప్రాణం ఉన్నంత వరకు క్షమించకూడదు అంటూ అలా జరిగినందుకు బాధపడుతున్న .

# భారత గడ్డపై సిపిఐ కి100. ఎన్నెన్నో పోరాటాలు.. ఎన్నెన్నో త్యాగాలు

భారత గడ్డపై సిపిఐ 100 సంవత్సరములు పూర్తి చేసుకొని 101వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భముగా

వెల్దుర్తి ఎమ్మార్వో కార్యాలయం ఆవరణంలో సిపిఐ పార్టీ పతాకావిష్కరించడం జరిగింది

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 101 వ ఆవిర్భవ దినోత్సవ కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు అధ్యక్షత వహించడం జరిగింది







**వెల్దుర్తి డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్) :** ఈ పతావిష్కరణ కార్యక్రమానికి నాయకులు సిపిఐ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు పతాకావిష్కరణ చేయడం జరిగింది సిపిఐ మండల కార్యదర్శి టి కృష్ణ మాట్లాడుతూ భూమి కోసం ముక్తి కోసం పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిన ఏకైక పార్టీ సిపిఐ అని 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్ లో సిపిఐ పార్టీ ఆర్భవించిందని ఇప్పటికీ దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన పార్టీ సిపిఐ అని 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం జరిగిందని అన్నారు దేశంలో నాటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ కంటే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సిపిఐ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి చేతుల మీదుగా పార్లమెంట్ భవనం ప్రారంభించిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే దక్కిందని అన్నారు దేశంలో రాష్ట్రంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు సాధనలో పోరాటాలు చేసి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడిన పార్టీ సిపిఐ అని అన్నారు వెట్టిచాకిరి విముక్తికై నిరంకుశ నైజాం నవాబును గద్దె దించడానికి మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ది అని అన్నారు అటువంటి మహోత్తరమైన ఘన చరిత్ర కలిగిన సిపిఐ పతావిష్కరణ గావించడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిలిపి కృష్ణ శివ చిన్న వ్యాపారస్తుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు. అనీలు. వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు చిలిపి కృష్ణ బోయిన్ పల్లె రాముడు నరసాపురం ఆంజనేయులు సూదేపల్లె నాయకులు పుల్లయ్య తిమ్మయ్య కృష్ణ రంగస్వామి మాధవరావు నక్క తిప్ప తిమ్మయ్య.సాంసంగ్ పెద్దయ్య మహిళా సుమలత రమణమ్మ లక్ష్మీదేవి సమాఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులు

సిపిఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్





**బెల్లంపల్లి డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ ముందు శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 ఏళ్ల వార్షికోత్సవం సందర్భంగా మాజీ ఎంపీపీ కామెర మల్లయ్య జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ..భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26వ ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్లో ఆవిర్భవించి దేశ సంపూర్ణ స్వాతంత్రం కోసం తీర్మానం చేసిన మొదటి రాజకీయ పార్టీగా చరిత్ర సృష్టించి,స్వాతంత్ర్య సాధనకై త్యాగాలతో కూడిన అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేసారు.స్వాతంత్ర్యం కొరకు పోరాటలకు పిలుపునిచ్చిన ఎం.ఎన్.రాయ్,ఎస్.ఏ. డాంగే,ముజఫర్ అహ్మద్,నళిని గుప్తా, షౌకాత్ ఉస్మాని,సింగారి వేలు చెట్టియర్ మొదలగు తొలితరం 31 మంది కమ్యూనిస్టు నాయకులపై తప్పుడు ఆరోపణలతో 1923లో పెషావర్ కుట్ర కేసు 1924లో కాన్పూర్ కుట్ర కేసు 1927లో మీరట్ కుట్ర కేసు పెట్టి నాలుగు సంవత్సరాల జైలు శిక్ష విధించి జైల్లో నిర్బంధించారన్నారు.కొంతమందికి ఉరిశిక్షలు విధించారన్నారు. అయినప్పటికీ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పార్టీ నిర్వహిస్తూ మహత్తర ఉద్యమాల ను గుర్తించిన మేధావులు. అభ్యుదయ భావాలు కలిగిన యువతీ యువకులు భారత కమ్యూనిస్టు పార్టీ వైపు అకర్షితులై పోరాటాల్లో పాల్గొన్నారన్నారు.భారతదేశంలోని సంస్థానాలను దేశంలో విలీనం చేయాలని నిర్వహించిన పోరాటం ప్రధాన పాత్ర కమ్యూనిస్టుపార్టీదే,దేశంలో అతిపెద్ద దైన నిజం సంస్థానంలో ప్రజలను విముక్తి చేయడానికి కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన మహత్తర వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4500 మంది యువ కమ్యూనిస్టులు తమ ప్రాణాలను అర్పించి తెలంగాణను నిజాం పాలల నుండి విముక్తి చేశారు.అలాగే కేరళలో పునప్ర - వాయేలార్.బెంగాల్లో తేబాగా పోరాటాలు కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగాయి.జాతీయ స్వాతంత్ర్యం ఉద్యమంలో అనేక పోరాటాలు నిర్వహించింది.శ్రామికులను సమీకరించి యూనియన్లు ఏర్పాటు చేసి 8 గంటల పని దినం కోసం న్యాయబద్ధమైన వేతనాల కోసం,ఉద్యోగ భద్రత,సామాజిక భద్రత కోసం పోరాడుతూనే కార్మిక చట్టాల సాధనకై కార్మిక వర్గం నిర్వహించిన పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచి 44 కార్మిక చట్టాల సాధనలో సిపిఐ తన వంతు పాత్ర నిర్వహించిందన్నారు.రైతు సంఘాల ద్వారా దున్నేవానికి భూమి అనే నినాదంతో పాటు,న్యాయమైన ధరల కోసం పోరాటాలు నిర్వహించింది. మహిళ సంఘాలు విద్యార్థి సంఘాలు. యువజన సంఘాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి దోహద పడింది.1936 నుండి సిపిఐ ప్రధాన కార్యదర్శి పి.సి. జోషి నాయకత్వంలో నిర్వహించిన పోరాటాలలో అనేకమంది చిత్రహింసల పాలై జైల్లా వెళ్లారు.వేలాది మంది ప్రాణాలు త్యాగం చేశారు.సుదీర్ఘ పోరాటాల అనంతరం స్వాతంత్రం వచ్చిన తర్వాత పార్లమెంట్ లో ప్రధాన ప్రతిపక్షంగా తన వంతు పాత్రను నిర్వహించి భూసంస్కరణలను సాధించి అమలులోకి తెచ్చింది. భాష ప్రాయుక్తా రాష్ట్రాలను సాధించింది.పంజాబ్ కాశ్మీర్లలో ఏర్పాటు వాదులకు వ్యతిరేకంగా సెక్యులర్ భారత్ కోసం పోరాటాలను నిర్వహించింది.ప్రభుత్వం అనుసరించిన అలీన విధానానికి అండగా నిలబడింది.దేశంలో సుమారు 400 సంస్థానాల రద్దు రాజా భరణాల రద్దు కోసం పోరాడి సాధించింది.యూపీఏ ప్రభుత్వానికి మద్దతునిచ్చి గ్రామీణ ఉపాధి హామీ పథకం రైట్ టు ఇన్ఫర్మేషన్.సెకండు లేబర్ కమిషన్ రద్దు అనే చట్టాలు సాధించటంలో ఘనమైన పాత్ర నిర్వహించింది.యుడిఎఫ్ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండి భవన నిర్మాణ మరియు నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం.పి.ఎఫ్. ను 8.33 శాతం నుండి 12 శాతానికి పెంచింది.ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ అనుకూల విధానాలతో ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ రైతుల హక్కులను కాలరాసే విధంగా తెచ్చిన మూడు రైతు చట్టాలను కార్మికుల హక్కులు హరించే 4 కార్మిక కోడులను,విద్య కార్పోరేటి కరణ చేసే కుట్రలో భాగంగా నూతన విద్య చట్టాన్ని అలాగే విద్యుత్ చట్టాన్ని టెలిఫోన్ తట్టాన్ని తేవడంతో పాటు ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ కాంట్రాక్టు విధానాన్ని అమలు చేయడంలో దేశంలో నిరు ఉద్యోగాన్ని పెంచుతున్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థను రద్దు,ప్రజా రవాణా రద్దు లాంటి అనేక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతున్నది.సెన్సు రిలయన్స్ విధానంతో దేశీయ పరిశ్రమలను కాపాడుకోవడం సిపిఐ విధానం ముఖ్యంగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడటం చిన్న తరహా,మధ్యతర పరిశ్రమలు కాపాడే విధానాలకై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉద్యమాలు చేస్తున్నది. ఎఫ్.డి.ఐ. ప్రైవేటీకరణ విధానాలతో కార్పొరేట్ కంపెనీలలో గుత్త పెట్టుబడి కంపెనీలు అభివృద్ధి చెంది చిన్నతరహా పరిశ్రమలను.మధ్యతర పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు అనుబంధ సంస్థలుగా మార్చి ఈ పరిశ్రమల స్వాతంత్రాన్ని కబళిస్తాయి. కాబట్టి ప్రైవేటీకరణలను ఆపాలని. మధ్యతర,చిన్న తరహా పరిశ్రమలను కాపాడాలని సిపిఐ నిరంతరం పోరాటాలను నిర్వహిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోబయ్య మొగిలి ఎఐటియుసి గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షులు,నరాల ప్రహ్లాద్ సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి, పట్టి శంకర్ సిపిఐ తాండూర్ మండల కోశాధికారి,కొడిపాక భాస్కర్ సిపిఐ అచలాపూర్ గ్రామ కార్యదర్శి, దాసరి లక్ష్మి సిపిఐ తంగళ్ళపల్లి గ్రామ కార్యదర్శి,ఎలిగేటి భీమేష్ సిపిఐ బోయపల్లి గ్రామ కార్యదర్శి,కరవేన కళావతి సిపిఐ తాండూర్ గ్రామ కోశాధికారి,మిట్ట శ్రీనివాస్ సిపిఐ ద్వారకాపూర్ గ్రామ కార్యదర్శి,కమ్మరి చంద్రయ్య,గజ్జల వెంకన్న,ఇందారపు పోషం,కాటం లింగయ్య,గుర్రం లింగయ్య,ముత్యం మల్లయ్య, నజీర్,తదితరులు పాల్గొన్నారు...



## బహుజనులపై దాడి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు దేశరత్తుగా బహిరంగ క్షేమాపణ చెప్పాలి

**రామన్నపేట డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** పిల్లి రామరాజు యాదవ్ కు నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి దేశరత్తుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని బహుజన సమాజ్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు పావురాల నరసింహా యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లి రామరాజు యాదవ్ పై బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి చేసిన దాడిని ఆయన తప్పుపట్టారు. హిందువుల పార్టీ అని చెప్పుకునే బిజెపి పార్టీ కార్యాలయంలోనే బహుజన బిడ్డలపై దాడులు చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. పిసి సామాజిక వర్గానికి చెందిన నాయకుల పై ఈ విధంగా దాడులు చేయడం నల్లగొండ జిల్లాలో కొనసాగుతున్న రెడ్డి ఆధిపత్య అహంకారానికి ప్రతిరూపకం అని ఆరోపించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత వహిస్తూ నాగం వర్షిత్ రెడ్డిని బిజెపి పార్టీ నుండి తక్షణమే బహిష్కరించాలని డిమాండ్ చేశారు. దాడిలో పాల్గొన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బహుజనులు, యాదవులపై జరుగుతున్న దౌర్జన్యాలకు చమర గీతం పాడాలని కోరారు. బహుజన సమాజం మేల్కొని, రెడ్డి ఆధిపత్య అహంకార విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రెడ్డి ఆధిపత్య అహంకారానికి వ్యతిరేకంగా డిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు...

# తెలివి చురుకుదనంతోనే గ్రామ స్వరాజ్యం: డా. బట్టు విఠల్ ముదిరాజ్

## ??ఎల్లారెడ్డిలో ఘనంగా ముదిరాజ్ సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలోని ముదిరాజ్ సంఘ భవనంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ప్యాలల రాములు ఆధ్వర్యంలో మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రానున్న డిసెంబర్ 30న (మంగళవారం) హైదరాబాద్ రవీంద్ర భారతి వేదికగా నిర్వహించనున్న ముదిరాజ్ సర్పంచుల సన్మాన సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ముఖ్య అతిథిగా హాజరైన ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ ఆవిష్కరించారు. అనంతరం మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సర్పంచులకు డాక్టర్ బట్టు విఠల్ ముదిరాజ్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముదిరాజ్ వర్గాన్ని బీసీ (%డ%) నుంచి బీసీ (%ూ%) లోకి మార్చడమే ప్రధాన లక్ష్యంగా ఈ సన్మాన సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ముదిరాజ్ వర్గానికి చెందిన ప్రతి సర్పంచ్, నాయకుడు, బంధువు ఈ సభకు తప్పనిసరిగా హాజరై జాతి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

**గ్రామాభివృద్ధి నుంచే తెలంగాణ అభివృద్ధి:** సర్పంచులు తెలివిగా, చురుకుగా వ్యవహరించినప్పుడే గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని డాక్టర్ బట్టు విఠల్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాల పునర్నిర్మాణంలో సర్పంచుల పాత్ర మరింత కీలకంగా మారిందని, గ్రామ స్వరాజ్యం సాకారమయ్యే బాధ్యత కొత్తగా ఎన్నికైన సర్పంచుల భుజస్కంధాలపై ఉందన్నారు. అధికారాలతో పాటు సంకల్పబలం, నాయకత్వం ఉంటేనే ప్రజలను ఐక్యం చేసి ముందుకు నడిపించగలమన్నారు.

పార్టీ భేదాలు పక్కనబెట్టి గ్రామాభివృద్ధే లక్ష్యం: అధికార, ప్రతిపక్ష తేడాలు లేకుండా ప్రభుత్వం తో కలిసి పనిచేస్తూ గ్రామాభివృద్ధిపై సంపూర్ణ దృష్టి పెట్టాలని ఆయన కోరారు. గ్రామాభివృద్ధి దేశాభివృద్ధికి ముడిపడి ఉందని, ఎంపీ, ఎమ్మెల్యే నిధులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థంగా వినియోగించుకోవాలన్నారు.

**ఐదేళ్ల ప్రణాళికతో ఆదర్శ గ్రామాల నిర్మాణం:** ప్రతి గ్రామం ఐదేళ్ల అభివృద్ధి ప్రణాళికను రూపొందించుకుని గ్రామసభలలో ప్రజల అభిప్రాయాలతో అమలు చేయాలని సూచించారు. నిధుల సమీకరణలో కొత్త మార్గాలు అన్వేషించాలి, గ్రామం నుంచి ఎదిగి వచ్చిన దాతల సహకారం పొందాలి, గ్రామీణ పరిశ్రమలు, చేతివృత్తులను ఆధునీకరించి ఉపాధి అవకాశాలు పెంచాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ఆర్థికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.

**సమదృష్టి, సహజ వనరుల సంరక్షణ కీలకం:** గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల పట్ల సమదృష్టితో వ్యవహరించాలన్నారు. నీటి సంరక్షణ, వన సంరక్షణ, పంటలు, చెరువుల ద్వారా గ్రామ ఆదాయం పెంచడంపై దృష్టి పెట్టాలని సూచించారు. గుడి, బడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువుల ఆసుపత్రుల సంరక్షణతో పాటు గ్రామాన్ని మత్తు పదార్థాలు, డ్రగ్స్, గంజాయి వంటి విష సంస్కృతుల నుంచి కాపాడాల్సిన బాధ్యత సర్పంచులదేనన్నారు. మహిళలు, యువత గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పేరుపల్లి సాయిబాబా, ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షులు నీల సిద్ధిరాములు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గోనే శ్రీకాంత్ ముదిరాజ్, యూత్ ఉపాధ్యక్షులు నీల రవి ముదిరాజ్, జనుముల పోచయ్య ముదిరాజ్, సంఘం సభ్యులు ప్రశాంత్ ముదిరాజ్, వెల్లుట్ల సంతోష్ కుమార్ ముదిరాజ్, పోచయ్య ముదిరాజ్, ధర్మారెడ్డి సర్పంచ్ ముదిరాజ్, ముదిరాజ్ సర్పంచులు చంద్రశేఖర్ ముదిరాజ్ (మౌళాన్ ఖేడ్), నాయిక మంజూల సాయిలు (లక్ష్మాపూర్), మైసయ్య ముదిరాజ్ (మీసానిపల్లి), చెన్నగోని రాధ నాగరాజు (సాతెల్లి), ఎర్పుల లక్ష్మీ మైసయ్య (మల్లయ్యపల్లి), దేవదత్తు (అల్మాజీపూర్), వనిత సాయిరాం (రేపల్లెవాడ) తో పాటు ఉపసర్పంచులు లింగంపల్లి సాయిలు, పుట్ట ప్రశాంత్ ముదిరాజ్, మద్దూరి భాగయ్య ముదిరాజ్, జక్కుల శకుంతల పర్వయ్య ముదిరాజ్, మైలారం భాను ప్రసాద్ ముదిరాజ్, తదితర వార్డు సభ్యులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలి



ఎస్ సి రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం చేస్తాం మహా ఎమ్ ఆర్ పి ఎస్ యువ నాయకుడు బి ఎస్ ఆర్ నాని జగద్గిరిగుట్ట 126 డివిజన్ యూనియన్ ప్రెసిడెంట్

- జనాభా దామాషా ప్రకారం 8 వార్డులు కేటాయించాలి మహా ఎంఆర్‌పీఎస్ డిమాండ్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు తప్పనిసరిగా అమలు చేయాలని మహా ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం అయ్యింది. జగద్గిరిగుట్ట 126 డివిజన్ ముక్కం నగర్ సాయి బాబా ఫంక్షన్ హాల్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర యువ నాయకులు బి ఎస్ ఆర్ నాని మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గాలకు తగిన న్యాయం చేయాలని, వార్డుల డెలిమిటేషన్‌లో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని మహా ఎమ్ ఆర్ పి ఎస్ గా ప్రభుత్వాన్ని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తాజాగా చేపట్టిన డెలిమిటేషన్ ప్రకారం మొత్తం 300 వార్డులు ఏర్పాటు కాగా, అందులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి 30 వార్డులు కేటాయించారు. అయితే గతంలోగా, ఇప్పుడు కూడా ఈ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వేషన్లు సరైన విధంగా అమలు చేయలేదని మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ ఆరోపించారు. దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ జనాభా 20 శాతం ఉన్నప్పటికీ, వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని తెలిపారు.

**8 రిజర్వుడ్ సీట్లు, జనరల్ స్థానాలలో లో ఒకటి దళితులకి ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలకు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు.**

జనాభా దామాషా ప్రకారం కనీసం 8 వార్డులను ఎస్సీలకి రిజర్వ్ చేయాలని, అదేవిధంగా జనరల్ వార్డులలో ఒకటిని ఎస్సీ అభ్యర్థికి కేటాయించాలని దళిత సంఘాల మాజీ అధ్యక్షుడు కిషన్ రావ్ డిమాండ్ చేశారు. ఇది ఎస్సీ వర్గాలకు రాజకీయ భాగస్వామ్యం కల్పించేందుకు అత్యంత అవసరమని 50 దళిత సంఘాలు తీర్మానం చేశాయని పేర్కొన్నారు. అనుముకొండ ప్రేమ కుమార్ మాదిగ మాట్లాడుతూ రాబోయే జి ఎచ్ ఎం సి ఎలక్షన్ లో అన్ని రాజకీయ పార్టీలు మొదటి ప్రాధాన్యత దళిత ఉద్యమకారులకు ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న దళిత నాయకులకు కేటాయించాలి డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు, ముత్యపాగ నర్సింగరావు మాట్లాడుతూ రిజర్వేషన్ సాధన కోసం జోనల్ కమిషనర్, హైదరాబాద్ కమిషనర్,అధికారులు వద్దకు కమిటీ అందరితో పాటు కలిసి మన కుత్బుల్లాపూర్ లో రిజర్వేషన్ సాధనకై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియచేశారు.

**- జి ఎచ్ ఎం సి ఎలక్షన్ రిజర్వేషన్ సాధన సమితి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు**

ఈ లక్ష్య సాధన కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రిజర్వేషన్ సాధన కోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఎస్ సి సెల్ నాయకులు కె చెన్నయ్య తెలిపారు. ఎస్సీ హక్కుల కోసం అన్ని దళిత సంఘాలు, ప్రజాసంఘాలు ఏకతాటిపై తీసుకొచ్చి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎస్సీ వర్గాలకు న్యాయమైన రిజర్వేషన్లు అమలు చేయకపోతే, పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మహా ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు అశోక్వెరవలి నరేష్, సి ఎచ్ దాసు, రామచందర్, కుమార స్వామి, తలారి చైతన్య, సీనియర్ దళిత నాయకులు జోగు వెంకట్, కుత్బుల్లాపూర్ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షుడు పి. గణేష్, నరేష్, రవీందర్, ఈ కార్యక్రమంలో చాలా మంది దళిత నాయకులు పాల్గొన్నారు.

# మణుగూరులో ఘనంగా సిపిఐ 101 వ ఆవిర్భావ దినోత్సవం

- గ్రామాల్లో సిపిఐ )ఎర్రజెండాలు ఎగరవేసిన నాయకులు
- మణుగూరు పట్టణంలో బైక్ ర్యాలీ
- జనవరి 18న ఖమ్మం నగరంలో జరుగు మీటింగ్) బహిరంగ సభను విజయవంతం చేయండి
- పేద ప్రజలు ఉన్నంతవరకు ఎర్రజెండా పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటుంది
- సరెడ్డి పుల్లారెడ్డి (సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు)




**మణుగూరు, డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** పేద ప్రజలు బ్రతికున్నంత వరకు వారికి అండగా సిపిఐ పార్టీ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని,వారికి అండగా సిపిఐ నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు సిపిఐ పార్టీ 101 వ ఆవిర్భావ దినోత్సవం మణుగూరు మున్సిపాలిటీ మరియు మండలంలో ఘనంగా నిర్వహించారు.గ్రామాలలో సిపిఐ జెండాలను ఎగరవేసుకొని మణుగూరు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.మొత్తం మండలం మున్సిపాలిటీలో 49 చోట్ల సిపిఐ జండాలను ఎగురవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ నగరంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావం జరిగిందని ఆనాటి నుండి నేటి వరకు దేశ స్వాతంత్ర్యం కోసం అణగారిన పేద ప్రజల అభ్యున్నతి కోసం దున్నేవానికి భూమి కావాలని నినాదంతో కూలి రేట్లు పెంచాలని భూసంస్కరణలు తీసుకురావాలని నినాదంతో కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు నిర్వహించిందని ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటాలు కొనసాగించిందన్నారు.ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తెలంగాణలో నిజాం నవాబుకు ప్రజలను పట్టిపీడిస్తున్నవాడు దేశ్‌ముఖ్‌లు చేస్తున్న అరాచకాలను వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నాయకులు తెలంగాణ సాయుధ పోరాటాన్ని నడిపి సుమారు 4500 మంది ప్రాణ త్యాగాలు చేసి కోల్పోయిన మొక్కవోని ధైర్యంతో,ఉద్యమాన్ని ఉరితించి దొరలను,దొరల గడీలను బద్దలు కొట్టి,లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సిపిఐ పార్టీ ప్రత్యక్ష ఆందోళనలో పాల్గొని,అన్ని ప్రజా సంఘాలతో తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందు అగ్రవరుస నిలిచి పోరాటాలు కొనసాగించామన్నారు.పూటకో మాట చెబుతున్న రాజకీయ నాయకుల మాటలకు,చేతలు ప్రజలను గాలికి వదిలేస్తున్నారని వారి మాయమాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.పేద ప్రజలు బడుగు,బలహీన వర్గాలు, కార్మికుల రక్షణ కొరకు అనునిత్యం పోరాటాలు కొనసాగిస్తూ వారికి అండగా ఉన్నటువంటి కమ్యూనిస్టు పార్టీని నమ్ముతున్నారని,ఈ దేశంలో అధికారంలోకి లేకున్నా 101 సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన పార్టీ ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీ అని వారు గుర్తు చేశారు.పార్టీ పెట్టి అధికారం లేకపోతే ఎమ్మెల్యేలు ఉన్న పార్టీని నడిపే స్థితిలో బూర్జువా పార్టీలో నిలబడలేని పరిస్థితిలో ఉన్నాయన్నారు.అయినా నమ్ముకున్న సిద్ధాంతం కోసం,ఆదరణత్వంకోసం సమసమాజ స్థాపన కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్మాణ,సిద్ధాంత పరంగా,నేటికి కొనసాగుతూనే ఉందని రేపటి తరం కోసం పనిచేస్తూ ఆశ జీవిగా కమ్యూనిస్టు పోరాటం కొనసాగిస్తూనే ఉంటుదన్నారు.సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ముగింపు వేడుకలు జనవరి 18 తారీకు నాడు వేయడం జరిగిందని జనవరి 18వ తేదీన ఖమ్మం నగరంలో ఐదు లక్షల మందితో పెద్ద ఎత్తున మీటింగ్ నిర్వహించనున్నామని దీనికి గ్రామ గ్రామాన ప్రతి ఒక్కరు జన సమీకరణ తరలించి సభను విజయవంతంగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ, మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు,పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై రాం గోపాల్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు ఎడారి రమేష్,ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల భిక్షం,కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు కోశాధికారి కొత్తపల్లి సీతారాములు,మహిళా సమైక్య మణుగూరు మండల అధ్యక్షురాలు బోలగాని సమ్మక్క,నాయకులు కొడిమెల్లసుజాత, దుబ్బాక ప్రమీల, సాంబాయిగూడెం సర్పంచ్ బీడం ఉపాధ్యాయ,ఉపసర్పంచ్ పులిగిల్ల రమేష్,రామానుజవరం మాజీ సర్పంచ్ బాడిశ సతీష్,సమితిసింగారం వార్డు మెంబర్లు వజ్జా వెంకటేశ్వర్లు, వేల్పుల నరేష్,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య,ఎస్ కే సర్వర్, మంద కోటేశ్వరరావుఅదెర్ల రాములు,కన్నెబోయిన ప్రసాద్,శ్రీకాకుళం వీరమల్లు,కోల్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ముసునూరి చంద్రరావు,కమతాల కోటయ్య,సాంబాయి గూడెం వార్డు మెంబర్లు తేనీటి నారాయణ, ఏఐటీయూసీ నాయకులు సాయి ప్రకాష్,దాచుల సందీప్, యాకూబ్,లింగస్వామి,ఇఫ్రిన్ బేరర్స్,మరియు ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చల్లూరులో సిపిఐ పార్టీ జండా ఆవిష్కరణ



**రాజపేట డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని చల్లూరు గ్రామంలో శుక్రవారం నాడు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో 100 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి గుంటి యాదగిరి పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ గ్రామంలోని 32 సర్వేనెంబర్ భూ సమస్యతో 30 సంవత్సరాల నుండి ఎంతోమందికి ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. రైతుల పక్షాన ఆమరణ నిద్దరగా ఉన్నామని తెలిపారు. 322లో 1600 ఎకరాలకు 3000 ఎకరాలుగా మార్చారని ఆరోపించారు అన్ని సమస్యలను పరిష్కరించేందుకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

## సుంకరి శెట్టయ్య మృతదేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ అయిలయ్య




**తుర్కపల్లి డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన సుంకరి శెట్టయ్య మరణ వార్త విన్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య హుటాహుటిన శెట్టయ్య నివాసానికి వెళ్ళి, ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, సీనియర్ నాయకులు శెట్టయ్య మరణం బాధాకరమన్నారు. తుర్కపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఒక పెద్ద దిక్కుగా ఉన్న శెట్టయ్య మరణం బాధాకరమని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు....

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్, కూటమి నేతలు

- వైద్య చికిత్స ఖర్చులనిమిత్తం ఆర్థిక సహాయం అందజేత



**బూర్గంపాడు డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక పట్టణ పరిధిలోని 'వైష్ణవిమిల్క్' కృష్ణమూర్తి చిన్న కుమారుడు సాయి ఐటీవల శబరిమల యాత్ర ముగించుకుని తిరుగుప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న నేపథ్యంలో...నేడు మండల కాంగ్రెస్ పార్టీ మరియు కూటమి నేతల సమన్వయంతో 25,000/- వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసి"చేయూతగా" నిలిచిన బూర్గంపాడు మండల మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి(10 వేలు),సారపాక సర్పంచ్ కిషోర్ నాయక్(10 వేలు) ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్ (5 వేలు). ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ఐ.ఎన్.టి.యు.సి జిల్లా యువజన అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పత్తి వెంకటేశ్వర రెడ్డి,స్థానిక నాయకులు తిరుపతి చంటి,కాటం వెంకట్రామరెడ్డి,రహీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్





**యాదగిరిగుట్ట డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంత్ నగర్ కు చెందిన రాజు అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతూ, చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాజు నివాసానికి వెళ్లి, ఆయన పార్థివదేహం పై పూలమాలలు వేసి అర్పించారు. అనంతరం పాత గుట్టకు చెందిన రాజినీ బాలు గౌడ్ మరణించిన విషయం తెలుసుకున్న ఆయన బాలు గౌడ్ నివాసానికి వెళ్లి, ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, పట్టణ కార్యదర్శి బందారపు బిక్షపతి గౌడ్, ఐ ఎన్ టి యు సి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సుదగాని జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు...

## మృతురాలి కుటుంబానికి జైశ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**రాజపేట డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన కొత్త ఎల్లమ్మ మరణించిన విషయం తెలుసుకున్న జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం నాడు ఎల్లమ్మ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యుల పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జైశ్రీరామ్ ఫౌండేషన్ నాయకులు ఊట్కూరి అశోక్ గౌడ్, దాచేపల్లి రాజు, కోయా మధు, కుమ్మరి లక్ష్మణ్, సాధన బోయిన శంకర్, సంగం మధు, బీర్ల మల్లేష్, ఎర్రగోకుల వినోద్, దిగుళ్ల బీరప్ప, మల్లాల భరత్, చింతల కృష్ణ, కామేశ్వరావు ఎర్రగోకుల కృష్ణ, చింతల కోటయ్య, హనుమంతు, లింగం, సదానందం, వరుణ్, రమేష్, మృతురాలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.....

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన : కాంగ్రెస్ శ్రేణులు...!



**నల్గొండ జిల్లా డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ పట్టణ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర రోడ్ల%డ% భవనాల సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళి అర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య,తోరేపల్లి సర్పంచ్ బక్క రాజశేఖర్,శంకర్ సీనియర్ నాయకులు కత్తుల కోటి,చింతమల్ల గోపి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్లొండ జిల్లా ఉపాధ్యక్షులు పెరిక చిట్టి,కుడతాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు...

## మంత్రి కోమటిరెడ్డి ని కలిసిన : పెరిక అంజయ్య...!



**నల్గొండ జిల్లా డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ ఇంద్రభవన్లో రోడ్లు %డ% భవనాల సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి మా సొంత గ్రామం తిమ్మాజిగూడ సమస్యల మరియు మినీ ఫ్యూర్ ఫైడ్ వాటర్ ప్లాంట్ మా ఊరికి ఇవ్వాలని కోరిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య గారు దానికి గౌరవ మంత్రిగారు త్వరలో పెట్టిస్తానని హామీ ఇచ్చారు...

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి బిక్షమయ్యకు లేదు

ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల....



**ఆలేరు డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ కు లేదని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. శు క్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆమె అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ కాంగ్రెస్ దయతో ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచి, రెండుసార్లు ఓడిన ఏమి చేయాలో తెలియక మూడుసార్లు పార్టీలు మారిన ఆయన తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించడం సమంజసం కాదని అన్నారు. వెంటనే బేషరతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు....

## ఉత్తమ ఆర్డీవో గా ప్రశంసా పత్రం అందుకుంటున్న చందూరు అర్డిఓ....!




**నల్గొండ జిల్లా డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలకు సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను చందూరు రెవిన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో) వి. శ్రీదేవి ఉత్తమ ఆర్డీవో గా ఎన్నికయ్యారు. బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్డీవో శ్రీదేవి ని, కలెక్టర్ ఇలా త్రిపాఠి సన్మానించి, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలిపారు..

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజ్ కుమార్(శ్యామ్)కు ఘన సన్మానం



**బెల్లంపల్లి డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంవద్ద మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తల సమక్షంలో కొత్తపల్లి రాజ్‌కుమార్ (శ్యామ్)ను హెల్త్ సెల్ విభాగం జిల్లా కోఆర్డినేటర్‌గా నియమించిన సందర్భంగా శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్యామ్‌కు పూలమాలలు వేసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. హెల్త్ సెల్ ద్వారా ప్రజారోగ్య సమస్యలపై చురుకుగా పనిచేసి పార్టీ ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ..పార్టీ తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ,ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మార్గదర్శకత్వంలో ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే దిశగా అంకితభావంతో పనిచేస్తానని అయన తెలిపారు. తనను సన్మానించిన నాయకులకు,కార్యకర్తలందరికీ శ్యాం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు...

## రంగనాయక ఆలయంలో ధనుర్మాస పూజలు



**ఆలేరు డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని అపర వైకుంఠం శ్రీ రంగ క్షేత్రంగా పేరొందిన శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ రంగనాయక స్వామి వారి ఆలయంలో శుక్రవారం నాడు ధనుర్మాస ఉత్సవ పూజలను ఎంతో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మంగళగిరి శేషగిరి వరదరాజు ఆధ్వర్యంలో విశేష అలంకరణ, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు వేకో జామున దీపాలతో స్వామివారికి, అమ్మవారికి నివేదన జరిపి, ధనుర్మాస పాసులను చదివారు, ధనుర్మాసం పూజలతో ఆలయం ఆధ్యాత్మిక శోభను వెల్లి విరిసింది. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు....

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల



**యాదగిరిగుట్ట డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లిలోని పోచమ్మవాడకు చెందిన రజియా రహీం దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అద్దె నివాసంలో నివసిస్తున్న తమ కుటుంబానికి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించి, నిర్మాణం చేసుకోవడం తమ జీవితంలో మరిచిపోలేని ఆనంద క్షణమని సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి, నిజమైన ప్రజా పాలన అమలు చేస్తోందని కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతు నిరుపేద కుటుంబాలకు గృహ భద్రత కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు, ఆలేరు నియోజకవర్గంలో ఇల్లు లేని అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మేకపోతు, పట్టువస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ గృహప్రవేశ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సర్పంచుల ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేయాలి



**భువనగిరి డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీల మద్దతుతో బరిలోకి దిగి విజయం సాధించిన ముదిరాజ్ సర్పంచులకు డిసెంబర్ 30న హైదరాబాదులోని రవీంద్ర భారత్ లో నిర్వహించ తలపెట్టిన ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమానికి ముదిరాజ్ సామాజిక వర్గం సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ముదిరాజు సమన్వయ కమిటీ నాయకులు పిట్టల అశోక్, బాలరాజు, గుర్రాల శివ నాగేందర్ లు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి క్లబ్ ఆవరణలో సన్మాన సభ గోడప్రతులను వారు నాయకులతో కలిసి ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్, ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజులు హాజరవుతారని అన్నారు. జిల్లావ్యాప్తంగా విజయం సాధించిన ముదిరాజు సర్పంచులు సన్మాన సభకు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కుక్కదువు సోమయ్య, సాదు విజయకుమార్, ఉడుత భాస్కర్, ఎనబోయిన జహంగీర్, బోయిని బాలయ్య, చాగంటి నరసింహ, బిస్కుంట సత్యనారాయణ, దిడ్డికాడి భగత్, గుర్రాల మల్లేష్, డొప్ప వెంకటేష్, జిన్న మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ముక్కెర్ల



**యాదగిరిగుట్ట డిసెంబర్ 26 (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పాతగుట్ట గ్రామానికి చెందిన చాగంటి బాలు గౌడ్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేరళ మల్లేష్ యాదవ్ శుక్రవారం నాడు బాలు గౌడ్ నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ యూత్ సభ్యులు, స్టార్ ఇంద్ర యూత్ సభ్యులు, బాలు గౌడ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# బీసీ రిజర్వేషన్ అయితే సమరానికి సై అంటున్న : శేఖర్ ముదిరాజ్...!

### డి బిఆర్ యువసేన అధ్యక్షుడుగా సేవా కార్యక్రమాలు



**దిల్ సుక్ నగర్ డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ఎన్టీఆర్ నగర్ డివిజన్ లేదా ఆర్ కె పురం డివిజన్ బీసీ రిజర్వేషన్ అయితే డిబిఆర్ యువసేన అధ్యక్షులు బొమ్మరగోని శేఖర్ ముదిరాజ్ పోటీలో ఉండే అవకాశం ఉంది. జీహెచ్ఎంసి పునర్విభజనలో భాగంగా గతంలో ఉన్న ఆర్ కె పురం డివిజన్ రెండు డివిజన్లుగా మారడంతో రిజర్వేషన్ల స్పష్టత కోసం ప్రధాన రాజకీయ పార్టీలు ఎదురు చూస్తున్నాయి. ఇప్పటి వరకు ఆర్ కె పురం డివిజన్ తో పాటు ఎన్టీఆర్ నగర్ డివిజన్ పేరుతో మరో నూతన డివిజన్ అవతరించింది. దీంతో ఈ రెండు డివిజన్ల రిజర్వేషన్ లో ఒక డివిజన్ బీసీ రిజర్వేషన్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉందని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి ఆర్ కె పురం డివిజన్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ ముదిరాజ్ కూడ జిహెచ్ఎంసి ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరిక్షించుకోవడానికి సిద్ధపడుతున్నారు అని తెలిసింది. ముఖ్యంగా ఇటీవల జరిగిన సర్పంచ్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేస్తు న్నారు. జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగిం చింది అని ఆయన పేర్కొంటున్నారు. సర్పంచ్లు మెజారిటీ స్థానాలు, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో కూడా మెజారిటీ స్థానాలు వస్తాయని శేఖర్ ముదిరాజ్ జోస్యం చెబుతున్నారు. తెలం గాణ రాష్ట్రంలో బీసీ వాదం బలపడుతున్న నేప థ్యంలో జిహెచ్ ఎంసి ఎన్నికల్లో కూడా జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు దక్కుతాయని ఆయన జోస్యం చెప్పారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి ఆర్ కె పురం డివిజన్ రెండు డివిజన్లుగా మారడంతో ఒక డివిజన్ ఖచ్చితంగా బీసీ రిజర్వేషన్ అయ్యే అవకాశం ఉందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు 42 శాతానికి కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని శేఖర్ ముదిరాజ్ పేర్కొంటున్నారు. నూతనంగా ఏర్పడిన ఎన్టీఆర్ నగర్ డివిజన్లో లో బీసీ జనాభా అరవై శాతం ఉంటుందని అదే విధంగా ముదిరాజ్ జనాభా ఎనిమిది వేల మంది ఉంటారని శేఖర్ ముది రాజ్ తెలిపారు. ఉమ్మడి ఆర్ కె పురం డివిజన్, ఎన్టీఆర్ నగర్ డివిజన్లో సుధీర్ఘ కాలంగా స్థానిక ప్రజలతో మమేకమై ఉండ టమే కాకుండా రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి అని ఆయన వివరిం చారు. దేప భాస్కర్ రెడ్డి మీద ఉన్న అభిమానంతో డిబిఆర్ యువసేన స్థాపించి సామాజిక ఆద్యాత్మిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని శేఖర్ ముదిరాజ్ తెలిపారు. అధికా రంలో ఉన్న లేకున్నా భాస్కర్ రెడ్డి మీద ఉన్న అభిమానంతో డిబిఆర్ యువ సేన అధ్యక్షుడుగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అన్నారు. అన్ని వర్గాల వారికి అవకాశం ఇచ్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇవ్వాలంటే కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది అని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటి వరకు ఆర్ కెపురంలో అంత ర్భాగంగా ఉన్న ఎన్టీఆర్ నగర్ ప్రాంతం కొత్తగా మున్సిపల్ డివి జన్ గా ఏర్పాటు కావడాన్ని స్వాగితిస్తున్నా మని ఆయన తెలిపారు. ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలో అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో జరగడానికి నూతనంగా ఏర్పడిన ఎన్టీఆర్ నగర్ డివిజన్ ఏర్పాటుతో సాధ్యపడుతుంది అని శేఖర్ ముదిరాజ్ పేర్కొన్నారు. రాజకీయ చైతన్యం అధికంగా ఉండే ఎన్టీఆర్ నగర్ డివిజన్ ప్రాంతంలో అధికార కాంగ్రెస్ పార్టీ మంచి మెజారిటీతో విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ నగర్ బీసీ రిజర్వేషన్ అయితే తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కె ఎల్ ఆర్, పిసిసి సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డిలను విజ్ఞప్తి చేస్తానని శేఖర్ ముదిరాజ్ ఈ సందర్భంగా తెలిపారు...

# పాత గుట్టలో కొనసాగుతున్న ధనుర్మాస వేడుకలు



**యాదగిరిగుట్ట డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పరిధిలోని పాత గుట్టలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం (పాత గుట్ట)లో శుక్రవారం నాడు ధనుర్మాస వేడుకలలో భాగంగా ఆలయ ఈవో వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధానార్చకులు మాధవాచార్యులు ధనుర్మాస పవిత్రతను తెలిపే పదకొండవ పాశురాన్ని భక్తులకు వినిపించారు. 01 యాదగిరిగుట్ట.... 11 వ, పాశురం వినిపిస్తున్న ఉప ప్రధానర్చకులు మాధవాచార్యులు. 11వ, పాశురం వినిపించిన ఉప ప్రధాన అర్చకులు మాధవా చార్యులు ధనుర్మాస వేడుకల్లో భాగంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం పాత గుట్టలో శుక్రవారం 11వ, పాశుర పటణం జరిగింది. ఉప ప్రధానార్చకులు మాధవాచార్యులు 11వ, పాశురాన్ని భక్తులకు వినిపించారు. కత్తుక్కఅవై క్కణంగళ్ పల కఅన్దు, శెత్తార్ తిఅ లళియ చ్చెన్టు శెరుచ్చెయ్యుమ్, కుత్త మొన్టిల్లాద కోవలర్ దమ్ పొఱ్కొడియే, పుత్తర వల్ గుల్ పునమయిలే పోదరాయ్, శుత్తత్తు తోళిమారెల్లారుమ్ వన్దుమ్ నిన్, ముత్తమ్ పుగున్దు ముగిల్ వణ్ణన్ పేర్పాడ, శిత్తాదే పేశాదే శెల్వప్పెణ్డాట్టి, నీ, ఎత్తుక్కు అఱ్ఱమ్ పొరుళే లోరెమ్బావాయ్. ఓ గోపాలకుల తిలకమా! ఓ చిన్నదానా! లేత వయస్సు కలిగిన పశువుల యొక్క అనేకమైన సమూహ సంపద కలిగిన మీ వంశం చాలా గొప్పది. ఆ సమూహాల పాలు పిదుకతగినవారును, శత్రువులు నశించునట్లు యుద్ధం చేయగలవారును, ఒక్క దోషమ్మైనను లేనట్టి గొల్ల కులమున పుట్టిన బంగారు తీగవంటి అందమైనదానా! పుట్టలోని పాము పడగతో సమానమైన నితంబము కలదానా! ఓ వనమయూరమా! రమ్ము. నీ సఖులు, బంధువులును అందరు వచ్చి నీ వాకిట నిలిచియున్నారు. వీరందరూ నీలి మేఘమును బోలు శరీరకాంతిగల శ్రీకృష్ణుని అనేకమైన తిరునామములను పాడుచున్నారు. ఐనను నీవు మాత్రము చలించక, మాటాడక, ఏల నిదురించుచున్నావు? అని అనుచున్నారు. అనగా యింత ధ్వనియగుచున్ననూ ఉలకక, పలకక (ధ్యానములో) ఎందుకున్నావు? ఇది శ్రీకృష్ణ సంశ్లేష అనుభవానందమే కదా! మరి యీ సంశ్లేషాను భవానందమును నీ వొకతెవెకాక అందరును అనుభవించునట్లు చేయవలెకాన, మా గోష్ఠిలో కలిసి యీ వ్రతము పూర్తిగావించుము అనుచున్నారు. లేగదూడలు కలవియు, దూడలవలె ఉన్నవియు అగు ఆవుల మందలను ఎన్నింటినో పాలుపితుక కలవారును, శత్రువులను ఎదిరించి బలముతో యుద్ధము చేయగలవారును, ఏవిధమగు దోషము లేనివారును అగు గోపాలకులు వంశమున మొలచిన ఓ బంగారుతీగా ! పుట్టలోని పాముపడగ వలె ఉన్న వితంబ ప్రదేశము కలదానా ! అడవిలోని నెమలివలె అందమైన కేశపాశంతో ఒప్పుచున్నదానా ! రమ్ము, చుట్టములను, చెలికత్తెలును మొదలు పెట్టింది అని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు వేకువ జామునే మంగళహారతులతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# రాజకీయ చైతన్యానికి ప్రతిరూపకంగా కుమ్మర ప్రజాప్రతినిధులు పని చేయాలి

### కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు ఘన సన్మానం....





**భువనగిరి డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** వివిధ రాజకీయ పార్టీల మద్దతుతో విజయం సాధించిన కుమ్మర సంఘం ప్రతినిధులు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా విజయం సాధించడం గొప్ప పరిణామం అని కుమ్మర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్ అన్నారు. శుక్రవారం నాడు తెలంగాణ కుమ్మర సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్ఎంఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఆత్మీయ సన్మాన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 17 మండలాల పరిధిలో విజయం సాధించిన గ్రామపంచాయతీ పాలకవర్గ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్ర రాజకీయాలలో ఒక ఆదర్శవంతంగా నిలుస్తోందని అన్నారు. కుమ్మర సంఘం నుండి వచ్చిన నాయకులు రాజకీయంగా ఎదగడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని తెలిపారు. ఈ స్థాయికి ఎదగడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాజకీయ విభాగం అధ్యక్షులు రాచకొండ కృష్ణయ్య, వృత్తిదారుల విభాగం అధ్యక్షులు గుండాల గోవర్ధన్, కార్యదర్శి గంగాధరి జంగయ్య, రాష్ట్ర నాయకులు శంకరయ్య, ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వృత్తిదారులు, కుమ్మర సంఘానికి చెందినవారు రాజకీయంగా మరింత చైతన్యవంతం కావాల్సిన అవసరాన్ని వివరించారు. గ్రామస్థాయి నుండి, రాష్ట్రస్థాయి వరకు నాయకత్వాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి తరిపేల్లి ప్రవీణ్, కోశాధికారి తాడూరు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు గంగాధరి పరమేశ్వర్, రాజకీయ విభాగం జిల్లా అధ్యక్షులు మారుపాక బిక్షపతి, ప్రచార కార్యదర్శి గుమ్మడవెల్లి భాస్కర్, జిల్లా మీడియా విభాగం అధ్యక్షులు గంగాధరి శ్రావణ్ కుమార్, 17 మండలాల కార్యవర్గాలు, గ్రామ స్థాయి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 100 సంవత్సరాలుగా ప్రజల పక్షాన నిలబడి, వీరోచిత పోరాటాలు నిర్వహించిన సిపిఐ





### భారత గడ్డపై సిపిఐ పార్టీకి వందేళ్లు పూర్తి....

### ఘనంగా సిపిఐ ఆవిర్భావ వేడుకలు....

**భువనగిరి డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) భారత గడ్డపై ఎన్నో వీరోచిత పోరాటాలు నిర్వహించి, విజయాలు సాధించిన ఘన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ 101వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాటి నైజాం నిరంకుశ నవాబు పాలనను అంతమొందించేందుకు జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4,000 మంది ప్రాణ త్యాగాలతో, వేల గ్రామాలను విముక్తి చేసి, 10 లక్షల ఎకరాల భూములను ప్రజలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీ దేనిని స్పష్టం చేశారు. భారతదేశంలోని కార్మికులు, కర్షకులు, పేద ప్రజల హక్కుల కోసం దోపిడి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా సిపిఐ పార్టీ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. వలస పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర పోరాటంలోనూ సిపిఐ పార్టీ కీలక పాత్రను పోషించిందని తెలిపారు. స్వాతంత్రానంతరం భూ సంస్కరణలు, కార్మిక హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం అనేక ఉద్యమాలకు సిపిఐ నాయకత్వం వహించి, హక్కులు సాధించడంలో ముందుందని అన్నారు. కార్మిక సంఘాల ఉద్యమాలకు దశా, దిశ నిర్దేశం చేసిన సిపిఐ పార్టీ దేశ రాజకీయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించి, ముందుకు సాగుతుందని వివరించారు. ప్రస్తుత కాలంలో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తూ, సామాన్యుల హక్కుల పరిరక్షణకు సిపిఐ అంకితభావంతో పనిచేస్తూ, ప్రజలతో మమేకం అయ్యిందని చెప్పారు. భవిష్యత్తులో కమ్యూనిస్టు పార్టీల ఐక్యత కోసం సిపిఐ పనిచేస్తూ, పాలక ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతుందని తెలిపారు. ఎర్రజెండా విశిష్టతను జనవరిలో ఖమ్మంలో జరిగే బహిరంగ సభలో చాటి చెబుతామని తెలిపారు. ఈ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు జిల్లా నుండి పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎండి ఇమ్రాన్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన్న సబిత, సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సామల శోభన్ బాబు, పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేష్, నాయకులు బద్దం వెంకటరెడ్డి, నరసింహ, వంశీ, కృష్ణ, రమేష్, ముత్యాలు, అంజయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి



# రోజుకో మలుపు తిరుగుతున్న మదర్ డైరీ వ్యవహారం

**ఎన్ డి డి పి కి అప్పగింత పక్కన పెట్టి చైర్మన్ రాజీనామాకు పట్టుబడుతున్న పాలకవర్గ సభ్యులు....**

**10 కోట్లకు నార్మల్ చైర్మన్ పదవి అమ్మకం సిద్ధం చేసిన ఎండి....**

**ఏకాభిప్రాయానికి రాని పాలకవర్గ సభ్యులు....**

**ఆలేరు డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** మదర్ డైరీ బాగోతం రోజురోజుకు మలుపులు తిరుగుతూ పాడి రైతులను అయోమయానికి గురిచేస్తుంది. ప్రస్తుత చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డిని బలవంతంగా పదవి నుండి దింపి, 10 కోట్ల రూపాయలకు చైర్మన్ పదవిని ఓ డైరెక్టర్ కు విక్రయించేందుకు కొందరు నార్మల్ డైరెక్టర్లు సిద్ధమయ్యారని విశ్వాసనీయ సమాచారం. శుక్రవారం నాడు నార్మల్ ప్రధాన కార్యాలయం అయిన హైదరాబాదులోని హయత్ నగర్ లో మదర్ డైరీలో ఎండి కృష్ణ ఆధ్వర్యంలో ఈ కుట్రకు పన్నాగం చేశారు. ఎం.డి.పి ద్వారా మదర్ డైరీ సమస్యల పరిష్కారంతోపాటు రైతుల ఎనిమిది బిల్లులు చెల్లింపు అవుతాయని ఇప్పటివరకు చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి,



పాలకవర్గ సభ్యులు చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. ఎండి కృష్ణ ఆధ్వర్యంలో కొందరు డైరెక్టర్లు మదర్ డైరీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని, ప్రస్తుత చైర్మన్ ను పదవి నుండి దిగిపోయి, అదే స్థానంలో నూతన చైర్మన్గా ఓ డైరెక్టర్ ను ఎన్నుకునేందుకు చేసిన ప్రణాళిక మరికొందరి డైరెక్టర్లతో మెడిసి కొట్టింది. 10 కోట్ల రూపాయలకు చైర్మన్ పదవిని కొనుక్కునేందుకు ఓ డైరెక్టర్ సిద్ధం కాగా తమకు లాభం చేయకూడదు కొందరు డైరెక్టర్లు మద్దతు ఇవ్వగా, మరికొందరు వ్యతిరేకించారు. మదర్ డైరీ పీకల లోతు కష్టాలు, నష్టాల్లోకి దింపిన ప్రధాన సూత్రధారి ఎండి కృష్ణ ఈ పంతుకు కారకుడు అని తెలిసింది. ఎన్డిడిటిపికి అప్పగిస్తే తమ ఆటలు సాగువని ఎండి కృష్ణతోపాటు మరికొందరు డైరెక్టర్లు కొత్త చైర్మన్ విషయాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆరోపణలు ఉన్నాయి. జనవరి ఒకటి నుండి మరికొందరు రైతులు మదర్ డేరికి పాలు పోయకుండా ప్రైవేటు డైరీలోకి వెళ్లేందుకు సిద్ధం అవుతున్నట్లు తాజా సమాచారం. ఇప్పటికే అనేక ప్రాంతాలలో చైర్మన్ లకు పాడు రైతులు హెచ్చరికలను సైతం జారీ చేశారు. అయినప్పటికీ స్వరాభం, స్వార్థం కోసం ఎన్డిడిటిపికి మదర్ డైరీ ని అప్పగించకుండా చేస్తున్న నాటకాలను గమనిస్తున్నట్లు పాడి రైతులు తెలిపారు. ఏది ఏమైనా పాడు రైతులు మోసం చేసే చర్యలను, కార్యకలాపాలను ఎండి కృష్ణ కొనసాగిస్తున్నట్లు ఈ తాజా సంఘటన ద్వారా మరోసారి రోజువైంది. ఇప్పటికైనా పాలకవర్గం ఏకాభిప్రాయ నిర్ణయంతో ఎన్డిటిటిపికి మదర్ డైరిని అప్పగించి, కష్టాల కడలి నుండి మదర్ డైరీ ని బయటకు తీసుకురావాలని పాడు రైతులు డిమాండ్ చేస్తున్నారు......

# హామీ ఇచ్చి రైతుల మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

**-కాంగ్రెస్ విద్యుత్ కోతలతో రైతులు ఆగం..**

**-గత ప్రభుత్వం కుతరు లేకుండా 18 గంటల విద్యుత్..**

**-కాంగ్రెస్ 13 గంటల విద్యుత్తులో కోతలు..**

**-యాప్ ద్వారా యూరియాతో రైతులకు అవస్థలు..**

**-రైతులు, బీఆర్ఎస్ నాయకులు ఈగ గంగాధర్, నక్కల భూమేష్ లు ఆరోపణలు..**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చి రైతులకు మోసం చేసిందని, 13 గంటల విద్యుత్ సరఫరా లో కోతలతో రైతులు అవస్థలు పడుతున్నారని రైతులు, డొంకేశ్వర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నక్కల భూమేష్, మాజీ వైస్ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరోపించారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 18 గంటల పాటు నిరంతరంగ విద్యుత్తు సరఫరా చేసేవారు అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెల్లవారుజామున మూడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు 13 గంటల పాటు వ్యవసాయానికి విద్యుత్తు సరఫరా చేస్తున్నారని, అధికారికంగా 13 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పుకుంటూ నే మధ్యలో అనధికారికంగా విద్యుత్ కోతలు పెడుతున్నారని వారు విమర్శించారు. యాసంగిలో 13 గంటల విద్యుత్తు వ్యవసాయానికి సరిపోవడం లేదన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా వ్యవసాయానికి నిరంతరాయంగా 18 గంటల పాటు విద్యుత్తును సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్, డొంకేశ్వర్ మండలాల్లో కరెంటు మోటార్లు కాలిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంటలు ఎండిపోకుండా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం యాసంగి పంట కోసం నవంబర్లోనే రైతుల ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమ అయ్యేవని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా డబ్బులు డిసెంబర్ గడిచిపోతున్న ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో జమ కాలేదు, సన్నాలకు క్వింటాలుకు 500 ఇస్తామన్న బోనస్ ఇంతవరకు రాలేదన్నారు. వర్షాకాలంలోనైనా సన్నాలకు ఇస్తానన్న 500 బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు.



యూరియాను యాప్ ద్వారా కాకుండా ఎప్పటి లాగానే పట్టా పాస్ పుస్తకం ద్వారానే రైతులకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎకరానికి మూడు యూరియా బస్తాలు కాకుండా రెండు దఫాలుగా 8 బస్తాలు ఇవ్వాలన్నారు. నిరంతరాయంగా కరెంటు, రైతు భరోసా, సన్నాలకు డబ్బులు రైతుల ఖాతాల్లో వెయ్యనట్లయితే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## మున్సిపల్ కార్మికుని భౌతిక దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఐలయ్య







**యాదగిరిగుట్ట డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరి పల్లి కి చెందిన మున్సిపల్ నీటి సరఫరా విభాగంలో విధులు నిర్వహిస్తున్న బైండ్ల గణేష్ బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య శుక్రవారం నాడు గణేష్ నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ బాధ్యతగా తన విధులను అందించి, నిజాయితీగల ఉద్యోగిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారని చెప్పారు. ఆయన ఆకస్మిక మరణం కుటుంబ సభ్యులతో పాటు మున్సిపల్ సిబ్బందికి సైతం తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, పట్టణ కార్యదర్శి బంధారపు బిక్షపతి గౌడ్, ఐ ఎన్ టి యు సి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## కారు డీకొని యువకుడు మృతి



**బెల్లంపల్లి డిసెంబర్ 26(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో గురువారం రాత్రి రాంనగర్ ఫ్లయ్ ఓవర్ ఏరియాలో కారు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే..బెల్లంపల్లి రవీంద్ర నగర్ కు చెందిన సాయి కుమార్ (28)స్థానిక 100 పడకల అస్పత్రిలో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నాడు.గురువారం రెండవ షిఫ్ట్ ముగించుకొని ఇంటికి వస్తున్నా సమయంలో కాల్ టెక్స్ పై ఓవర్ బ్రిజ్ దగ్గరకు రాగానే మంచిర్యాల వైపు వెళుతున్న కార్ వెనుకనుండి డీకొట్టడంతో సాయి కుమార్ తలకు గాయమై తీవ్ర రక్త శ్రవం జరిగి అక్కడికక్కడే మృతిచెందాడు. బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేటున్నారు.

## నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా "జమీల్ అహమ్మద్" బాధ్యతలు...

**అందరికీ సమానత్వం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం..."జమిల్ అహమ్మద్ "**



**నందికొట్కూరు డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లానందికొట్కూరు పట్టణము కు చెందిన సీనియర్ టిడిపి నాయకుడు జమీల్ అహమ్మద్ ను తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా "ఆర్గనైజింగ్ సెక్రటరీ"నియామకం జరిగింది. అయనమాట్లాడుతూ నన్ను నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ"ఆర్గష్ణింగ్బిసెక్రటరీగా?"నా మీద నమ్మకం ఉంచి, నన్ను జిల్లా స్థాయి బాధ్యతలు ఇచ్చిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నన్ను నమ్మి పదవికి సిఫార్సు చేసిన నా బాస్ చమాంద్రబిశివానంద రెడ్డి గారికి అలాగేఅడుగడుగునా నాకు అండగా నిలిచిన మన ప్రియతమాఎమ్మెల్యేచగిత్తబిజయసూర్య గారికి మరియు తెలుగు తమ్ముళ్లకు నాహృదయపూర్వక ధన్యవాదములు పదవులు కేవలం బాధ్యతలే అని నమ్మే వ్యక్తిని నేను.కావున తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు చగౌరుబిచరితవెంకట రెడ్డి తో కలిసి నంద్యాల జిల్లాలో తెలుగుదేశం జెండాను మరొకసారి మరింత ఎత్తున ఎగురవేద్దాం అని ఆయన అన్నారు.

## నందికొట్కూరులో ఘనంగా "సిపిఐ శతాబ్దివార్షికోత్సవం.".... సిపిఐ ఆధ్వర్యంలో




**నందికొట్కూరు డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలో స్వాతంత్ర్య సముపార్జన, ఆంధ్ర రాష్ట్ర సాధనలో సీపీఐ ముఖ్యభూమిక పోషించిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాం మూర్తి అన్నారు సీపీఐ శతవార్షికోత్సవంపురస్కరించుకొని పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన స్థానిక పటేల్ సెంటర్ నందు సిపిఐ పతాకావిష్కరణ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘురాం మూర్తి చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ సీపీఐ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ ఆవిర్భవించిందని, 2025 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని జగదీశ్ తెలిపారు. నాటి నుంచి నేటి వరకు అనేక సమరశీల పోరాటాలు చేసిందని గుర్తుచేశారు.తూటాలను, ఉరి కంబాలను లెక్కచేయకుండా జనంలో, జైలలో పోరాటాలు చేసిన ఘన చరిత్ర సీపీఐకి ఉందని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఉద్యమించిందని చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరో వీరుల ప్రాణ త్యాగాలు చేశారన్నారు. బ్యాంకుల జాతీయాకరణ, రాజా భరణాల రద్దు, భూ సంస్కరణ చట్టం సాధించడంతో పాటు కార్మికులకు 8 గంటల పని, కనీస వేతన చట్టం, ఉపాధి హామీ చట్టం, సమచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, ఆహార భద్రతా చట్టం కోసంపోషించిందన్నారు. రాజకీయ సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు రాముడు జగదీష్ , షేక్షావలి, నాయకులు వీరస్వామి మా భాష రవికుమార్ మున్న ప్రతాప్ పోచయ్య రాజు మహిళా సమాఖ్య నాయకురాలు దానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల పార్లమెంట్ ప్రజలకు ఎంపీ నిధులతో ఉచిత మినరల్ వాటర్ అందించాలనే నా లక్ష్యం

**నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి....**

**ఆర్ టీ సి బస్టాండులో ప్రయాణికులకు, కార్మికులకు ఉచిత మినరల్ వాటర్ ప్రారంభోత్సవం....**

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి...**

**నందికొట్కూరు డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల పార్లమెంట్ పరిధిలో అవసరం ఉన్న చోట అన్ని గ్రామాల్లో ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ఫ్లాంట్లు ఏర్పాటు చేసి శుద్ధిచేసిన మంచినీరు ఉచితంగా అందించాలన్న లక్ష్యంతోపనిచేస్తున్నానని, ఆర్ టీ సి బస్టాండ్ లో ప్రయాణికులు ఎక్కువ డబ్బులు పెట్టి వాటర్ బాటిల్లు కొని మంచి నీరు తాగుతున్నది చూసి,ప్రయాణికుల విన్నపం, ఆర్ టీ సి కార్మికులు అభ్యర్థన మేరకు నంద్యాల ఆర్ టీ సి బస్టాండ్ఆవరణలో తన ఎంపీ నిధులు రూ. 9 లక్షలతో నూతనంగా మినరల్ వాటర్ ఫ్లాంట్ నిర్మించి శుద్ధిచేసిన మంచి నీరు ఉచితంగా అందించడం ఎంతో ఆనందంగా ఉందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారంనంద్యాల ఆర్ టీ సి బస్టాండ్ ఆవరణలో రూ. 9 లక్షల ఎంపీ నిధులతో నూతనంగా నిర్మించిన మినరల్ వాటర్ ఫాంట్ ను నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఆర్ టీ సి, డి పి టీ సి రజియా సుల్తానా, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి లతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిమాట్లాడుతూ 60 శాతం రోగాలు మంచినీటితో దూరం చేయవచ్చు అన్నారు. కలుషిత నీరు రోగాలకు కారణమని, అందువల్ల నంద్యాల జిల్లా ప్రజలకు తన ఎంపీ నిధులు ఎక్కువ కేటాయించి మినరల్ వాటర్ ఫ్లాంట్లు ఏర్పాటు చేసి శుద్ధి చేసిన నీరుఅందిస్తామన్నారు. ఎక్కడైనా మినరల్ వాటర్ ఫ్లాంట్ అవసరం అనుకున్నవారు తనను కలిసి మంచి నీటి సమస్యకు పరిష్కారం చేద్దామని జిల్లా ప్రజలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. ఆర్ టీ సి ఉద్యోగులు, కార్మిక సంఘం నాయకులు, ఆర్టీసీ పారిశుధ్య కార్మికులు వారి సమస్యలపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ టీ సి డిపో మేనేజర్ జె. వి. మాధవిలత, ఆర్ డబ్యూ ఎస్ డి ఆర్ ఈ ఓ, ఈ. శ్రీనివాసులు, డి ఈ ఈ శివ మోహన్, ట్రాఫిక్ సి ఐ చాన్ బాషా, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్. కాకరవాడ చిన్న వెంకటస్వామి, మినరల్ వాటర్ ఫ్లాంట్ల కాంట్రాక్టర్ జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన : డిసిసి పున్న కైలాస్ నేత...!



**నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ హైదరాబాద్ డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా,వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి,వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన (డిసిసి)నల్గొండ జిల్లా అధ్యక్షులు పున్నా కైలాష్ నేత... ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రజా నాయకుడు శేఖర్ ముదిరాజ్...!

**డి.బిఆర్ యువసేన అధ్యక్షులు బొమ్మరగొని శేఖర్ ముదిరాజ్...**



**సంస్థాన్ నారాయణపురం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థన్ నారాయణపురం మండలం పరిధిలోని వాయిపల్లి గ్రామం నుండి యువ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి ప్రజా నాయకుడు, ప్రజా సేవకుడు నిత్యం ప్రజలలో ఉండే మనిషి బొమ్మరగొని శేఖర్ ముదిరాజ్... వినాయక చవితిలకు, దుర్గాష్టమి లకు దాన ధర్మాలు, అన్నదానాలు చేస్తూ, ఉంటాడు.. ఈరోజు ఆర్.కె.పురం,ఎన్టీఆర్ నగర్ లో మారుమోగుతున్న శేఖర్ ముదిరాజ్.. ప్రస్తుతం నేడు డి.బిఆర్. యువసేన అధ్యక్షులుగా ఉన్నారు.. అదేవిధంగా ఎంతోమంది కి ఎన్నో దానధర్మాలు చేస్తూ.. ప్రజల మధ్యలో ఉండే నాయకుడు వాయిల్లపల్లి ముద్దుబిడ్డ బొమ్మగొని శేఖర్ ముదిరాజ్...

## పల్లె ప్రకృతి వనం లో ఉదయం కాలినడక మార్గం ఏర్పాటు



**రాజపేట డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రఘునాధపురం గ్రామంలోని ప్రజలకు ఉదయం కాలినడక కోసం పల్లె ప్రకృతి వనంలో ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ చెప్పారు. శుక్రవారం నాడు ఆయన వార్డు సభ్యులు, గ్రామ ప్రజలతో కలిసి పల్లె ప్రకృతి వనంలో జెసిబి, రోజర్ యంత్రాల సహాయంతో పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు....

## కనకదుర్గ మాత ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమంలో నిర్వహించిన శ్రీనివాస్ రెడ్డి దంపతులు





**ఆలేరు డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ కనకదుర్గ మాత ఆలయంలో శుక్రవారం నాడు ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన సురవరం శ్రీనివాస్ రెడ్డి దంపతులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వారి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్, కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## వార్డెన్ మచ్చేందర్ ను సస్పెండ్ చేయాలి

**-ప్రభుత్వ ఉద్యోగిగా పని చేస్తూ - సివిల్ తగాదాలు తలదూరుస్తూ..**

**-విద్యార్థులతో చాకిరి చేయిస్తున్న మచ్చేందర్ ను తొలగించాలి..**

**-విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్..**




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆర్మూర్ పట్టణంలోని బీసీ ఇంటిగ్రేటెడ్ బాలుర వసతి గృహ వార్డెన్ మచ్చేందర్ విద్యార్థులతో వాటర్ ట్యాంకును శుభ్రం చేయించడం అన్యాయమని, విద్యార్థులు ప్రమాదం బారిన పడితే బాధ్యులు ఎవరని, విధుల్లో ఉంటూ పైరవీలు చేసుకుంటున్న వార్డెన్ మచ్చేందర్ ను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ భవనంలో విద్యార్థి సంఘాల నాయకులు మీడియా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు.ఏలాంటి భద్రత ప్రమాణాలు పాటించకుండా,హాస్టల్లో మిగిలిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నాడని వారు ఆరోపించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టడం లేదన్నారు. బాధ్యతగల హాస్టల్ వార్డెన్ గా ఉండి విధులను సక్రమంగా నిర్వహించడం లేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగి, హాస్టల్ సంఘాలకు అధ్యక్షుడి నంటు భూ తగాదాలు, సెటిల్మెంట్లు చేస్తూ విధులకు గైర్హాజరు అవుతున్నారని ఆరోపించారు.విధుల పట్ల, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న వార్డెన్ మచ్చేందర్ ను, సహకరిస్తున్న ఏబిసిడిఓ సుజయ్ ల పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కోరారు.ఈ మీడియా సమావేశంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు నరేందర్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుద్ధపల్లి అఖిల్,యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాగరాజ్,వెంకటేష్,వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు



**రాజపేట డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని రాక్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు (ఈవెంట్ కోఆర్డినేటర్) కొత్త ఉమేష్ మాతృమూర్తి ఎల్లమ్మ మరణించిన విషయం తెలుసుకున్న స్నేహితులు, యూత్ కమిటీ సభ్యులు శుక్రవారం నాడు ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు...

## నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉపేందర్ రెడ్డి





**ఆలేరు డిసెంబర్ 26. (అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ వ్యవహారాల సలహాదారులు వేం నరేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

## సచివాలయాలను ఆకస్మికంగా తనికి చేసిన మున్సిపల్ కమిషనర్ పి. శ్రీ హరిబాబు

సమయపాలన పాటించాలని సచివాలయ ఉద్యోగులకు సూచనలు

వాటర్ ట్యాక్స్,ఇంటి పన్నుల వసూలు వేగ వంతం చేయండి..





**చిలకలూరిపేట డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్) :** స్థానిక పురపాలక సంఘం పరిధిలోని సచివాలయాలను శుక్రవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేసిన చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు 15 వ సచివాలయంలో డ్యూటీ చార్టును ,అటెండెన్స్ బుక్ ను పరిశీలించి ప్రభుత్వ ఆదేశించిన సర్వే పనులను త్వరతగతిన పూర్తి చేయాలని అదేవిధంగా వాటర్ ట్యాక్స్ వసూలు, ఇంటి పన్నులు వసూలు కూడా వేగవంతం చేయాలని సూచనలు చేశారు అదే విధముగా ప్రజా ప్రతినిధులు ప్రజల నుంచి సచివాలయాలలో అందు బాటులో ఉండటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి అని సచివాలయాల సిబ్బంది సమయ పాలన పాటించాలని సర్వేల పేరుతో కార్యాలయంలో అందుబాటులో లేక పోతే ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు సచివాలయంలో పౌర సేవలు అందించేందుకు చొరవ చూపాలని ఆదేశించారు,

## విప్లవాత్మక ప్రజా నాయకుడు వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి ఘన నివాళులు అర్పించిన మండలనేని చరణ్ తేజ






**చిలకలూరిపేట డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** విప్లవాత్మక ప్రజా నాయకుడు వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మండలనేని చరణ్ తేజ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల హక్కుల సాధన కోసం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన ధీరుడు వంగవీటి మోహనరంగా అని కొనియాడారు. అణగారిన వర్గాల గొంతుకగా నిలిచి, అన్యాయానికి ఎదిరించిన ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.వంగవీటి మోహనరంగా త్యాగాలు, ప్రజాసేవ, పోరాట స్ఫూర్తి ఎప్పటికీ మరువలేనివని తెలిపారు. ఆయన చూపిన ఆశయాలు, సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని మండలనేని చరణ్ తేజ అన్నారు.

## దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వి తరణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి శివ లీల , కొప్పల్, కర్ణాటక రాష్ట్రం వారు అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,11,000 /-లను పథకానికి అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. అయ్యన్నకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

## పుల్లలచెరువులో ఘనంగా క్రిస్మస్ వీధి సువార్త అలరించిన సండేశ్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శనలు





**పుల్లల చెరువు డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన పుల్లలచెరువులో క్రిస్మస్ పండుగ వేడుకలు మిన్నంటాయి.ఈ సందర్భంగా పుల్లలచెరువు బాప్టిస్ట్ చర్చి సంఘం సభ్యులు గురు వారం తెల్లవారుజామున పట్టణ పురవీధుల్లో ఘనంగా వీధి సువార్త కార్యక్రమాన్ని నిర్వహించారు. యేసుక్రీస్తు జనన సందేశాన్ని, ఆయన చూపిన ప్రేమ మరియు త్యాగ గుణాలను ప్రజలందరికీ తెలియజేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సండేశ్ స్కూల్ విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. క్రీస్తు జన్మవృత్తాంతాన్ని చాటిచెప్పే గీతాలకు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు దారిపొడవునా ప్రజలను అలరించాయి. చిన్నారి విద్యార్థులు ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ, క్రీస్తు సందేశాన్ని వినూత్న రీతిలో ప్రజల్లోకి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా సంఘ కాపరి ఆర్ ఆనందరావు మాట్లాడుతూ లోక రక్షకుడైన యేసుక్రీస్తు ఈ భూమిపైకి శాంతి, సమాధానాన్ని అందించడానికి జన్మించారని అన్నారు. ఆయన చూపిన ప్రేమ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, పాప విముక్తి కోసం ఆయన చేసిన త్యాగం సాటిలేనిదని వివరించారు.ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చి పెద్దలు, సంఘ సభ్యులు, మహిళలు, సండేస్ స్కూల్ పిల్లలు మరియు అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. వీధుల్లో సాగిన ఈ ర్యాలీతో పుల్లలచెరువు మండల కేంద్రంలో పండుగ వాతావరణం సంతరించుకుంది.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లు నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** శ్రీ స్వామి అమ్మవార్లు నిర్వహించే అన్న ప్రసాద వితరణకు ఎస్. లోకేష్‌రెడ్డి, హైదరాబాద్ వారు అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,116 /-లను పథకానికి అందజేశారు.ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె.అయ్యన్నకు అందజేయడం జరిగింది.దాతకుతగురశీదు, ప్రసాదాలు,శేషవస్త్రంఅందజేయబడ్డాయి.

## చిన్నారులకు వ్యక్తిగత శుభ్రత వస్తువుల పంపిణీ





**దోర్నాల డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** పిపిటి క్రీస్తు సైన్యం చిల్డ్రన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు మరియు సామాజిక కార్యకర్త బుట్టి దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో పనుకుమడుగు చెంచు గిరిజన గూడెం లోని 70 మంది గిరిజన చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రత వస్తువులైన టూత్ పేస్ట్ , బ్రష్ సోప్స్ , కోకోనట్ ఆయిల్ , షాంపూలు, బిస్కెట్స్, అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. చిన్నారులకు పరిశుభ్రత గురించి మరియు రోగాలు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోన బొజ్జయ్య, గూడూరి దినకర్ , గోన మణికుమార్ మరియు గూడెంలోని పెద్దలు దాసరి కోటయ్య ,దాసరి గురవయ్య ,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# జగన్ పాపాల ఫలితమే ప్రజల్ని పీడిస్తున్న భూ సమస్యలు : ప్రత్తిపాటి

ఏడాదిన్నరైనా రెవెన్యూ సమస్యలు పరిష్కారం కావడం లేదంటే .. జగన్ ఏస్థాయిలో చిక్కులు పెట్టాడో అర్థం చేసుకోవచ్చు.

నియోజకవర్గంలో అక్రమ లేఅవుట్లకు ఆస్కారం లేదు. రాజమార్గంలో అన్ని అనుమతు లుండటమే అందరికీ మంచిది.

మాజీ అవినీతిమంత్రి, ఆమె అనుచరులు, కుటుంబసభ్యులు కాలువలు, చెరువులు, డొంకలు, జాతీయ రహదారి భూముల్ని కూడా ప్రజలకు అంటగట్టి.. పరారయ్యారు.

స్వయం సహాయక సంఘాల సొమ్ము కాజేసిన వారు.. డబ్బు తిరిగి చెల్లించకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ ) నిర్వహించి, మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** జగన్ పాపాల పాలన ఫలితమే ప్రజల్ని పట్టి పీడిస్తున్న రెవెన్యూ, ఇతర భూ సమస్యలని, వాటి పరిష్కారంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని, ప్రజాసమస్యల పరిష్కార వేదిక (ప్రజాదర్బార్) లో భూ వివాదాలకు సంబంధించి ప్రత్యేక సెల్ ఏర్పాటుచేయాలని సూచించారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లా రావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, మీడియాతో మాట్లాడారు.

**ప్రజల ఆస్తుల జోలికి పోయినందుకే జగన్ ఇంటికిపోయాడు..**

సర్వేనంబర్లు, రికార్డుల తారుమారుతో ప్రజలకు చెందిన తాతముత్తాతల కాలం నాటి ఆస్తుల జోలికి పోయినందుకే జగన్ ఇంటికి పోయాడన్నారు. ప్రభుత్వ ఆస్తుల్ని దిగమింగింది కాక.. ప్రజల ఆస్తుల్ని కాజేసే ప్రయత్నంలో, జగన్ రాష్ట్రంలోని భూముల హద్దులు, సర్వేరాళ్లు, పాస్ పుస్తకాల మార్పులతో తప్పులమీద తప్పులు చేయించాడన్నారు. ఒకసారి ఒకరిపేరుపై నమోదైన ఆస్తిని తిరిగి మార్చాలంటే చాలా జఠిలమని, ఏడాదిన్నర అయినా జగన్ సృష్టించిన సమస్యలు పరిష్కారం కాలేదంటే, రెవెన్యూ వివాదాల తీవ్రతను అర్థం చేసుకోవచ్చన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్ కూడా బాధ్యతాయుతంగా పరిష్కరించే దిశగా యంత్రాంగానికి మార్గనిర్దేశం చేస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు.

**టిడ్కో సముదాయంలోనే రేషన్, పింఛన్ల పంపిణీ.. వైద్యసేవలు**

టిడ్కో గృహ సముదాయంలోని 4,512 ఇళ్లల్లో 3వేలకు పైగా కుటుంబాలు నివాసముంటున్నాయని, గతంలో ఎలక్ట్రానిక్ విధానంలో గృహాల కేటాయింపు జరిగినందున, ఎక్కువ మంది పైన ఉండటానికి ఇప్పుడు విముఖత చూపుతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. టిడ్కో సముదాయ ప్రాంగణంలోనే ప్రత్యేక రేషన్ దుకాణం, పింఛన్ల అందజేత నిమిత్తం ఒక సచివాలయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరామని, అలానే వైద్యసేవల నిమిత్తం వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్ వోకు సూచించినట్టు ప్రత్తిపాటి చెప్పారు.

**సొమ్ము కాజేసిన వారు తిరిగి చెల్లించాల్సిందే...**

స్వయం సహాయక సంఘాల్లోని (డ్వాక్రా, మెప్మా సంఘాలు) సభ్యులకే తెలియకుండా జగన్ ప్రభుత్వంలో జరిగిన మోసాల్ని ఉపేక్షించేది లేదని, అక్రమంగా డబ్బు కాజేసిన ప్రతి ఒక్కరినుంచి సొమ్ము రికవరీ చేయిస్తామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. సమస్య తీవ్రతను కలెక్టర్ ఇప్పటికే ముఖ్యమంత్రికి తెలియచేశార ని, మహిళలకు తెలియకుండా డబ్బు కాజేసినవారు, తప్పు గ్రహించి సొమ్ము తిరిగి చెల్లించడం వారికే మంచిదని ప్రత్తిపాటి హెచ్చరించారు. అసమర్థపు ముఖ్యమంత్రి అవినీతి పాలన ప్రభావం వల్లే సహకార, స్వయం సహాయక సంఘాల్లో కూడా అవకతవకలు జరిగాయని ప్రత్తిపాటి తెలిపారు. బ్యాంకులకు తెలియకుండానే నిధులు కాజేయడమంటే సామాన్య విషయం కాదన్నారు.

**అవినీతి మంత్రి రియల్ దందా.. ప్రజల్ని రోడ్లపాలు చేసింది**

గత ప్రభుత్వంలో ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రి, ఆమె బంధువులు, అనుచరులు భూములపై గీతలు గీసి, లేఅవుట్ల పేరుతో ప్రజల్ని నిలువునా వంచించారని ప్రత్తిపాటి తెలిపారు. నాగార్జున సాగర్ కాలువ గట్టు సహా.. ఇతర కాలువలు, చెరువులు, డొంకల్ని కూడా వదలకుండా ప్లాట్ల పేరిట ప్రజలకు అంటగట్టారన్నారు. నాడు ప్రజలకు మాయమాటలు చెప్పి, అక్రమ లే అవుట్లను వారికి కట్టబెట్టి సొమ్ము చేసుకొనికనిపించకుండా పోయారన్నారు. గత ఐదేళ్లలో నియోజకవర్గవ్యాప్తంగా ఈ దందాను కొనసాగించిన వారి స్వలాభం.. నేడు పట్టణాభివృద్ధికి అడ్డంకిగా మారి, ప్రజల్ని రోడ్లపాలు చేసిందన్నారు. గత ఐదేళ్లలో మాజీ అవినీతి మంత్రి, వారి





అనుచరులు, కుటుంబసభ్యులు ప్రజల్ని దోచేసి సంతోషంగా ఉన్నారని, వారి మూలంగా నష్టపోయిన ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. గత ఐదేళ్లలో జరిగిన రియల్ ఎస్టేట్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల వివరాలు బయటకు తీస్తే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. అన్ని నిబంధనలు, అనుమతులతో రాజమార్గంలో ప్లాట్లు అమ్ముకునేలా విధానాలు రూపొందించామన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు శివనాగేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు, పట్టణ సీఐ రమేష్, అధికారులు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై ప్రతిరోజూ జనవాణి కార్యక్రమం

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేస్తాం

జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర

**నర్సీపట్నం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార దిశగా ముందుకెళ్లేందుకు జనసేన పార్టీ మరింత ప్రజాస్వామ్యబద్ధమైన విధానాన్ని అమలు చేస్తోందని, ఇందులో భాగంగా ఇకపై ప్రతిరోజూ జనావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర వెల్లడించారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని రామారావు పేటలో ఉన్న నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం జనావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు వంటి అంశాలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. జనసేన




పార్టీ ప్రజల నుంచి పుట్టిన పార్టీ, ప్రజలే మా బలమని, వారి సమస్యలు వినడమే కాకుండా, వాటిని పరిష్కరించేందుకు నిరంతరం పోరాటం చేయడమే మా ధ్యేయమని పేర్కొన్నారు. జనావాణి కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా అనుసంధానం పెంచుకుంటామని అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చూపిస్తున్న మార్గదర్శకత్వంలో పార్టీ అన్ని స్థాయిల్లో ప్రజలకు చేరువ అవుతుందని సూర్యచంద్ర తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయ ఆశయ సాధనకు, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మేమంతా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

**ప్రధాన సమస్యలపై వినతులు**

జనావాణి కార్యక్రమంలో ప్రజలు తాగునీటి సమస్యలు, రోడ్ల దుస్థితి, పారిశుధ్యం, విద్యుత్ సమస్యలు, పింఛన్లు, ఇళ్ల పట్టాలు, ఉపాధి హామీ పనులు, మున్సిపల్ సేవల లోపాలు వంటి అనేక అంశాలపై వినతులు అందజేయవచ్చని తెలిపారు. వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలు ఈ జనావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని జనసేన నాయకులు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటమే లక్ష్యంగా జనసేన పార్టీ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు పంచాద హరినాథ్, అల్లాడ సురేష్, గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, నాయకులు మాకిరెడ్డి చంటిబాబు, మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నేత ?వంగవీటి మోహనరంగా ఆశయ సాధనే ఆయనకు నిజమైన నివాళి,డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు






**ఆలమూరు, డిసెంబర్ 26(అఖండ భూమి న్యూస్):** వంగవీటి రంగాకు ఘన నివాళులర్పించిన కాపు సంఘం నేతలు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గ ?మండల కేంద్రమైన ఆలమూరు గ్రామములో పేదల పక్షపాతి, దివంగత నేత వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి వేడుకలు ఆలమూరు మండల కేంద్రంలో డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. స్థానిక రంగా విగ్రహం వద్ద శ్రీకృష్ణదేవరాయ అభ్యుదయ కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత, అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,సేవా ప్రతులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా వ్యక్తిత్వంపై భావోద్వేగపూరిత ప్రసంగం చేశారు. వంగవీటి రంగా అంటే కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదు, అదొక సామాజిక విప్లవమని ఆయన కొనియాడారు,వంగవీటి మోహనరంగా కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని భావించడం పొరపాటు అని ఆయన కులమతాలకు అతీతంగా, పేదలు, బడుగు, బలహీన వర్గాల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ప్రజా నాయకుడు. సమాజంలో అణగారిన వర్గాలకు అండగా నిలిచి, వారి హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన యోధుడు రంగా అని వర్ణించారు.?విజయవాడ రాజకీయాల్లోనే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా రంగా ఒక నూతన ఒరవడిని సృష్టించారని ఆయన గుర్తు చేశారు. పేదల కష్టాలను తన కష్టాలుగా భావించి, వారికి న్యాయం చేసేందుకు నిరంతరం శ్రమించేవారని, అందుకే ఆయన మరణించిన మూడు దశాబ్దాల తర్వాత కూడా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు.దివంగత నేత వంగవీటి ?రంగా ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని, ఆయన చూపిన సేవా మార్గంలో నడవడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని డాక్టర్ ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ అభ్యుదయ కాపు సంఘం నాయకులు, వంగవీటి రంగా అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. "జోహార్ రంగా.. జై రంగా" అనే నినాదాలతో పరిసర ప్రాంతాలు మారుమోగాయి.ఈ కార్యక్రమం లో ప్రముఖులు శ్రీ కృష్ణ దేవరాయల కాపు సంఘం గౌరవ అధ్యక్షులు రామానుజుల శేసయ్య, అధ్యక్షులు చల్లా నానాజీ, వైస్ ప్రెసిడెంట్ శ్రీపతి సూర్యనారాయణ, సెక్రటరీ ఎలుగుబంటి సాయిబాబు, ట్రెజరర్ సీరిగినేడి పట్టాభి, జాయింట్ సెక్రటరీ గంటా వీర్రాజు, డైరెక్టర్ శ్రీపతి వీర్రాజు, చల్లా లక్ష్మిభూషణం, మెంబెర్స్ ఎలుగుబంటి బూరయ్య, చల్లా వెంకటేశ్వర రావు, లంకే వెంకట రెడ్డి,చిన్నం హరిబాబు, పూల శివ, కోనసీమ శివ, తిరణం ఉమా, కొపినేడి శ్రీను, శ్రీపతి సత్యనారాయణ, శ్రీపతి నాగేశ్వరావు, తాకాసి తాత రావు, ఆచంట శేషగిరి, బట్టి రమణ, గంధం చంద్రం, రాహుల్, చల్లా ఫాలోయర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# వైభవంగా సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ

**కొయ్యూరు పాడేరు) అల్లూరి జిల్లా డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భావ దినోత్సవం పార్టీ కార్యాలయం ఆవరణ లో లో సిపిఐ మండల కార్యదర్శి చంటిబాబు ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ : మన దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన మహాసంగ్రామ కాలంలో భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) 1925, డిసెంబర్ 26 న కాన్పూర్లో ఆవిర్భవించింది అన్నారు.రష్యాలో జయప్రదమైన 1917 నాటి అక్టోబర్ సోషలిస్టు మహా విప్లవ ప్రభావంతో భారతదేశ వ్యాపితంగా నాటి అభ్యుదయ ఆలోచనా పరులు కమ్యూనిస్టు ఉద్యమంలో భాగస్వాములయ్యార నీ . పార్టీ ఆవిర్భవించిన కొద్ది రోజులకే నాటి బ్రిటీష్ వలస పాలకులు కమ్యూనిస్టు పార్టీని నిషేదించారు. దేశ వ్యాపితంగా గుర్తింపుపొందిన ప్రముఖకమ్యూనిస్టు నాయకులనెందరినో అరెస్టు చేశారు. బ్రిటీష్ ప్రభుత్వాన్ని కూల్చివేయడానికి కుట్ర పన్నారనే పేరుతో దేశద్రోహ కుట్ర పేరుతో కుట్ర కేసులు బనాయించారు. పలువురు నాయకులకు యావజ్జీవ కఠినకారాగార శిక్షలను విధించి అమలుచేశారు. కాన్పూర్. మీరట్, లాహెూర్ కుట్ర కేసుల పేరుతో ప్రసిద్ధి చెందిన ఆకేసులలో ముద్దాయిలైన నాటి తొలితరం కమ్యూనిస్టుయోధులు కోర్టులలో వెల్లడించిన వాంగ్మూలాలు, ప్రకటనలు విస్తృత ప్రచారం పొంది ప్రజలలో సోషలిస్టు భావాల వ్యాప్తికి ఎంతగానో ఉపకరించాయి.



ఈకుట్ర కేసులలోని నిందుతుల తరపున పండిట్ జవహర్లాల్ నెహ్రూతో సహా అనేక మంది ప్రముఖ జాతీయోద్యమ నాయకులు కోర్టులలో డిఫెన్స్ న్యాయవాదులుగా వాదించి ప్రముఖపాత్రను పోషించారు. ఫలితంగా పసిబిడ్డగా ఉండగానే కమ్యూనిస్టు పార్టీని రూపు మాపాలని తలచిన బ్రిటీష్ పాలకుల కుట్రలు బెడిసికొట్టడమే కాక దేశంలో కమ్యూనిస్టు భావాలు మరింత విస్తృతమయ్యాయి. భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) ఆవిర్భవించిన నాటి నుండి దేశానికి అభినివేశ ప్రతిప్రత్తి కాకుండా సంపూర్ణ స్వాతంత్ర్యం లక్ష్యంగా ప్రకటించింది. దేశవ్యాపితంగా పెద్ద ఎత్తున ప్రజా సీమీకరణకు పూనుకున్నది. ఫలితంగా నాటి జాతీయ కాంగ్రెస్లోని అనేక మంది ప్రగతిశీలురైన నాయకులు కూడా సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానం కోసం పట్టుబట్టే పరిస్థితిని తీసుకొనివచ్చారు. కాంగ్రెస్లోని ప్రగతిశీలనాయకులు కాంగ్రెస్ సోషలిస్టు గ్రూప్ ఏర్పడేందుకు అది దారితీసింది. చివరకు కమ్యూనిస్టుల మరియు సోషలిస్టుల వత్తిడితో జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వాతంత్ర్యం లక్ష్యంగా ప్రకటించింది. మరోవైపు కమ్యూనిస్టు పార్టీ దేశ వ్యాపితంగా రైతులు, కార్మికులు ఇతర శ్రమజీవులను సమీకరించి. వారిని సంఘటిత పరిచి గొప్ప పోరాటాలను నిర్వహించింది. దేశవ్యాపితంగా తొలిసారిగా కార్మిక సంఘాలను స్థాపించి సంఘటిత పరచిన ఘనత కమ్యూనిస్టు పార్టీదే. బ్రిటీష్ వలన పాలకులు సృష్టించిన జమిందారీ, జాగీర్దారీ విధానాల రద్దుకు కమ్యూనిస్టు పార్టీ వీరోచిత పోరాటలను నిర్వహించింది. 'దున్నేవాడిదే భూమి' అనే నినాదంతో ప్రారంభించిన ఆందోళనలు జయప్రదమై అంతిమంగా జమీందారీ, జాగీర్దారీ విధానం రద్దు కాబడి రైతులకు భూమిపై హక్కులు దఖలుపడ్డాయి. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో జరిగిన చారిత్రాత్మక తెలంగాణా సాయుధ పోరాటం, కేరళలో జరిగిన పున్నప్రవాయిలార్, కయ్యూరు పోరాటాలు, బెంగాల్ లో జరిగిన తైబాగా ఉద్యమం ఆయా ప్రాంతాల రూపురేఖలను, సామాజిక పునాదులను సంపూర్ణంగా మార్చివేశాయి. మరోవైపు దేశ సాంస్కృతిక, సామాజిక రంగాలలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన పాత్ర అనేక సామాజిక మార్పులకు మార్గం చూపింది. పార్టీ ఆవిర్భవించి వంద సమస్యలు పూర్తయి 101 వ సంవత్సరానికి అడుగుపెడుతున్నందుకు 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలు తెలంగాణ ఖమ్మంలో 5 లక్షల మందితో బహిరంగబహిరంగ జరుగుతుంది వేలాది మంది ఆ కార్యక్రమానికి విజయవంతం చేయాలని పిలిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు సింహాచలం, కూడ రాధాకృష్ణ, అమర్, రాజబాబు, లక్ష్మణ్, కృష్ణ, రాజశేఖర్, విమల, తదితరులు పాల్గొన్నారు.

# హిందువులంతా మౌనం వీడాల్సిన సమయం వచ్చింది,పరవస్తు సత్యగోపీనాథ్ దాస్ ప్రభూజీ

**ఆలమూరు, డిసెంబర్ 26(అఖండ భూమి న్యూస్):** రాజకీయ నాయకులతో సహా అందరికీ హిందువులంటే అలుసు,ఐక్యతతో సంఘటితమై పోరాడితేనే మనుగడ సాధ్యం,ఇస్కాన్ దక్షిణ భారతదేశ డివిజినల్ కౌన్సిల్ పూర్వపు చైర్మన్ పరవస్తు సత్యగోపీనాథ్ దాస్ ప్రభూజీ.హిందువులు మౌనం పాటించాల్సిన సమయం పోయిందని, సంఘటితం కావాల్సిన సమయం వచ్చిందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఇస్కాన్ దక్షిణ భారతదేశ డివిజినల్ కౌన్సిల్ పూర్వపు చైర్మన్ పరవస్తు సత్యగోపీనాథ్ దాస్ ప్రభూజీ అన్నారు. ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఆలమూరు మండలం చెముడులంక రామాలయం వద్ద జరిగిన హిందూ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాజకీయ నాయకులు మొదలుకొని అందరికీ హిందువులంటే అలుసుగా మారిందని, ఎన్ని అవమానాలు చేసినా నోరు తెరవరని, తమకే ఓట్లు వేస్తారన్న ధోరణిలో వాళ్లు ఉన్నారన్నారు. హిందూ ధర్మాన్ని అవమానించిన వారికి హిందువులు ఓట్లు వేయడం సిగ్గు చేటన్నారు. బంగ్లాదేశ్,పాకిస్తాన్, భారతదేశంలో అనేక ప్రాంతాల్లో హిందువులపై ఎన్ని దౌర్జన్యాలు జరుగుతున్నా ఒక్క హిందువూ రోడ్డు మీదకు వచ్చి నిరసన తెలిపిన దాఖలా లేదన్నారు. ఇప్పటికైనా అందరూ సంఘటితమై జై శ్రీరామ్ అంటూ రోడ్ల మీదకు రావాలన్నారు. ధర్మాన్ని ఆచరించడం, భావితరాలకు అందించడం ద్వారా మాత్రమే హిందూ ధర్మ రక్షణ సాధ్యమవుతుందన్నారు. శ్రీమద్రామాయణం బాటలో మనం నడిచినంత కాలం సంస్కృతి, సాంప్రదాయాలు,కుటుంబ,మానవ సంబంధాలు ఉన్నతంగా వెలుగొందాయని తెలియజేశారు. పాశ్చాత్య సంస్కృతిని అనుసరించడం మొదలుపెట్టాక సంఘంలోనే కాదు కుటుంబాల్లో





సైతం ఐక్యత దెబ్బతిందన్నారు. గతంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో భగవద్గీత పోటీలను నిర్వహిస్తే నెల్లూరుకు చెందిన ముస్లిం యువకునికి మొదటి బహుమతి వచ్చిందన్నారు. తాను పోటీల కోసమే భగవద్గీత చదివానని అయితే భగవద్గీత మొత్తం చదివాక మొత్తం 700 శ్లోకాలలో ఎక్కడా మతం అన్న పదం లేదని, ఇది సర్వమానవాళికి ఉపయోగపడే సందేశంగా తెలుసుకున్నానని, మానవులు అందరూ భగవద్గీత చదవడం మొదలుపెడితే అశాంతి, కొట్లాటలు అనేవే ఈ లోకంలో ఉండవని, ప్రపంచమంతా శాంతిగా ఉంటుందని అర్థం చేసుకున్నానని బహుమతి అందుకున్న సందర్భంలో ఆ యువకుడు ప్రసంగిస్తూ చెప్పాడన్నారు. ఒక్క మారు చదివితేనే అతనిలో అంత పరివర్తన కలిగితే రోజూ మనం చదివితే మనం ఎంత పరివర్తన చెందుతామో అర్థం చేసుకోవాలన్నారు. నేడు మతమార్పిడులు అధికం కావడానికి కారణం మన ధర్మం గురించి మనకు తెలియకపోవడం మన పిల్లలకు మనం బోధించకపోవడం వల్లేనన్నారు. ఆసుపత్రులకు వెళితే ఎవరైనా ప్రార్థన చేస్తాము రోగం తగ్గుతుందని వస్తారని, ఆ సమయంలో మందులు వాడకుండా ప్రార్థన చేసి రోగాన్ని తగ్గిస్తే తప్పకుండా మీ మతంలోకి వస్తామని చెప్పాలన్నారు.హిందూ ధర్మం యొక్క గొప్పతనం తెలుసుకోలేక కూర్చున్న కొమ్మనే నరుక్కున్న చందంగా నేడు మనమంతా ప్రవర్తిస్తున్నామన్నారు. ఇప్పటికైనా మేలుకోవాలన్నారు.కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ గోదావరి జిల్లా సహకార్యవాహ్ గెడ్డం రాంబాబు, మండపేట ఖండ ప్రముక్ చక్రవర్తి, విశ్వ హిందూ పరిషత్ తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి దూలం వెంకట గనిరాజు, భాజపా మండలాధ్యకులు సుంకర శ్రీరాములు, నాగిరెడ్డి స్వామి, వడ్డి దొరయ్య నాయుడు, బలుసు శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# వర్గ దోపిడీ ఉన్నంత కాలం కమ్యూనిస్టులు వుంటారు

రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడికోవాలి

సిపిఐ ప్రస్తావన లేనిదే భారత దేశ చరిత్ర లేదు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు

కాకినాడ జిల్లా లో సీపీఐ వందేళ్ల పండుగ సంబరాలు

సామర్లకోట ప్రదర్శన-బహిరంగ సభ

**సామర్లకోట, డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** రాజ్యాంగాన్ని దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలు, శక్తులను బలోపేతం చేయవలసిన అవసరం ఉందని మధు అన్నారు. సీపీఐ శత దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా సామర్లకోట లో శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక మెహర్ కాపెక్స్ సెంటర్ నుంచి ప్రజా ప్రదర్శన ప్రారంభమై మెయిన్ రోడ్డు మీదుగా సీపీఐ కార్యాలయం కు చేరుకున్నారు ముందుగా అక్కడ సీపీఐ పతకాన్ని పార్టీ సీనియర్ నాయకులు చెరుకూరి సుబ్బారావు మాస్టర్ ఎగరవేశారు పార్టీ కార్యాలయం పున నిర్మాణ ఫలకాన్ని తాటిపాక మధు ప్రారంభించారు అనంతరం జరిగిన బహిరంగ సభకు పట్టణ కార్యదర్శి పి సత్యనారాయణ అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా హాజరైన మధు మాట్లాడుతూ భారతదేశం ప్రస్తుతం సంక్షోభంలో ఉందిని అనేక క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటుందిని కేంద్రంలో మతతత్వ శక్తులు అధికారాన్ని హస్తగతం చేసుకున్నాయిని మధు విమర్శించారు ఆ శక్తులు తమ చేతుల్లో ఉన్న రాజకీయ శక్తిని, ప్రభుత్వ అధికారాన్ని ఉపయోగించి అంబేద్కర్ సహా మహనీయులు అందించిన రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తున్నాయిని మధు అన్నారు రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు, రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన లౌకిక, ప్రజాస్వామ్య, సంక్షేమ దేశాన్ని మతతత్వ, ఫాసిస్టు శక్తులు దేశాన్ని మతరాజ్యంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాయిని అందులో భాగంగానే దేశాన్ని, దేశ చరిత్రను మార్చేందుకు రాజ్యాంగం నుంచి సెక్యులరిజం పదాన్ని తొలగించడమే లక్ష్యంగా పెట్టుకున్నాయని మధు ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన లౌకిక, ప్రజాస్వామ్య, ఫెడరల్ వ్యవస్థలు మతతత్వ ఫ్యాసిస్టుల శక్తుల దాడికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడి ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులపై ఉందన్నారు. కుల, మత రహిత సోషలిస్టు సమాజ నిర్మాణం కమ్యూనిస్టుల లక్ష్యమని, ఆ లక్ష్యం కోసం, మెరుగైన భారతదేశం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాడుతామని ఉద్ఘాటించారు విప్లవానికి నిలయం మన కార్యాలయాలు అని సామర్లకోట సీపీఐ పార్టీ కార్యాలయం విప్లవ పోరాట కార్యక్రమాలకు, విప్లవోద్యమ సాహిత్యానికి నిలయమని, ఇక్కడికి వచ్చిన కమ్యూనిస్టు శ్రేణులు పోరాట స్ఫూర్తితో ముందుకు వెళతారని మధు అన్నారు. ఈ కార్యాలయం రాజకీయ పాఠశాలగా ఉపయోగపడాలని కమ్యూనిస్టులు అంటే ఒక జీవన విధానం అని, మానవతావాదులని, ఒక సిద్ధాంతం, ఒక సంస్కృతి అని ఆయన పేర్కొన్నారు. వర్గ దోపిడీ కొనసాగినంత కాలం కమ్యూనిస్టులు ఉంటారని మధు అన్నారు ప్రపంచ వ్యాపంగా నేడు తీవ్ర సంక్షోభంతో పాటు యుద్ధ వాతావరణం నెలకొందన్నారు. అమెరికా అధ్యక్షులుగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత యుద్ధ ప్రమాదాలు మరింత తీవ్రతరమయ్యాయని తెలిపారు. ఫలితంగా నిరుద్యోగం పెరిగి ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతుండగా, మరోవైపు కార్మికులు, యువత తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడీ కొనసాగుతోందన్నారు. ఆ క్రమంలో ప్రపంచంలో పలు దేశాల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తుండగా, భారతదేశానికి ఉత్తరాన ఉన్న నేపాల్, దక్షిణాన ఉన్న శ్రీలంకలో కమ్యూనిస్టులు సానుభూతి పరులు అధికారం లోకి వచ్చారని మధు గుర్తు చేశారు సీపీఐ వందేళ్ళ పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకు వేలాడతామని మధు పిలుపు నిచ్చారు ఇంకా ఈ సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పప్పు ఆదినారాయణ, శాఖ రామకృష్ణ, అన్నవరం, బొబ్బిలిశ్రీను, పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి సుబ్బారావు, కట్ట సత్యనారాయణ, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై బాబు ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు నాని స్టాలిన్, మునిసిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నంద కిషోర్, బొత్స శ్రీనివాస, లక్ష్మి నారాయన, రైల్వే హమాలీ వెంకటేశ్వరావు, జట్ల రామకృష్ణ, సెక్యూరిటీ మధు అనిల్, మహిళా సమాఖ్య అరుణ కేశవరపు అప్పలరాజు ప్రజానాట్య మండలి మడగల రమణ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు సభ అనంతరం పార్టీ సీనియర్ నాయకులు కు సన్మానం చేసారు

# అహోబిలేసుడి ఆశీస్సులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉండాలని ప్రార్ధన

అహోబిలం పారువేట ఉత్సవాలకు

అంతర్జాతీయ గుర్తింపుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా కృషి.

వెయ్యేళ్ల సాంప్రదాయం కొనసాగింపు గొప్పవిషయం.

అహోబిలం పారువేట ఉత్సవ శోభా యాత్రలో పాల్గొనడం నా అదృష్టం.

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి....



**నందికొట్కూరు డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ అహోబిలం పారువేట ఉత్సవాలకు యూనెస్కో గుర్తింపుకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ద్వారా కేంద్ర ప్రభుత్వంచే కృషి చేస్తున్నామని, అహోబిలేసుడి ఆశీర్వాధం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉండాలని స్వామి వారిని ప్రార్థించానని, అహోబిలం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి పారువేట ఉత్సవ శోభా యాత్రలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలో మన ఊరు - మన గుడి, మన భాద్యత కార్యక్రమంలో భాగంగా అహోబిల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి పారువేట ఉత్సవ శోభా యాత్ర భక్తి శ్రద్దలతో జరిగింది. నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొని అహోబిల పారువేట ఉత్సవ పల్లకిలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్లను దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అపురూప ఉత్సవం అహోబిలం అన్నారు. అహోబిలేసుడు తన కళ్యాణంకు రారాండని 33 గ్రామాల్లో, 45 రోజులు తిరిగి భక్తులను ఆహ్వానించిడం ప్రపంచ చరిత్రలో అరుదైన ఘటనగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభివర్ణించారు. కాకతీయుల కాలం నుంచి 1000 ఏళ్లుగా ఈ సాంప్రదాయం కొనసాగించడం అభినందనీయం అన్నారు. స్వామి అమ్మవార్లే గ్రామాలకు వచ్చి తమ కళ్యాణంకు భక్తులను ఆహ్వానించిడం నంద్యాల జిల్లా భక్తులు చేసుకున్న పుణ్యం అన్నారు. 33 గ్రామాల్లో 45 రోజులు అహోబిల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్ల పారువేట ఉత్సవంలో సేవ చేసే గుడి కట్టు, ఆయాకట్ల సేవలు గొప్పవన్నారు. స్వామి వార్లకు సేవ చేస్తున్న చెంచులు, పల్లకి మోసే బోయలు, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, సాకాలి, మేదరి తదితర ఆయ కట్లను ఈ సందర్భంగా సన్మానం చేయడం మంచి సాంప్రదాయం అన్నారు. ఆ అహోబిలం స్వామి వార్ల ఆశీస్సులతో యూనిస్కో గుర్తింపుకు కృషి చేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కార్యక్రమంలో అహోబిల దేవస్థానం ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, ఆలయ ముఖ్య సలహాదారులు శేతు రామస్వామి, అర్చకులు మధుసూదనా చార్యులు, మన ఊరు, మన గుడి జిల్లా పర్యవేక్షకులు శివ కుమార్ రెడ్డి, సీనియర్ న్యాయవాది, మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై సిపిఐకి వందేళ్లు..

దేవనకొండలో ఘనంగా సిపిఐ శతాబ్ది ఉత్సవాలు..

దేవనకొండలో భారీ బైక్ ర్యాలీ, అనంతరం అరుణ పథకావిష్కరణ.



**దేవనకొండ డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** భారత గడ్డపై సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకొని 101వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భముగా ప్రజా పోరాటాలు నిరంతరం కొనసాగిస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.మద్దిలేటి శెట్టి పేర్కొన్నారు. శుక్రవారం దేవనకొండ మండల కేంద్రంలో సిపిఐ శతజయంతి ముగింపు ఉత్సవాల సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు ఆధ్వర్యంలో సిపిఐ శ్రేణులు సంత మార్కెట్ నుండి బస్టాండ్ మీదుగా సిపిఐ కార్యాలయం వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ కార్యాలయం ముందు అరుణపతాకాన్ని సీనియర్ నాయకులు కే. మద్దిలేటి శెట్టి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిన ఏకైక పార్టీ సిపిఐ అని కొనియాడారు. 1925 డిసెంబర్ 26వ తేదీన కాన్పూర్ లో సిపిఐ ఆర్భవించిందన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన పార్టీ సిపిఐ అన్నారు. నేటితో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం జరిగిందని తెలిపారు. దేశంలో నాటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ కంటే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సిపిఐ పార్లమెంట్ సభ్యులు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ రావి నారాయణరెడ్డి చేతుల మీదుగా పార్లమెంట్ భవనం ప్రారంభించిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే దక్కిందని అన్నారు.దేశంలో, రాష్ట్రంలో అనేక సాగునీటి ప్రాజెక్టుల సాధనలో పోరాటాలు చేసి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడిన పార్టీ సిపిఐ అన్నారు. వెట్టిచాకిరి విముక్తికై, నిరంకుశ నైజాం నవాబును గద్దె దించడానికి మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సీపీఐ పార్టీ దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బజారి, నరసింహులు, కిష్టన్న, వీరాంజి, హరిచంద్ర, దస్తగిరి, నరసింహులు, తిక్కయ్య, నాగరాజు, కందప్ప, రాజశేఖర్, కృష్ణ, శేఖర్, రామాంజి ,భాస్కర్, హనుమప్ప, నాగన్న, ప్రసాదు, రఫీ, మధు, ఆచారి, ఓంకార్, మహదేవ్, మహేష్, శ్రీనివాసులు, కోదండ, గోపాల్, రామంజి, విజయ్, చంటి, నాగేష్, ఖాదర్, లక్ష్మన్న, రమేష్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నంద్యాల పార్లమెంటు ప్రజల నుంచి వినతులు స్వీకరించిన నంద్యాలఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నందికొట్కూరు డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం నంద్యాల ఎంపీ కార్యాలయంలో శుక్రవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సీనియర్ న్యాయవాది బి. శంకరయ్య నాయకత్వంలో నూనెపల్లె ప్రాంత సమస్యలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దృష్టికి తెచ్చారు. నూనెపల్లి వద్ద రైల్వే అండర్ పాస్ వంతెన ఏర్పాటు చేయాలని కోరగా రైల్వే శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో బాధితులు వ్యక్తిగతంగా, గ్రామాల్లోని సామూహిక సమస్యలు ఎంపీ దృష్టికి తీసుకురాగా వెంటనే ఫోన్ ద్వారా ఆయా శాఖల అధికారులకు సమస్య వివరించి కొన్ని పరిష్కారం చేశారు. కొందరు మహిళలు, వికలాంగులు, వృద్ధులు తమ సమస్యలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి విన్నవించుకోగా కొన్ని వెంటనే పరిష్కారం చూపి, మరి కొన్ని వినతి పత్రాలు ఆయా శాఖ అధికారులకు పంపారు. మీకు అందుబాటులో ఉంటూ మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్థానని నంద్యాల ఎంపీ ఆఫీసుకు వచ్చిన అర్జీ దారులకు ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, జోనల్ రైల్వే వినియోగదారుల సలహా కమిటీ మెంబర్ ఎ. వెంకటరంగయ్య, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు చిట్టిబోయిన శ్రీనివాసయాదవ్, పెరుమాళ్ళ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలమూరు జనార్ధనస్వామివారిని దర్శించుకున్న విశాఖపట్నం డిస్ట్రిక్ట్ జడ్జి సూర్యారావు



**ఆలమూరు, డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** నవ జనార్ధన ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి వారిని విశాఖపట్నం డిస్ట్రిక్ట్ జడ్జి సూర్యారావు సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు వారికి సాదర స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు అంగర భగవానాచార్యులు స్వామివారి దర్శనం అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. జనార్ధన స్వామి అంటే కలి బాధల నుంచి జనులను రక్షించేవారని అటువంటి దివ్య క్షేత్రాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా సూర్యారావు వ్యాఖ్యానించారు.

# ఆలమూరు మండలంలో రహదారుల మరమ్మత్తులకు రూ.1.10కోట్ల నిధులు మంజురు చేసిన ఎమ్మెల్యే బండారు



**ఆలమూరు, డిసెంబర్ 26(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలంలో పలు రహదారుల మరమ్మతులకు రూ.1.10 కోట్ల ఆర్ అండ్ బి నిధులు మంజూరు అయ్యాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలియజేశారు. జొన్నాడ నుంచి మండపేట ప్రధాన రహదారికి సంబంధించి కొత్తూరు సెంటర్ నుంచి గుమ్మిలేరు వరకూ మరమ్మతుల నిమిత్తం రూ.80 లక్షలు, చింతలూరు నుంచి సూర్యారావుపేట వరకూ రహదారి మరమ్మతుల కొరకు రూ.30లక్షలు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు మొదలుపెడతామని ఆయన తెలియజేశారు.

# దేవస్థానం నిర్వహిస్తున్న ప్రాణ దాన ట్రస్ట్ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానం నిర్వహిస్తున్న ప్రాణ దాన ట్రస్ట్ పథకానికి . కెవెంకటరాజు, తూర్పుగోదావరి వారు ప్రాణదాన ట్రస్ట్ పథకానికి,విరాళం రూ. 5,00,049 /-లను అందజేశారుఈమొత్తాన్ని కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# కాకినాడ జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన చదరం చంటిబాబు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను, జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వ కలయిక





**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన చదరం చంటిబాబు శుక్రవారం జగ్గంపేట మండలం ఇర్రిపాకలో జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూను, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన మా ప్రియతమ నేతలు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలుతెలియజేసుకుంటున్నానని నవీన్ గారి సహకారంతో జిల్లాలో టిడిపిని మరింత పటిష్టపరిచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయకేతనం ఎగరవేయడానికి అహర్నిశలు పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడిఎంపీపీ తోట రవి, సొసైటీ చైర్మన్ లు కుర్ల చిన్నబాబు, తోట గాంధీ, తూము కుమార్,భూపాలపట్నం ప్రసాద్,గుడాల రాంబాబు, కాళ్ళ వెంకటేష్, బోదిరెడ్ల సుబ్బారావు విద్యా కమిటీ చైర్మన్ ఆళ్ళ బాబులు, గండే కాశీ, గొల్లపల్లి సూరిబాబు, దాడి గోవింద్ , మళ్ళ రమేష్, యడ్ల కృష్ణ , ఆళ్ళ దుర్గాబాబు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులు పలు సమస్యల పైన అర్జీలు సమర్పించిన యానాదుల( గిరిజన) యూత్

బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్



**చెరుకుపల్లి డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు బాపట్ల కలెక్టర్ ఆఫీస్ నందు జరుగు ఎస్టి ల స్పెషల్ గ్రీవెన్స్ లో చెరుకుపల్లి మండలంలో యానాది కాలనీలలో ఆధార్ కార్డ్స్ లేకపోవటం వలన ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఆందక యానాదులు నష్టపోతున్నారు అని, మౌలిక వసతులు,పలు సమస్యల పైన అర్జీలు సమర్పించిన యానాదుల %ళి%గిరిజన%ౖ%యూత్ ఫెడరేషన్ ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్, ప్రధానకార్యదర్శి గంధళ్ల నరేష్, కర్లపాలెం మండల మహిళా అధ్యక్షురాలు వాసి నాగమల్లెశ్వరి పాల్గొన్నారు

# సిటీ లో పలు చర్చిలలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రార్థనల్లో పాల్గొన్న భరత్....

రాజమండ్రి సిటీ లో పలు చర్చిలలో క్రిస్మస్ సందర్భంగా ప్రార్థనల్లో పాల్గొన్న వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్....

**రాజమహేంద్రవరం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** క్రిస్మస్ సందర్భంగా రాజమండ్రి సిటీ మరియు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీస్తు బోధనలు మనుషులందరినీ సన్మార్గంలో నడిపిస్తాయని, కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం వంటి విలువలను జీసస్ బోధించారని చెప్పారు. ఈ సందర్భంగా, సిటీ లోని పలు చర్చిలలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు...

**భరత్ సందేశం లోని ముఖ్యాంశాలు:**

**క్రీస్తు బోధనలు:** మనుషులను సన్మార్గంలో నడిపిస్తాయి.

**విలువలు**: కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. సిటీ లోని సెయింట్ పీటర్స్ చర్చ్, బైబిల్ మిషన్, హెూలీ ట్రినిటీ చర్చ్, మరనాత చర్చ్, హెూసన్నా లాలచెరువు, జాన్ వెస్లీ చర్చ్ క్వారీ సెంటర్, ప్రతాప్ సిన్హా గారి చర్చ్ లో క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు దాసి వెంకటరావు, ముప్పన ప్రభాకర్, మదీనా భాషా, నల్ల శ్రీను,చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

శనివారం 27-12-2025

# మాధవనగరంలో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు

ముఖ్య అతిథులు జనసేన నాయకులు సూర్యచంద్ర వెలగా వెంకట కృష్ణారావు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మాధవనగరం గ్రామంలో క్రిస్టమస్ వేడుకలు రెవరన్ బొడ్డు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ రాజాన వీర సూర్య చంద్ర నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెలగా వెంకట కృష్ణారావు ఇచ్చేసి క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొని చర్చిలో విశ్వాసులకు గ్రామ మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు దైవజనులు ఆధ్వర్యంలో మహిళలకు వృద్ధులకు చిన్న పిల్లలకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది అనంతరం క్రిస్టమస్ ఆరాధనలో పాల్గొని యేసయ్య ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమంలో మాధవ నగరం మాజీ ఎంపీటీసీ శివలంక మల్లేశ్వరరావు జనసేన పార్టీ నాయకులు గుడివాడ కృష్ణ మాధవనగరం స్కూల్ కమిటీ చైర్మన్ కొండబాబు పైల స్వామి నాయుడు మకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## కాట్రావులపల్లి హైస్కూల్లో 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన ముసిరెడ్డి ఆంజనేయులు చారిటబుల్ ట్రస్ట్




**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి బచ్చు ఫౌండేషన్ ఏలేటి పెద్ద వీరన్న మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కీర్తిశేషులు ముసిరెడ్డి ఆంజనేయులు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ నిర్వాహకులు ముసిరెడ్డి ఆదినారాయణ, ముసిరెడ్డినాగేశ్వరరావు, ముసిరెడ్డి శ్రీనివాస్ 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు చదువుకునే విధంగా క్షుణ్ణంగా పొందుపరిచిన స్టడీ మెటీరియల్ శుక్రవారం హైస్కూల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ముసిరెడ్డి నాగేశ్వరరావు మాట్లాడుతూ కాట్రావులపల్లి హైస్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల్లో మీకు అన్ని విధాల మీ మేధస్సు పెంచే విధంగా ఈ స్టడీ మెటీరియల్ రూపొందించామని దీనిని చదువుకుని రేపు రాబోయే పరీక్షల్లో ఫస్ట్ క్లాస్ మార్కులతో 100% ఉత్తీర్ణతతో మన గ్రామానికి ఈ హై స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలని హై స్కూల్ నుండి ఎంతోమంది దేశం నలుమూలల ఉద్యోగాలు నిర్వహిస్తున్నారని క్రీడా రంగంలో లో కూడా అనేక మెడల్స్ తీసుకొచ్చారని నాగేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమంలో.. సుంకర సీతారామయ్య, కంటే రామారావు, సుంకర రవి, బిక్కిన బాబి, రాయుడు శివ, రాయపాటి బాబురావు, పెద్దాడ వెంకన్న, కాకరపల్లి కామేశ్వరరావు, చంద్రమౌళి చిట్టి గారు, షేక్ మొగలావలి, దమర్ సింగ్ మధు, పోలినాటి ఎజ్రా శాస్త్రి, కానేటి ప్రసాద్, లంక సత్తిబాబు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆనందం భక్తిశ్రద్ధలతో జరుపుకునే పెద్ద పండుగ క్రిస్మస్

ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా




**ప్రత్తిపాడు (అఖండభూమి న్యూస్ డిసెంబర్ 26):** యేసుక్రీస్తు బోధించిన బోధనలు ప్రపంచాన్ని ఎంతో ప్రభావితం చేశాయని అన్నారు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు లో హోప్ చర్చ్ లో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పొరుగువాని పట్ల కరుణ దయ ప్రేమ కలిగి ఉండాలని ఆయన బోధించడమే కాకుండా యేసుప్రభు వారు ఆచరించి చూపారని అన్నారు. ప్రపంచమంతా ఎంతో సంబరంగా ఘనంగా జరుపుకునే ఏకైక పెద్ద పండుగ క్రిస్మస్ అని అన్నారు ఆమె. ఇది ఏ ఒక్క మతము, వర్గము, జనానికో పరిమితం కాదన్నారు. హోప్ చర్చ్ అధినేతలు. బిషప్ డాక్టర్.ఇమ్మానియేలు మాస. షారోన్ మాస. బిషప్. జాన్ మాస . ఎమ్మెల్యే సత్యప్రభ ను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రిస్మస్ బహుమతులను సంఘస్తులకు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో. ఖాదీ బోర్డు పరిశ్రమల శాఖ వైస్ చైర్మన్. కొమ్ముల కన్నబాబు. సీ.బీ.న్. కోఆర్డినేట్ యాళ్ళ జగదీశ్. మాజీ సర్పంచ్ లు. యాళ్ళ విశ్వేశ్వరరావు. మురా సత్యనారాయణ వరప్రసాద్ .ఎంపీటీసీ. శెట్టి బత్తుల వీరబాబు. కూటమి నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన పోరాడిన మహానాయకుడు రంగా : ప్రత్తిపాటి

రాధాతో తనకు సన్నిహిత సంబంధాలున్నాయి.

వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు



**చిలకలూరిపేట డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పక్షాన నిరంతరం పోరాడిన మహా నాయకుడు వంగవీటి మోహన్ రంగాఅని, ఆయన మనమధ్య లేకపోయినా.. ప్రజాసేవకు మంచి మార్గాన్ని చూపించాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చరిత్ర ఉన్నంతకాలం రంగా ప్రజల హృదయాల్లో ఉంటారని, ఆయన బాటలో తండ్రికి తగ్గ తనయుడిగా వంగవీటి రాధా ముందుకెళ్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రాధా తనతో ఎంతో సన్నిహితంగా ఉంటారన్న ప్రత్తిపాటి.. తండ్రి ఆశయసాధనకోసం ఆయనతో కలిసి ఎప్పుడూ ముందుకు సాగుతానని స్పష్టంచేశారు. వంగవీటి రంగా 37వ వర్ధంతి సంధ్భంగా పట్టణంలోని రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి. రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన నిర్వాహకుల్ని పేరుపేరునా అభినందించి, స్వయంగా పేదలకు భోజనం వడ్డించారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీజేపీ నాయకులు శివనాగేశ్వరరావు, రాధ రంగ మిత్రమండలి సభ్యులు అచ్చుకోల మురళీకృష్ణ, తోట శ్రీను, తోట బ్రహ్మస్వాములు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాట్రేనికోన స్టేషన్లో తనిఖీలు చేసిన ఎస్పీ



**కాట్రేనికోన డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ శ్రీ రాహుల్ మీనా, శుక్రవారం కాట్రేనికోన పోలీస్ స్టేషన్ను వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించారు.ముందుగా, ఎస్పీ కి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్టేషన్ పరిధిలోని సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు కాట్రేనికోన పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులలో, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించారు. దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయడం కొరకు తగిన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. టెక్నాలజీ వినియోగం: నేరాల నియంత్రణ, కేసుల నమోదు, దర్యాప్తులలో టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించడంపై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ భద్రతపై అవగాహన: ప్రజల్లో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. దీని ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా నివారించాలని ఆదేశించారు. కోర్టు మానిటరింగ్ : కోర్టు మానిటరింగ్ విభాగాలు చేస్తున్న కృషిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. కేసులలో శిక్షలు పడిన రేటు పెరగడం వ్యవస్థ యొక్క పటిష్టతకు నిదర్శనమని తెలిపారు. ఈ ప్రక్రియను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అమలాపురం డి.ఎస్.పి టి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ , కాట్రేనికోన ఎస్సై అవినాష్ ,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# డోన్ ప్రతినిధి...భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)

బేతంచెర్లలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 101వ వార్షికోత్సవాలు.

అమరవీరుల త్యాగాలు, రక్త తర్పణాలు, విప్లవ ప్రజా ఉద్యమ నిర్మాణాలే కమ్యూనిస్టుల ఆస్తి.

భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొట్టమొదటిసారిగా తీర్మానం చేసింది పార్టీ సీపీఐ పార్టీనే.



**బేతంచెర్ల, నంద్యాల జిల్లా. డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** బేతంచెర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 101వ వార్షికోత్సవ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ ఆధ్వర్యంలో సీపీఐ అరుణ పతాకాన్ని మండల సహాయ కార్యదర్శి డి.దస్తగిరి ఆవిష్కరించారు అనంతరం మండల కార్యదర్శి భార్గవ్ మాట్లాడుతూ... సీపీఐ 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించిందని, 2025 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకొని 101వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందని, నాటి నుంచి నేటి వరకు అనేక సమరశీల పోరాటాలు చేసిందని గుర్తుచేశారు. తూటాలను, ఉరి కంబాలను లెక్క చేయకుండా జనంలో, జైళ్లలో పోరాటాలు చేసిన ఘన చరిత్ర సీపీఐ కి ఉందన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఉద్యమించిందని, తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరో వీరుల ప్రాణ త్యాగాలు చేశారన్నారు, బ్యాంకుల జాతీయాకరణ, రాజాభరణాల రద్దు, భూ సంస్కరణ చట్టం సాధించడంతో పాటు కార్మికులకు 8 గంటల పని, కనీస వేతన చట్టం, ఉపాధి హామీ చట్టం, సమచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, ఆహార భద్రతా చట్టం కోసం ప్రముఖ పాత్ర పోషించిందని, రాజకీయ, సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటాలు చేసిందని, భూ పోరాటాల ద్వారా సుమారుగా 10 లక్షల ఎకరాలను భూమిలేని నిరుపేదలకు పంచిన చరిత్ర సీపీఐ కి ఉందన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పి.నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, సీపీఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ మండల నతదితరులు పాల్గొన్నారు

# విశాఖలో జరుగు సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి..రైతు కార్మిక సంఘాలు పిలుపు



**చిలకలూరిపేట డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేసే విధానంగా విధానాలు అమలు చేస్తూ వాటికి అనుగుణంగా చట్టాలు తీసుకొచ్చారని వాటిని సమర్థవంతంగా. తిప్పి కొట్టాలని ఏపీ కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. రాధాకృష్ణ అన్నారు. స్థానిక కళామందిర్ సెంటర్ నందు సిఐటియు ఆధ్వర్యంలో విశాఖపట్నంలో జరిగే 18వ అఖిల భారత మహా సభలు డిశంబర్ 31 నుంచి జనవరి 4 వ తేదీ వరకు జరుగుతాయని, చివర 4వ తారీఖున లక్షలాది మందితో జరిగే బహిరంగ సభను జయప్రదం చేసేందుకు శుక్రవారం నాడు చిలకలూరిపేటకు వచ్చిన ప్రచార జాతలో పాల్గొని కళా మందిర్ సెంటర్ లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాలుగా విశాఖలో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటికరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తూ మోదీ విధానాలను తృప్తి కొట్టడం జరిగిందన్నారు.భవన నిర్మాణ, ముఠా కార్మిక వర్గం,ఇతర అన్ని కార్మిక వర్గాలపై భద్రత చట్టం పేరుతో ప్రమాదాలు జరిగితే ఆ కార్మికులపైనే అత్యాచార చట్టాలను అమలు చేసే విధముగా భద్రత చట్టాలను తీసుకొస్తున్నారన్నారు. కార్మికులు ఎవరైనా ఎదురు తిరిగితే వారిపై అధిక పన్నులు విధిస్తూ కార్మిక వర్గాన్ని అణగ తొక్కలని చూస్తూన్నారన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డులో సు మారు 38 వేల కోట్లరూపాయల నిధులున్న బోర్డు రద్దు చేసే విధానం అమలు చేసింద న్నారు.ఈ విధముగా కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు బ్యాం కులు 72 వేల కోట్ల రూపాయల రుణాలను అప్పుగా ఇస్తే వాటిని 3200 కోట్ల రూపాయలగా కుదించి రద్దు చేయటం దుర్మార్గం కాదా అన్నారు. అంతేకాకుండా కార్పొరేట్ శక్తులకు 11 సంవత్సరాలలో 16 లక్షల 20 వేల కోట్ల రూపాయలను రాయితీలుగా ప్రకటించింది మోదీ ప్రభుత్వం కాదా అన్నా రు.?.. ఒకపక్క కార్మికులు కర్షకులు, రైతాంగం శ్రమచేసి అప్పుల పాలు అయితే ఒక పైసా కూడా బ్యాంకు రుణాలను రద్దు చేయ లేదన్నారు. రైతు, కార్మిలకు వ్యతిరేక ప్రభుత్వం కాదా అన్నారు. అనకాపల్లిలో రైతు సంఘం కార్యదర్శి అప్పలరాజు పై పిడి చట్టం పెట్టడం దుర్మార్గం కాదా అన్నారు. అణగదొక్కే విధానం ద్వారా ఉద్యమాలను ఆపలేరన్నారు. కార్మిక, కర్షకులు, అందరూ సంఘటితమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల కు వ్యతిరేకంగా సమరశీల పోరాటానికి సి ద్ధం కావాలన్నారు. ఫిబ్రవరి నెల 12 వ తా రీఖున దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అందులో భాగంగానే ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై అఖిల భారత కార్మిక సంఘాలు 28 రాష్ట్రాలు 8 కేంద్ర ప్రాంతాల్లో ఉ న్నటువంటి అనేక కార్మిక సంఘ నాయకులు, ఉద్యమకారులకు జనవరి 4వ తారీ ఖున ఈ విశాఖపట్నం వేదిక కానుందన్నా రు. ఈ సందర్భంగా ఆవేదికపై పలు విష యాలను చర్చించి భవిష్యత్తు కార్యాచర ణకు నిర్ణయాలు తీసుకుంటా రన్నారు. కా బట్టి కార్మికులు కర్షకులు, కూలీలు రైతులు జనవరి నాలుగో తారీఖున విశాఖపట్నం లో జరగబోవు మహాసభలకు అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ జాత నరసరావుపేట నుంచి పండరీ పురం లోని సీఐటియు కార్యాలయం వద్దకు రాగ స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికా రు. అనంతరం కార్యాలయం వద్ద నుంచి మొదటిగా ఎన్.ఆర్.టి సెంటర్ నందు సిఐ టియు పల్నాడు జిల్లా సీఐటియు కార్యద ర్శి ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ మో దీ ప్రభుత్వం క్రొత్తగా తెచ్చిన 4 లేబర్ కోడ్ల ను వెంటనే రద్దు చేయ్యా లన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,కనీస వేత నం 26 వేలుగా అవ్వలన్నారు. స్కీము వ ర్కర్లు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ డైలీ వేజ్ కా ర్మికులను రెగ్యులైజేషన్ చేయాలన్నారు. బి ల్డింగ్ సంక్షేమ బోర్డును వెంటనే పునరుద్ధరిం చాలన్నారు. విద్య వైద్యం ప్రభుత్వ రంగం లోనే ఉండాలన్నారు.రిటైర్డ్ కార్మికులకు కనీ స పెన్షన్ తొమ్మిది వేల రూపాయలు ఇవ్వా లన్నారు. విద్యుత్ సవరుణాలను రద్దు చే యాలన్నారు. హమాలి, ఆటో, ప్రైవేట్, ట్రా న్స్పోర్ట్ తదితర అసంఘటిత రంగ కార్మికు లందరికీ సంక్షేమ పథకాలు వెంటనే అమ లు చేయాలన్నారు. కోటప్పకొండ పోవు అడ్డరోడ్ సెంటర్ వద్ద సిఐటియు పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి సిలార్ మాట్లాడు తూ కార్మికులకు ఏ ఒక్క సమస్యను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు పరిష్కరిం చకుండా కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి అన్నారు ధరలు చూస్తే ఆకాశంలో ఉన్నాయని జీవితాలేమో పాతా ళంలో ఉన్నాయన్నారు మరోవైపు అతని అంబానీ కార్పొరేట్ ఆస్తులు వందల రెట్లు పెరు గు తున్నాయన్నారు. కాబట్టి జనవరి 4వ తారీఖున విశాఖపట్నంలో జరిగే అఖిల భారత సిఐటియు మహాసభలు కార్పొరేట్ విధానాలకు ప్రత్యామ్నాయ విధానాలు రూ పొందించబోతున్నా యన్నారు. లేబర్ కోర్టు లు రద్దయ్యే వరకు పోరాటం ఉన్నదన్నారు కార్మిక వర్గ విధానాలను అమలు చేయించ టానికి పాలకవర్గం పై ఒత్తిడి పెంచేందుకు కార్యచరణ రూపొందించనున్నది అన్నారు ముఖ్యంగా ఈ మహాసభలకు ఆంధ్రప్రదేశ్ వేదికగా మారటం రాష్ట్ర కార్మిక వర్గానికి గ ర్వకారణం అన్నారు ఈ కార్యక్రమంలో అ ధ్యక్షులుగా సిఐటియు అఖిలభారత అధ్య క్షురాలు కె హేమలత ప్రధాన ఉపన్యాసకు లుగా సిఐటియు ఆల్ ఇండియా ప్రధాన కా ర్యదర్శి కామ్రేడ్ తపన్ సేన్, సిఐటియు ఆ ల్ ఇండియా కార్యదర్శి యాలమరం. కరీం, సిఐటియు అఖిల భారత మాజీ ఉపాధ్య క్షులు ఎం.ఏ. గఫూర్, సిఐటియు అఖిలభా రత కోశాధికారి ఎం. సాయిబాబా, సిఐటి యు అఖిల భారత కార్యదర్శి సిహెచ్ నర సింహరావు ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ఏవి నా గేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగింస్తే న్నారు. కాబట్టి ఈ కార్యక్రమంలో అన్ని రా ష్ట్రాల నుంచి ప్రధాన నాయకులు పాల్గొంటా రు అని కార్మికులు కర్షకులు రైతులు ఎక్కు వ సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్య క్రమంలో విద్యుత్ రంగం కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్య క్షులు జల్లెడ రాజ శేఖర్,వ్యవసాయ కార్మిక సంఘనాయకులు సాతులూరి లూథర్,సిఐటియు నాయకులు సాధులూరి బాబు,టి.ప్రతాప్ రెడ్డి,ఆయా ప్రాంత భవన, ఆటో డ్రైవర్, వీధి విక్రయ దారులు, తదితరులు పాల్గొన్నారు

# క్రిస్మస్ తో కళకళలాడిన కంకణాలపల్లె



**త్రిపురాంతకం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** సమాజపు ప్రభావితుడు, యువ చైతన్యపు ప్రేరణకారుడు, యువ రచయిత కొమ్ము దానయ్య స్వగ్రామమైన కంకణాలపల్లి గ్రామంలో క్రీస్తు పుట్టిన రోజుగా జరుపుకునే క్రిస్మస్ సందడితో ప్రతి ఒక్కరిలోఆనందం నెలకొందిందని ఈ ఆనందాల వేడుకను వివరించసాగాడు. ముందస్తుగానే తెల్లవారుజామున రాత్రి కాల సమయంలో ప్రార్థన కూడికలలో దేవునిని ఆరాధిస్తూ ఆయన దీవెనలు గ్రామస్తులపై ఉండాలని భావిస్తూ స్వీట్స్, బిస్కెట్లు టీలను ప్రతిరోజు కుటుంబాలు బాధ్యత తీసుకొని ఇస్తూ నిస్వార్థంతో మంచితత్వంతో, సంతోషంతో కూడిన ఆనందాల ఆప్యాయతలకు దగ్గరై ప్రేమ పూర్వక తత్వాన్ని అలవర్చుకున్నారని చెప్పవచ్చు. రకరకాల పిండి వంటల రుచులను ఆస్వాదిస్తూ ఒకరికొకరు ఇచ్చుపుచ్చుకునే ధోరణితో స్నేహ శైలి భావనతో మెలగసాగారు. కుటుంబం బందు మిత్రుల అభిమానా లతో ఊరంతా అలుముకుంది. అందరి కొత్త బట్టలతో కొత్త ఉత్సాహాన్ని, సరికొత్త వాతావరణాన్ని నింపినట్టయ్యింది. మందిరం కొత్త అలంకరణ తో అందాల వేదికగా ముస్తాబయింది. ఆర్కెస్ట్రాలతో కనువిందు అయినా వినసంపైన పాటలతో గ్రామ ప్రజలంతా నూతన వరవడిని తీసుకొచ్చారు. పాస్టర్ల ప్రసంగాలతో క్రిస్మస్ సందేశాన్ని ప్రస్తావించారు. యువత ఆసక్తి, ఇష్టంతో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణలో యువకుల ఆనందోత్సాహాలు ఆకాశానంటాయని చెప్పవచ్చు. యువ రచయిత గ్రామంలో క్రిస్మస్ సంబరం అంబరం దాటిందని చెబుతున్న తరుణంలో యువ రచయిత రాత్రికాల సమయంలో మరింత పండుగకు కళను తెచ్చే విధంగా యువకుల సమక్షంలో తను నిర్వహించిన సభలో మాట్లాడిన విధానాన్ని వివరించసాగాడు. ఏసుక్రీస్తు తన జీవితంలో ప్రేమ, కరుణ జాలి ,దయ, సహాయం, మంచితనం, నిస్వార్థం సహనం, శాంతి ,నిర్మలత్వం, తగ్గింపు గుణం, వంటివి చూస్తామని అలాగే నీవలె పొరుగు వారిని, శత్రువుని సైతం ప్రేమించండి అంటూ ఎంతో గొప్ప జీవితాన్ని పొందే హితబోధలు చేశాడని చివరికి ఎన్నో అద్భుత ,గొప్ప, విశేష కార్యాలను చేసి లోక రక్షకుడిగా అవతరించాడని అందరికీ ఆమోదయోగ్యమైన, ఆచరించదగినదైన,మాదిరి కరమైన ,జీవితాన్ని అందించాడని నేడు ఆయన అడుగుజాడలో నడుచుకుంటే కులమత బేధాలు ఉండవు, హింస ,దౌర్జన్యం, ఆక్రమణ అవినీతి, వంటివి అసలు రానే రావు. చెడు ,అసత్యం ,కల్మషం ద్వేషం, ఈర్ష్య దరిచేరనే చేరవు లోకమంతా సమతా మమతలతో, ప్రేమానురాగాలతో, సమభావనతో విలువైన సమాజ ఉన్నతి మానవత్వాభివృద్ధి అపుడే సిద్ధిస్తుందని ఆయన లోకానికి వెలుగై యున్న ప్రకారం నేడు మనం కూడా ఏసుక్రీస్తులా మన కోసం మనలాంటి వారి కోసం మనం ఉండాలని ఏసుక్రీస్తు జీవితపు మాదిరి కరమైన విశేషాలను క్రిస్మస్ పండుగలో ప్రేరణాత్మకంగా సమాజపు ప్రభావితుడు యువ రచయిత , కొమ్ము దానయ్య తెలిపాడు. చివరిగా క్రిస్మస్ పండుగలో గ్రామస్తులు పెద్దలు యువకులు, పిల్లలు ఇలా అందరూ ఐకమత్యంతో కలగలిసిన కంకణాలపల్లె గ్రామం అంతా ఆనందాల వేడుకయ్యి తారల మెరిసి కళకళలాడింది.

## యూరియా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



**యర్రగొండపాలెం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయ శాఖ కమిషనర్ , జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం, ఎర్రగొండపాలెం పట్టణంలో పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి కే నీరజ తనిఖీ చేశారు. ఈ తనిఖీలో యూరియా నిల్వలను పరిశీలించారు. ప్రతి ఎరువుల దుకాణంలో యూరియా లభ్యత వివరాలను తెలిపే విధంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. యూరియా గరిష్ట ధర రూ.266.5 రూపాయలకు మించి ఎవరైనా డీలర్లు అమ్మినట్లయితే రైతులు వ్యవసాయాధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవలసిందిగా కోరారు. ఎరువుల దుకానుదారులందరికీ యూరియా గరిష్ట ధర కంటే ఎక్కువ అమ్మిన లేదా కృత్రిమ కొరత సృష్టించినా వారిపైన చట్టపరమైన మరియు శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. మండలంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని అవసరమైన రైతులు రైతు సేవ కేంద్రాల ద్వారా పొందవచ్చునని తెలిపారు.

## “గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట”



**చిలకలూరిపేట డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** స్థానిక శాసనసభ్యులు మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు”గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట” కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు ఉదయం 6-30 గంటల నుంచి 8-00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి,26వ వార్డులో క్లస్టర్,యూనిట్, అధ్యక్ష, కార్యదర్సులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వార్డులో కావలసిన రోడ్లు,డ్రైన్లు నోట్ చేసుకొని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు.అనంతరం అన్నా కాంటీన్ ను పార్టీ నాయకులు సందర్శించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మస్తాన్ వలి,మాజీ కాన్సిలర్ నజీరున్నిసా బేగం,వార్డ్ అధ్యక్షులు రాఘవులు, అన్నపురెడ్డి లక్ష్మి,శివయ్య, అజీజ్,అహమద్ నారాయణ, బాజీ,వెంకటేశ్వర్లు మాస్టారు, బద్రి,బ్రూస్లీ,8వ క్లస్టర్ ఇంచార్జి ముల్లా కరీముల్లా,9వ కో-క్లస్టర్ సయ్యద్ వహాబ్,పట్టణ కమిటీ కార్యదర్శి ముస్తఫా, అజహారుద్దీన్,కరీముల్లా, బాలాజీ,శ్రీకాంత్,అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు

## సీఎం.ఆర్.ఎఫ్ సాయం.. ప్రజారోగ్యానికి వరం : ప్రత్తిపాటి

కూటమిప్రభుత్వంలో ప్రజలకు అనారోగ్య సమస్యల బాధలుండవు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.




**చిలకలూరిపేట డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) సాయం.. తమ ఆరోగ్య రక్షణకు ప్రజలకు ప్రభుత్వం అందించిన గొప్ప వరమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ నగదు చెక్కులు పంపిణీ చేశారు. 32 మంది లబ్ధిదారులు..వారి కుటుంబ సభ్యులకు రూ.13.45 లక్షల విలువైన చెక్కుల్ని అందచేసిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. కూటమిప్రభుత్వంలో ప్రజలెవరూ అనారోగ్య సమస్యలతో బాధపడకూడదనే సదుద్దేశంతోనే, ముఖ్య మంత్రి చంద్రబాబు సీఎం.ఆర్.ఎఫ్ సాయం అందచేస్తున్నారన్నారు. అర్హులైన వారికి సకాలంలో ప్రభుత్వం నుంచి సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి ఆనం కళా కేంద్రంలో నిర్వహించిన "సంసద్ ఖేల్ మహోత్సవ్,




**రాజమహేంద్రవరం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** 2025" బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మరియు రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ గౌరవ శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి గారు 'వికసిత్ భారత్' దార్శనికతకు అనుగుణంగా, స్థానిక యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీయడం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడం, గ్రామీణ స్థాయి నుంచే బలమైన క్రీడా సంస్కృతిని నిర్మించడం అనే లక్ష్యాలతో భారత ప్రభుత్వం, పార్లమెంట్ సభ్యుల నేతృత్వంలో నిర్వహించిన ఈ సంసద్ ఖేల్ మహోత్సవ్లో బొడ్డు వెంకటరమణ చౌదరి గారు రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి గారితో కలిసి పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు సంసద్ ఖేల్ మహోత్సవ్ ప్రాముఖ్యతపై వర్చువల్‌గా తమ సందేశాన్ని అందించి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఎమ్మెల్యే శ్రీ ముప్పిడి వెంకటేశ్వరరావు గారు, తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంట్ కమిటీలో సమర్ధులకు పదవులు

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం సిటీ డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** సమర్ధులకు రాజమండ్రి పార్లమెంట్ కమిటీలో పదవులు దక్కాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. రాజమండ్రి పార్లమెంట్ కమిటిలో ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కాశీ నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శులు కొయ్యల రమణ, బుడ్డిగ వెంకట రమణి, అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, కార్యదర్శులుగా నియమితులైన జవ్వాది విజయలక్ష్మి, బంగారు నాగేశ్వరరావులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం నుంచి పార్లమెంట్ కమిటీలో ఏడుగురికి స్థానం కల్పించడం శుభపరిణామం అని అన్నారు. పార్టీకి మంచి సేవ చేసే అవకాశం ఈ కమిటీ సభ్యులకు వచ్చిందని, వారిపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. నియోజకవర్గం పరిధిలో బూత్ లెవెల్ నుంచి అన్ని కమిటీలను వేయడం జరిగిందన్నారు. సీనియర్, యువత, మహిళలకు స్థానం కల్పించడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగతంగా చాలా బలమైన పార్టీ అని అన్నారు. అధినాయకత్వం సమర్ధులను గుర్తించి పదవులు ఇవ్వడం జరుగుతోందన్నారు. ఈ పదవుల్లో తప్పని సరిగా సామాజిక న్యాయం పాటించడం జరుగుతోందని అన్నారు. పార్లమెంట్ కమిటీలో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలోని సభ్యులకు స్థానం కల్పించినందుకు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ లకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మనందరి రక్షణ కోసం యేసుక్రీస్తు ఈ లోకంలోకి వచ్చారు

- క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- నగరంలోని పలు చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరై




**రాజమహేంద్రవరం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** యేసుక్రీస్తు మనందరినీ రక్షించడానికి ఈ లోకంలోకి వచ్చారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హితవుపలికారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని సుబ్బారావునగర్, చర్చిపేట, ఏవీ అప్పారావునగర్, లాలా చెరువు, అన్నపూర్ణమ్మపేట, బుచ్చియ్యనరగ్ తదితర ప్రాంతాల్లోని చర్చుల్లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు మనందరినీ రక్షించడానికి ఈ లోకంలోకి వచ్చారని... ఆయన మనకు చూపిన దయ, ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుకుందామన్నారు. ఈ పవిత్రమైన సమయంలో, మనం ఒకరికొకరం సహాయం చేసుకుంటూ, ప్రేమను పంచుకుందామని పిలుపునిచ్చారు. క్రిస్మస్ అంటే కేవలం ఒక పండుగ మాత్రమే కాదు... అది ప్రేమ, శాంతి మరియు ఆశలకు ప్రతీక అని అన్నారు. ఈ రోజు, మనం యేసుక్రీస్తు జననాన్ని జరుపుకుంటామని... ఆయన మనకు శాంతిని, ప్రేమను, కరుణను చూపించారన్నారు. ద్కైవ జనులకు ఎలాంటి సమస్యలు ఉన్నా అండగా ఉండి పరిష్కరిస్తామన్నారు. మనందరి జీవితాల్లో శాంతి, సంతోషం మరియు సమృద్ధి ఉండాలని కోరుకుంటున్నానని, అందరికీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మరోసారి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు.

## ధైర్య సాహసాలతో దేశం కోసం, దర్మం కోసం జీవించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం సూచించిన బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర




**తూర్పుగోదావరి జిల్లా డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈరోజు తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర గారి ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్ లో ఉన్న శ్రీ చైతన్య కాలేజ్ నందు వీర బాల దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి విద్యార్థులకు జిల్లా అధ్యక్షులు.ధైర్య సాహశాలతో దేశం కోసం, దర్మం కోసం జీవించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ మద్దిపాటి రజిని , కో కన్వీనర్ చీరల సీతారాముడు అధికారుల లక్ష్మి, వెంకట్, సుబ్బలక్ష్మి, మీనాక్షి ,ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కార్యాలయంలో వాడుకలో లేని వస్తువులు వేలం పాట



**రాజమహేంద్రవరం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** తూర్పు గోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో వాడుకలో లేని, పనికిరాని సామాన్లను డిసెంబర్ 27న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం వేయనున్నారు. జిల్లా ఎస్పీ కిషోర్ ఆదేశాల మేరకు ఈ వేలం జరుగుతుంది. ప్రతి పాటదారుడు పాట ప్రారంభించకముందే రూ. 1,000/-నగదు డిపాజిట్ చేయాలి. పాడైపోయిన కంప్యూటర్లు, ఫ్యాన్లు, స్కానర్లు, జిరాక్స్ మిషన్లు, యూపీఎస్లు, టార్చిలైట్లు, ఫాక్స్ మిషన్లు, ఇనుప కుర్చీలను వేలం వేస్తున్నట్లు తెలిపారు.

# వర్గ దోపిడీ ఉన్నంత కాలం కమ్యూనిస్టులు వుంటారు

రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడికోవాలి

సిపిఐ ప్రస్తావన లేనిదే భారత దేశ చరిత్ర లేదు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు

కాకినాడ జిల్లా లో సీపీఐ వందేళ్ళ పండుగ సంబరాలు

సామర్లకోట ప్రదర్శన-బహిరంగ సభ





**సామర్లకోట, డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** రాజ్యాంగాన్ని దేశాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి లౌకిక, ప్రజాస్వామ్య పార్టీలు, శక్తులను బలోపేతం చేయవలసిన అవసరం ఉందని మధు అన్నారు. సీపీఐ శత దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా సామర్లకోట లో శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక మెహర్ కాపెక్స్ సెంటర్ నుంచి ప్రజా ప్రదర్శన ప్రారంభమై మెయిన్ రోడ్డు మీదుగా సీపీఐ కార్యాలయం కు చేరుకున్నారు ముందుగా అక్కడ సీపీఐ పతకాన్ని పార్టీ సీనియర్ నాయకులు చెరుకూరి సుబ్బారావు మాస్టర్ ఎగరవేశారు పార్టీ కార్యాలయం పున నిర్మాణ ఫలకాన్ని తాటిపాక మధు ప్రారంభించారు అనంతరం జరిగిన బహిరంగ సభకు పట్టణ కార్యదర్శి పి సత్యనారాయణ అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా హాజరైన మధు మాట్లాడుతూ భారతదేశం ప్రస్తుతం సంక్షోభంలో ఉందిని అనేక క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటుందిని కేంద్రంలో మతతత్వ శక్తులు అధికారాన్ని హస్తగతం చేసుకున్నాయిని మధు విమర్శించారు ఆ శక్తులు తమ చేతుల్లో ఉన్న రాజకీయ శక్తిని, ప్రభుత్వ అధికారాన్ని ఉపయోగించి అంబేద్కర్ సహా మహానీయులు అందించిన రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తున్నాయిని మధు అన్నారు రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు, రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన లౌకిక, ప్రజాస్వామ్య, సంక్షేమ దేశాన్ని మతతత్వ, ఫాసిస్టు శక్తులు దేశాన్ని మతరాజ్యంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాయిని అందులో భాగంగానే దేశాన్ని, దేశ చరిత్రను మార్చేందుకు రాజ్యాంగం నుంచి సెక్యులరిజం పదాన్ని తొలగించడమే లక్షంగా పెట్టుకున్నాయని మధు ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఏర్పడిన లౌకిక, ప్రజాస్వామ్య, ఫెడరల్ వ్యవస్థలు మతతత్వ ఫ్యాసిస్టుల శక్తుల దాడికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడి ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులపై ఉందన్నారు. కుల, మత రహిత సోషలిస్టు సమాజ నిర్మాణం కమ్యూనిస్టుల లక్ష్యమని, ఆ లక్ష్యం కోసం, మెరుగైన భారతదేశం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాడుతామని ఉద్ఘాటించారు విప్లవానికి నిలయం మన కార్యాలయాలు అని సామర్లకోట సీపీఐ పార్టీ కార్యాలయం విప్లవ పోరాట కార్యక్రమాలకు, విప్లవోద్యమ సాహిత్యానికి నిలయమని, ఇక్కడికి వచ్చిన కమ్యూనిస్టు శ్రేణులు పోరాట స్ఫూర్తితో ముందుకు వెళతారని మధు అన్నారు. ఈ కార్యాలయం రాజకీయ పాఠశాలగా ఉపయోగపడాలని కమ్యూనిస్టులు అంటే ఒక జీవన విధానం అని, మానవతావాదులని, ఒక సిద్ధాంతం, ఒక సంస్కృతి అని ఆయన పేర్కొన్నారు. వర్గ దోపిడీ కొనసాగినంత కాలం కమ్యూనిస్టులు ఉంటారని మధు అన్నారు ప్రపంచ వ్యాపంగా నేడు తీవ్ర సంక్షోభంతో పాటు యుద్ధ వాతావరణం నెలకొందన్నారు. అమెరికా అధ్యక్షులుగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత యుద్ధ ప్రమాదాలు మరింత తీవ్రతరమయ్యాయని తెలిపారు. ఫలితంగా నిరుద్యోగం పెరిగి ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతుండగా, మరోవైపు కార్మికులు, యువత తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడీ కొనసాగుతోందన్నారు. ఆ క్రమంలో ప్రపంచంలో పలు దేశాల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి వస్తుండగా, భారతదేశానికి ఉత్తరాన ఉన్న నేపాల్, దక్షిణాన ఉన్న శ్రీలంకలో కమ్యూనిస్టులు సానుభూతి పరులు అధికారం లోకి వచ్చారని మధు గుర్తు చేశారు సీపీఐ వందేళ్ళ పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకు వేలాడతామని మధు పిలుపు నిచ్చారు ఇంకా ఈ సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పప్పు ఆదినారాయణ, శాఖ రామకృష్ణ, అన్నవరం, బొబ్బిలిశ్రీను, పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి సుబ్బారావు, కట్ట సత్యనారాయణ, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై బాబు ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు నాని స్టాలిన్, మునిసిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నంద కిషోర్, బొత్స శ్రీనివాస, లక్ష్మి నారాయన, రైల్వే హమాలీ వెంకటేశ్వరావు, జట్ల రామకృష్ణ, సెక్యూరిటీ మధు అనిల్, మహిళా సమాఖ్య అరుణ కేశవరపు అప్పలరాజు ప్రజానాట్య మండలి మడగల రమణ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు సభ అనంతరం పార్టీ సీనియర్ నాయకులు కు సన్మానం చేసారు.

# గౌ. శ్రీ మాన్ నారా చంద్రబాబు నాయుడు వారికి ముఖ్యమంత్రి వర్యులు , ఆంధ్రప్రదేశ్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వారికి జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కొరకు " మేడా శ్రీనివాస్ " భహిరంగ "లేఖ"

**రాజమహేంద్రవరం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):**

ఆర్యా ! ప్రజా స్వామ్యానికి నాల్గవ స్తంభం మీడియా వ్యవస్థ అని చెప్పుకోవటానికి మాత్రమే పరిస్థితులు వుంటున్నాయి . జర్నలిస్ట్ ల జీవితాలు రోజు రోజుకు ధీన పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి . పెరిగిన ధరల తోను , బిడ్డల విద్యా అవసరాల తోను , ఆరోగ్య సమస్యల తోను ప్రతి జర్నలిస్ట్ కుటుంబాలు నిత్యం అర్ధనాదాల తోనే దిన చర్య ప్రారంభం అవుతుంది . చట్టంలో ఎక్కడ చిన్న పత్రికలు, పెద్ద పత్రికలు అనే వ్యత్యాసం , నిబంధనలు లేక పోయినప్పటికి నేడు ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ అక్రీడేషన్స్ మంజూరుకు ఎంపానల్మెంట్ తప్పనిసరి అంటు ఎన్నడు లేని విధంగా అడ్డంకులు సృష్టిస్తున్నారు . జర్నలిస్ట్ లను తీవ్రమైన మానసిక క్షోభకు గురించేస్తున్నారు . జర్నలిస్ట్ లు నేడు జర్నలిజాన్ని ఒక లాభదాయక వృత్తిగా కాకుండా సామాజిక బాధ్యతగా మాత్రమే కొనసాగిస్తున్నారు . ఏ విధమైన ఆర్ధిక లాభదాయక వృత్తి కాదు అని తమరు గుర్తించగలరు . పత్రికలు నిర్వహించటానికి గతంలో ప్రింటింగ్ మిషనరికి , ప్రభుత్వ ఋణాలు , రాయితీలు ఇచ్చి గత ప్రభుత్వాలు ప్రోత్సహించేవి . ప్రభుత్వమే ఒక సొసైటీని ఏర్పరచి న్యూస్ ప్రింట్ ను నామ మాత్రపు అతి తక్కువ ధరకు ఇచ్చి పాత్రికేయ వ్యవస్థకు ఆ నాటి ప్రభుత్వాలు అండగా నిలిచి మీడియా రంగాన్ని ప్రోత్సహించేవి . ప్రస్తుత ప్రభుత్వాల నుండి ఏ విధమైన ప్రోత్సహకాలు లేక పోయినా సామజిక భాధ్యతతో జర్నలిస్తులు మీడియా వ్యవస్థను బారంగా ముందుకు నడిపిస్తున్నారు . సమాచార శాఖ మీడియా అవస్థలను , జర్నలిస్టుల బాధలను , వారి కుటుంబ సభ్యుల వ్యతలను ఆలోచించకుండా కొంతమందికి మేలు చేయటం కోసం జర్నలిస్టుల జీవితాలకు నష్టం చేస్తున్నారు. సమాచార శాఖల్లో కొంతమంది ఉన్నత అధికారుల సొంత ప్రయోజనాల కోసం వారి సొంత మనుషుల కోసం నిబంధనలకు విరుద్ధంగా అధికార దుర్వినియోగనికి పాల్పడుతు రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నారు . సమాచార హక్కు ను , రాజ్యాంగ ఆర్టికల్ 19(1)(%ూ%) స్వేచ్చను పూర్తిగా హరిస్తున్నారు . జర్నలిస్తుల హక్కులకు తీవ్రమైన నష్టం కలిగిస్తున్నారు . గ్రామీణ ప్రాంతాల సమస్యలను అనేక ప్రజా సమస్యలను , అవసరాలను , మరుగున పడిపోయిన కొన్ని అంతర్గత నేరాలను బాహ్య ప్రపంచానికి తెలియచేస్తున్నది సామాన్య పత్రికలే నన్నారు . అంకిత బావంతో జర్నలిజం వృత్తిని కొనసాగించే కొంతమంది జర్నలిస్ట్ లు దాడులకు గురవుతున్నారు . కొన్ని ఘటనల్లో ప్రాణాలు సైతం కోల్పోతున్నారు . గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వారు గ్రహించగలరని కోరుచున్నాము . జర్నలిస్ట్ లు వారి కుటుంబాల జీవన ప్రమాణాల కోసం వారి భద్రత కోసం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు గురుతర బాధ్యతతో మా న్యాయమైన దిగువ సమస్యలకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాము.

**మా విజ్ఞాపనలు**

(1) ఎంపానల్మెంట్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి వ్యత్యాసం లేని పాలనా విధానాన్ని ప్రోత్సహించాలి .

(2) మీడియా రంగాన్ని ప్రోత్సహించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీడియా నిర్వాహణకు వడ్డీ లేని ప్రభుత్వ ఋణాలను , అతి తక్కువ నామ మాత్రపు ధరకు న్యూస్ ప్రింట్ ను సరఫరా చేయాలి .

(3) అర్హత గల జర్నలిస్ట్ లు అందరికి కఠిన మైన నిబంధనలు లేని విధంగా అక్రీడేషన్ కార్డులు మంజూరు చేయగలరు .

(4) అర్హత గల వారిని మాత్రమే స్థానిక అక్రీడేషన్ కమిటీల్లో నియమించే విధంగా నిబంధనలను అమలు చేయాలి .

(5) మీడియా రంగాన్ని ప్రోత్సహించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 200 కోట్లు నిధులుతో అధికారికంగా మీడియా సొసైటీని ఏర్పాటు చేయాలి .

(6)ప్రైవేట్ - కార్పొరేట్ విద్యా సంస్థల్లో తప్పనిసరిగా 50% ఫీజు రాయితీ అమలు జరిగే విధంగా కఠినమైన ఆదేశాలు జారి చేయాలి .

(7) ప్రైవేట్ - కార్పొరేట్ ఆసుపత్రుల్లో జర్నలిస్ట్ లు, వారి కుటుంబ సభ్యుల వైద్య అవసరాల కోసం 20 లక్షల వరకు ఉచిత భీమా సౌకర్యం అత్యవసరంగా అమలు కాబడే విధంగా ఖచ్చితమైన ఆదేశాలు జారి చేయాలి .

(8) జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు భనాయించే అధికారులపై 3 నెలల వ్యవదిలోనే విచారణ ప్రక్రియ ముగించే విధంగా శాఖా పరమైన చర్యలు చేపట్టగల బలమైన వ్యవస్థను నియమించాలి. మా న్యాయమైన విజ్ఞాపనలను గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు వారు నిశితంగా పరిశీలించి కాలయాపన లేని విధంగా తగు ఆదేశాలను జారి చేయగలరని ఆశిస్తున్నాము . మా విజ్ఞాపనలు అమలు చేయుటకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి తక్షణమే ఒక అధికారిక కమిటీని నియమించగలరని కోరుచున్నాము

## అటల్ బిహారీ వాజ్ పేయ్ గారి 101వ జయంతి సందర్భంగా నిర్వహించిన సుపరిపాలన దినోత్సవం






**గుంటూరు జిల్లా డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** వెంకటాయపాలెంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన అటల్ బిహారీ వాజ్ పేయ్ గారి 101వ జయంతి సందర్భంగా నిర్వహించిన సుపరిపాలన దినోత్సవం బహిరంగ సభలో గౌరవ అతిథి, కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రి శ్రీ శివ రాజ్ సింగ్ చౌహాన్ గారు, కేంద్ర సహాయ మంత్రులు శ్రీ భూపతిరాజు శ్రీనివాస్ వర్మ గారు, శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్ గారు, సహచర మంత్రులు శ్రీ పి నారాయణ గారు, సత్యకుమార్ యాదవ్ గారు, అలాగే ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి శ్రీ కందుల దుర్గేష్ గారు.లి

## జేగురుపాడు గ్రామంలో వంగవీటి మోహన్ రంగా వర్ధంతి

ఘననివాళులు అర్పించిన స్టాలిన్

పేదవాడి గుండె చప్పుడు, ప్రజా నాయకుడు

స్వర్గీయ వంగవీటి మోహన రంగా వర్ధంతి



**రాజమహేంద్రవరం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ ఇవే మా ఘన నివాళులు అని కడియం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ శ్రీ స్టాలిన్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో వేపచెట్టు సెంటరు వద్ద ఉన్నటువంటి స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఆకుల సుధాకర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నాగిరెడ్డి వీర శివాజీ, పుట్టా బుజ్జి, బళ్ల అన్నవరం ,మోటుక మునియ్య , శాకా కిరణ్, మారిశెట్టి నాగన్న, బుడ్డిగ లక్ష్మణరావు, కారింకి గోవిందు,అంగర రాజు,నాగిరెడ్డి మోహన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు తెలుపుతాం ప్రతిపక్షాల విమర్శలకు దీటైన సమాధానం ఇస్తాం

డాక్టర్ గ్లోరి యానెట్

జిల్లా అధికార ప్రతినిధి తెలుగుదేశం పార్టీ




**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి బాపట్ల జిల్లా కమిటీలో స్థానము కల్పించినందుకు ఈరోజు శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మని కలసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ తెలుగుదేశ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని తెలిపారు సరైన సమయంలో సముచిత స్థానం కల్పించబడుతుందని అన్నారు మీకు ఈ పదవితో మీ బాధ్యత మరింత పెరిగిందని మీరు మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి రావటం మీరు పార్టీ కోసం చేసిన కృషి కష్టంకి ఫలితమని భవిష్యత్తులో పార్టీ కోసం పని చేస్తూ మరెన్నో మంచి పదవులు అలంకరించాలని డాక్టర్ గ్లోరీ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ గ్లోరీ మాట్లాడుతూ సామాన్య మహిళనైన నన్ను ఆదరించి అభిమానించి ఈ జిల్లా స్థాయి పదవి కి ఎంపిక చేసిన శాసనసభ్యులు నరేంద్ర వర్మ కి ప్రత్యేక కృతజ్ఞతలు అదేవిధంగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా నియమించిన జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కి బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరిశ్రీనివాస రెడ్డి కి పెద్దలు ఆత్మీయులు లక్కం రాజు వెంకటపతి రాజు కి సీనియర్ నాయకులు కనుమూరి సాంబమూర్తి రాజు కి సహకరించిన కూటమి నాయకులకు తెలుగుదేశం పార్టీ పెద్దలకు నాయకులకు కార్యకర్తలకు అభిమానులు అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ పదవితో నాకు బాధ్యత పెరిగిందని తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడతానని బాపట్ల జిల్లాలో పార్టీ ప్రతిష్టతకు అహర్నిశలు శ్రమిస్తానని పార్టీలోని అన్ని క్యాడర్ నాయకులతో కలసి పనిచేస్తానని కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను జిల్లాలోని శాసనసభ్యులు వారితో మాట్లాడి సమస్యలు త్వరితగతిన పరిష్కరించుటకు కృషి చేస్తానని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను జిల్లా ప్రజలలోనికి తీసుకొని పోతూ ప్రతిపక్షాలు విమర్శలకు తీటైన సమాధానం ఇస్తామని ఈ సందర్భంగా తెలుపుతూ ఇప్పటివరకు నన్ను ఆదరించిన విధంగా ఇకనుంచి కూడా జిల్లా స్థాయి నాయకులు పెద్దలు కార్యకర్తలు అభిమానులు అందరూ నన్ను ఆదరించాలని అభిమానించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని హర్షం వ్యక్తపరిచారు

అఖండ భూమి

శనివారం 27-12-2025

## జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి వేడుకలు

**అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన కాపు నేత వంగవీటి మోహనరంగా....**

**మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు**



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గోకవరం రోడ్డులోని కాపు సామాజిక భవనంలో జగ్గంపేట కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాపు యువనేత జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు ముఖ్యఅతిథిగా హాజరై వంగవీటి వంగవీటి రంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం.లికాపు సంక్షేమ సంఘం ద్వారా పేదలకు అండగాఉంటాంఅనిఅభిమానుల గుండెల్లో రంగా చిరస్థాయిగా నిలిచిపోతారు. వారి ఆశయాలను ముందుకు తీసుకెళుతూ పేదలకు ఎప్పుడు అండగా ఉంటామన్నారు.పేదల కోసం రంగా తుదిశ్వాస వరకు పోరాడారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి , మండల యువత అధ్యక్షులు రాయి సాయి , కాపు సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు దవులూరి ఈశ్వరరావు , ఉపాధ్యక్షులు మారి శెట్టి రాధా, ప్రధాన కార్యదర్శి తోలేటిసూర్యనారాయణ,బండారు నాని , మొగలి రామలింగేశ్వరరావు , ఇళ్ళ బుద్దాజీ , తోట అనిల్ , మణికంఠ , బండారు సతీష్ , నూకరాజు తదితర కాపు నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,జ్యోతుల నవీన్లను కలిసిన చదరం చంటిబాబు



**కిర్లంపూడి, డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన చదరం చంటిబాబు శుక్రవారం జగ్గంపేట మండలం ఇర్రిపాకలో జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూను,కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు.చంటిబాబుని వారు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చంటిబాబు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని,నవీన్ సహకారంతో జిల్లాలో టిడిపిని మరింత పటిష్టపరిచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయకేతనం ఎగరవేయడానికి అహర్నిశలు పనిచేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,వీరవరం,కిర్లంపూడి సొసైటీ చైర్మన్లు తోట గాంధీ,కుర్ల చినబాబు,జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ మెంబర్ భూపాలపట్నం ప్రసాద్, జగపతినగరం సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు,సీనియర్ నాయకులు తూము కుమార్,చిల్లంగి యువ నాయకులు కాళ్ళ వెంకటేష్,కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథ్,జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొదిరెడ్ల సుబ్బారావు,నాయకులు ఆళ్ళ బాబులు,గొల్లపల్లి సూరిబాబు, దాడి గోవింద్,మళ్ళ రమేష్,యడ్ల మురళీ కృష్ణ,ఆళ్ళ దుర్గబాబు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి ఆశ్రమం పీఠాధిపతి జ్ఞానేశ్వరి మాతాజీ మృతి తీరని లోటు-పోల్నాటి భగవాన్



**ప్రత్తిపాడు, డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం శాంతి ఆశ్రమం పీఠాధిపతి పూజ్య శ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ(96) శుక్రవారం ఉదయం మృతి చెందడంతో ప్రత్తిపాడు మండల టిడిపి సోషల్ మీడియా అధ్యక్షుడు పోల్నాటి భగవాన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.శాంతి ఆశ్రమంలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యనభ్యసించిన పోల్నాటి భగవాన్,జ్ఞానేశ్వరి మాతాజీ నుండి క్రమశిక్షణతో మెలగడంతోపాటు పలు విషయాలు నేర్చుకోవడం జరిగిందని తెలిపారు.మాతాజీ ఇక లేరన్న వార్త నన్ను తీవ్రంగా కలిచివేసిందని భగవాన్ అన్నారు.వయసు పైబడటంతో అనారోగ్య సమస్యల వల్ల ఆమె మరణించినట్లు ఆశ్రమ వర్గాలు తెలిపాయి.దశాబ్దాలుగా ఆశ్రమంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ వేలాది మంది భక్తులకు మార్గదర్శిగా ఆమె నిలిచారు.మాతాజీ మరణ వార్తతో భక్తులు,పరిసర గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆశ్రమానికి పరిసర గ్రామాల ప్రజలు భారీగా చేరుకున్నారు..

## తెలుగుదేశం పార్టీకీ కార్యకర్తలే బలం: ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**నందికొట్కూరు డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలము అని నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయసూర్య అన్నారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. నందికొట్కూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులతో కలిసి నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను కార్యకర్తలకు సేవకుడినని, వారి సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీలోఇటీవల గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని, ముఖ్యంగా యువతకు అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. కార్యకర్తలే పార్టీకిఅధినేతలు అన్న భావనతోనే నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నామని వివరించారు. నాయకులు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా కార్యకర్తలతో నేరుగా మమేకమవుతూ పార్టీని మరింత బలోపేతం చేస్తున్నారని ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. ఈసమావేశంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**యర్రగొండపాలెం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ షేక్ మునఫ్,మేనకోడలికి వివాహ కార్యక్రమం పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పేదల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే.

**సిపిఐ మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు**



**కొయ్యూరు, అల్లూరు జిల్లా డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యలపై పేదల కోసం పోరాడేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమే నని భవిష్యత్ లో పార్టీనీ గ్రామ గ్రామాన పూర్వవైభవం తీసుకువచ్చేందుకు ఇప్పడి నుండీ ప్రజా సమస్యలపై పనిచేస్తామని మండల సీపీఐ పార్టీ ప్రకటించింది. అల్లూరి జిల్లా కొయ్యూరు మండల కేంద్రంలో శుక్రవారం మండల కార్యవర్గ సభ్యులు, సానుభూతి పరుల ఆధ్వర్యంలో శుక్రవారం సీపీఐ పార్టీ వంద సంవత్సరాల పూర్తి అయిన నేపథ్యంలో ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శి ఉల్లి సూరిబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలతో పాటు ఉపాధి హామీ పథకం పనుల, విద్యా, వైద్యం తదితర అత్యవసర వాటిపై ప్రజలకు చేరువ అయ్యేందుకు సీపీఐ పార్టీ తరపున పోరాటం సాగించి సాధించస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ నాయకులు బియ్యపు నానాజీ, సతీష్, కనకరాజు, గుమ్మా రాంబాబు, దేముడు, ధార మల్లేసు, నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు పట్టణం 24 వార్డులో మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**24వ వార్డు కౌన్సిలర్ చాంద్ భాషా ఆధ్వర్యంలో....**




**నందికొట్కూరు డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు లో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యఅతిథిగా వస్తున్నారు అని నందికొట్కూరు పట్టణం 24 వ వార్డు కౌన్సిలర్ చాంద్ భాష తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రూ.5 లక్షల ఎంపీ నిధులతో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ప్రజలకు మంచినీటి సరఫరా చెయ్యాలి అని ఒక మంచి ఉద్దేశంతో ప్రజలందరికీ మంచినీటిని సరఫరా చేయుటకు ఆమె చేసిన కృషిని మేము ఎన్నటికి మరువలేమని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికి కౌన్సిలర్ చాంద్ భాష స్వాగతం సుస్వాగతం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరడం జరిగింది.

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి. శబరిని ఘనంగా సన్మాన కార్యక్రమం..

**మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర నాయకులు ఆధ్వర్యంలో కృతజ్ఞతలు...**



**నందికొట్కూరు డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** భారత పార్లమెంటులో ఇటీవల వాల్మీకుల వెనుకబాటు తనం వారిని ఎస్ టీ లుగా పునరుద్ధరించాల్సిన ఆవశ్యకతను తెలియజేసి వారి స్థితి గతులపై స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్యం తరువాత వేసిన కమీషన్లు, 2017 లో అసెంబ్లీ లో తీర్మానం చేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి పంపిన ఇంతవరకు వారికి న్యాయం జరగలేదని, కనుక బోయ వాల్మీకుల విషయంలో వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఇతరులకు అన్యాయం జరగకుండా రిజర్వేషన్ పెంచి వాల్మీకులకు న్యాయం చేయాలని కోరటంతో పాటు ప్రయివేట్ మెంబర్ బిల్లు పెట్టటంతో రాష్ట్రంలోని 40 లక్షల మంది బోయ వాల్మీకులు హర్షం వ్యక్తం చేశారని, ఇదే పట్టుదలతో వాల్మీకుల %ు% పునరుద్ధరణ పార్లమెంటులో ఆమోదం పొందేలా చేస్తే మా గుండేల్లో పెట్టుకొని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని పూజిస్తామని, మీ వెంటనే నడుస్తామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కీ వాల్మీకులందరు మాటిస్తూ శుక్రవారం నంద్యాలకు చేరుకున్న ఎంపీ ఆఫీసులో మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు పులికొండన్న అధ్యక్షతన కలిసి ఘనంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని సత్కరించారు , ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు రాష్ట్ర ఉపాధ్యక్షులు, టి.జి.నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి జయరాం, కడప నేత ఆంజనేయులు, అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్ర, ఆర్.శ్రీనివాసులు శ్రీనివాసులు, నేతలు వెంకటేశ్వర్లు, నందికొట్కూరు నేతలు, రమణ, స్వాములు, విజయుడు, కుమార్, శ్రీను, రవి, శేఖర్, సాయి, నిఖిల్, మహిళా నేతలు భారతి, పుష్పలత, బాలమ్మ, కర్నూలు జిల్లా అధ్యక్షులు ఉగ్రనరసింహ, పాణ్యం అంజి, నరసింహ, పిన్నాపురం సత్యాలు, వాయిస్ నాగరాజు, రామకృష్ణ, సంజీవ, నగేష్, సుంకన్న, ఉప్పరిపేట శివ, బండిత్మకూర్ మండల వైస్ ప్రెసిడెంట్ రమణ, ఎల్లావత్తుల హుస్సేన్, సుధాకర్,లతోపాటు 80 మంది వాల్మీకి నేతలు పాల్గొని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని ఘనంగా సన్మానం చేశారు.

## బీచ్ రోడ్ లో పర్యాటకుల కోసం నిర్మించిన మరుగుదొడ్డి నిరుపయోగంగా ఉన్న వైనం నిద్రపోతున్న మున్సిపల్ అధికారులు




**యానం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** యానం బీచ్ రోడ్ లో జీసస్ స్టాట్యూ పక్కన పర్యాటకుల కోసం లక్షల రూపాయల ప్రజాధనంతో ప్రభుత్వం మరుగుదొడ్లను గతంలో నిర్మించడం జరిగినది.వీటి నిర్వహణను యానం మున్సిపల్ అధికారులు పర్యవేక్షిం చాల్సిఉంది అయితే సరైన నిర్వహణ లేక అధ్వాన్నంగా మారి మూతపడ్డాయని దీంతో పర్యాటకులు బహిరంగంగా మలవిసర్జన చేస్తున్నారని పలుమార్లు మున్సిపల్ మరియు ఉన్నతా ధికారులకు ఫిర్యాదు చేసినా నిద్రపోతున్నారని పలువురు ప్రజలు తెలిపారు.మరుగుదొడ్డి పాడైపోతే బాటసారులు మరియు ప్రజలు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయగా కొన్నినెలల క్రితం ప్రభుత్వం సుమారు లక్ష రూపాయల ప్రజాధనం తో ఆమరుగుదొడ్డిని రిపేరు చేయించి వాడుకలో పెట్టారని కానీ ఆమరుగుదొడ్డి ఎప్పుడూ కూడా తాళం వేసి ఉంటాదని తాళం వేసి ఉంచడం వెనక అంతర్యమేమిటని యానంలో పాలన యంత్రాంగము ఉన్నదా? నిద్రపోతున్నదా? అని పలువురు తెలిపారు. భారతదేశంలో ఏరాష్ట్రంలో లేనట్టుగా యానంలో ఉన్న ప్రభుత్వ అధికారుల పాలన ఈవిధంగా ఉంటాదా? మరుగుదొడ్డి పర్యాటకుల కోసం నిర్మించారా?లేక ఏదో పనిచేసి చేతులు దులువుకుందామని అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారా? యానం చూస్తే పేరుగొప్ప ఊరుదిబ్బ అని పర్యాటకులు తెలిపారు..ఇకనైనా సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన మరుగుదొడ్లను శుభ్రం చేసి మరుగుదొడ్లను తెరచి పర్యాటకులు వినియోగించుకునేలా వాటి నిర్వహణపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు పర్యాటకులు తెలిపారు.

## నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన తెర్నేకల్ గ్రామ ప్రజాప్రతినిధులు

**శాంతి భద్రతల పరిరక్షణకు గ్రామస్తుల సహకారం అవసరం: సీఐ**



**దేవనకొండ, డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను తెర్నేకల్ గ్రామ ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెర్నేకల్ గ్రామ సర్పంచ్ ఎం. అరుణ్ కుమార్, ఉప సర్పంచ్ సులోచన భర్త ఈరన్నతో పాటు గ్రామ పెద్దలు సీఐని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు, ప్రజల భద్రతకు సంబంధించిన అంశాలను వారు సీఐ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రామంలో శాంతి భద్రతలు పటిష్టంగా కొనసాగేందుకు పోలీస్ శాఖ సహకారం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. గ్రామస్తుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నూతన సీఐ మాట్లాడుతూ, పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. శాంతియుత వాతావరణం కొనసాగాలంటే ప్రజలు, ప్రజాప్రతినిధులు పోలీసులకు సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. చట్ట పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, నేర నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణలో పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన పోరాటంలో వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిపిఐ



**యర్రగొండపాలెం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక పూల సుబ్బయ్య విగ్రహం వద్ద ఘనంగా సీపీఐ పార్టీ జెండా ను సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925లో స్థాపితమైన భారత కమ్యూనిస్టు పార్టీ, బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించింది. అనంతరం భూసంస్కరణలు, కార్మిక చట్టాలు, ప్రజాస్వామ్య హక్కులు, లౌకికత్వ పరిరక్షణ కోసం నిరంతరం ఉద్యమించింది. ప్రజల పక్షాన నిలబడి త్యాగాలు చేసిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని అన్నారు. నేటి కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలతో దేశ సంపదను కొద్ది మంది చేతుల్లో కేంద్రీకరిస్తూ, కార్మిక హక్కులను కాలరాస్తోంది. ఉపాధి హామీ పథకం నిర్వీర్యం, ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతులకు గిట్టుబాటు ధరల లేమి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి చర్యలు ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రజా సమస్యలను విస్మరించి, సంక్షేమ హామీల అమలులో విఫలమవుతున్నాయని ఆరోపించింది. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో సరైన చర్యలు లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఈ శతజయంతి సందర్భంగా సీపీఐ మరింత బలంగా ప్రజల మధ్యకు వెళ్లి, ప్రజా ఉద్యమాలను ఉధృతం చేసి, సామాజిక న్యాయం, సమానత్వం, లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, నక్కా తిరుపతయ్య, వై వెంకట శివయ్య, పూర్ణకంటి తిరుమలయ్య,మొగిలి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## టెలిగ్రామ్, వాట్సాప్లలో వచ్చే టి ఏ ఎస్ కె పేరుతో జరిగే ఇన్వెస్ట్మెంట్ మోసాలతో జర భద్రం.

**సి ఐ లు శ్రీనివాస్,వెంకటరమణ అవగాహన.**



**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** రోజు రోజుకు పెచ్చుపెరిగిపోతున్న టెలిగ్రామ్ మరియు యూట్యూబ్ , వాట్సాప్ గ్రూపుల్లో, ఇంస్ట్రాగ్రామ్ లో ఫాలో లు, లైక్లు కొడితే డబ్బులు ఇస్తాం అంటూ సైబర్ నేరగాళ్లు ఆశ చూపించి మోసాలు చేస్తున్నారని అలాంటి వాటికోసం విధ్యార్థులు మోసపోకుండా మీ మొబైల్ నుంచి ఎటువంటి స్పందన లేకుండా జాగ్రత్త పడాలని పాడేరు సైబర్ క్రైమ్ సెల్ సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ వెంకటరమణ, కొయ్యూరు సి ఐ శ్రీనివాసరావు లు అవగాహన కల్పించారు. కొయ్యూరు మండలం రాజేంద్రపాలెంలో ఉన్న కేజీబీవీ కాలేజీలో , కాకరపాడు కాలేజీలలో శుక్రవారం విద్యార్థులకు సైబర్ నేరగాళ్లు, వాట్సాప్ నేరాల పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సి ఐ వెంకటరమణ మాట్లాడుతూ కొత్తగా వచ్చిన ఏ ఐ ఒన్(ఆర్టోపిషియల్ ఇంటెలిజెన్స్) పరిజ్ఞానం తో నేరగాళ్ళు సరికొత్త నేరాలకు తెరలేపారని తెలిపారు. ఇలా ప్రతిదీ వాట్సాప్ ద్వారా వచ్చే సైబర్ నేరగాళ్ళు పలు మోసపూరిత లింకులను విధ్యార్థులు ముందు జాగ్రత్త గా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కేజీనివి ,కాకరపాడు కాలేజిల ప్రిన్సిపాల్స్ మరియూ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పోరాట యోధుడు వంగవీటి మోహన్ రంగా



**ప్రత్తిపాడు డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ప్రజల గుండెల్లో నిలిచిన ప్రజా నేత పేదల పెన్నిధి వంగవీటి మోహన రంగా అని వంగవీటి మోహన రంగా యూత్ సభ్యులు అన్నారు. ఏలేశ్వరంలో వంగవీటి మోహన్ రంగా యూత్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో శుక్రవారం వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగా యూత్ సభ్యులు ఆధ్వర్యంలో వంగ వీటి రంగా విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇటీవల కాలంలో మరణించిన రిటైర్డ్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, తెలగ కాపు సంఘం అధ్యక్షులు ఉద్దగిరి సోమరాజు మాస్టారుకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. యూత్ మిత్రమండలి సభ్యులు మాట్లాడుతూ వంగవీటి రంగా అడుగుజాడల్లో నడవాలని రంగాను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో సిరిపుడ్స్ కృష్ణ, సఖిరెడ్డి వంశీ, గోళ్ల విజయ్ కుమార్, పలివెల వెంకటేష్, గంపా తేజ, కరణం నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి అమ్మ వార్ల ఊయల సేవ



**శ్రీశైలం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

## అల్లూరు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలం లోని అల్లూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము లో ముక్కోటి (వైకుంఠ) ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం ఈనెల 30వ తేదీ మంగళవారంఉదయం గం.5-00ల నుండి ఉత్తర ద్వార దర్శనంతో దక్షిణావృత శంఖు తీర్థ భక్తులకు ప్రత్యేకంగా అందించుకున్నట్లు ఆలయ చైర్మన్ పెనుమత్స రవి వర్మ తెలిపారు ఈ ఉత్తర ద్వార దర్శనంతో దక్షిణావృత శంఖు తీర్థానికి భక్తులకు బాపట్ల జిల్లాలోని కర్లపాలెం పిట్టలవాని పాలెం నిజాంపట్నం నగరం చెరుకుపల్లి మండలాల్లోని పరిసర గ్రామాల్లోని భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్ కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్వహణ అధికారి ఎం వి ఎస్ వర్మ తెలిపారు ఆయన వెంట ఆలయ ధర్మకర్తల మండలి తదితరులు ఉన్నారు

## నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న అనగాని శివప్రసాద్



**చెరుకుపల్లి, డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** సనాతన హిందూ ధర్మానికి ఆలయాలే గొప్ప ప్రతీకమని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. మండలంలోని కనగాల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ పృధ్వీశ్వర స్వామి వారి దేవస్థాన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్గా తుళ్లూరు సాంబయ్య ను, సభ్యులుగా పోతర్లంక గంగాధర్, గుర్రం వెంకటసుబ్బారావు, బచ్చు గోపాలకృష్ణయ్య ,ధూపం భ్రమరాంబ ,ఇట్లా తిరుపతమ్మ, తిరువూరు సదాశివ నారాయణరావు, దబ్బకూటి నాగలక్ష్మి, ఓలేటి హనుమంతరావు లచే ఆలయ అధికారి తులసీదాస్ ఆధ్వర్యంలో అనగాని శివప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ ఆలయాలు భక్తుల మనోభావాలకు అనుగుణంగా, ఆధ్యాత్మికతకు నిలయాలని అన్నారు. వాటిని భావితరాలకు మరింత ఉన్నతంగా అందించాల్సిన బాధ్యత ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రధాన లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దివి రాంబాబు, పూషడపు కుమారస్వామి, మల్లాది రామకృష్ణ, గుర్రం మురహరి ,సుబ్బరామయ్య, ఉయ్యూరు వెంకట శివ, రాము, ఆలయ ప్రధాన అర్చకులు చావలి జనతారావు, గుమస్తా సుధాకర్ ,స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ -ఎమ్మెల్యే సత్యప్రభ



**ప్రత్తిపాడు, డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కు నియోజకవర్గ నలుమూలల నుండి ప్రజలు పలు సమస్యలపై అర్జీలతో పెదశంకర్లపూడి కార్యాలయం విచ్చేసిన ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే ప్రజా సమస్యలను శ్రద్ధగా వింటూ చాలావరకు అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు ప్రభుత్వం ద్వారా కలిగే అసౌకర్యం తన దృష్టికి తీసుకువస్తే సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తానన్నారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించడం ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వెన్నా శివ,సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్,కార్యాలయం సిబ్బంది, కూటమి నాయకులు,శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మంప ఎస్ ఐ గా శ్రీనివాస్ భాధ్యతలు స్వీకరణ



**కొయ్యూరు, అల్లూరి జిల్లా డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం మంప పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ ఐ గా సిదరి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు నూతన ఎస్ ఐ శ్రీనివాస్ శుక్రవారం ఇక్కడ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాసరావు వద్ద హాజరైయ్యారు . అనంతరం తన భాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లా నుండీ అల్లూరి జిల్లా కు బదలి అయిన శ్రీనివాస్ ను కొయ్యూరు మండలం లో ఉన్న మంప స్టేషన్ కు జిల్లా ఎస్పీ బదిలీ చేయటం తో నూతన ఎస్ ఐ శ్రీనివాస్ ఇక్కడ నియమితులు అయ్యినట్టు తెలిపారు.

అఖండ భూమి

శనివారం 27-12-2025

## స్వర్గీయ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి జయంతి ఘన నివాళులు



**కాట్రేనికోన డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యారు గ్రామంలో భారతీయ జనతా పార్టీ. స్వర్గీయ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మట్టా శివకుమార్ జ్యోతి వెలిగించి నివాళులర్పించినారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గ్రంధి నానాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు మట్టా సూరిబాబు ముమ్మిడివరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల కోటి వెంకటరెడ్డి సలాది శ్రీనివాసరావు బొంతు కనకారావు శీలం కృష్ణ నంద్యాల నరసింహస్వామి మట్ట శ్యామ్ రెడ్డి రమణారావు మట్ట చైతన్య మనీస్వర్ మోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## రాచపల్లి గ్రామంలో ఇవాంజికల్ లూథరన్ చర్చ్ దగ్గర క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వైస్ ఎంపీపీ బంకు శ్రీను



**డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** ప్రతిపాడు మండలం రాచపల్లి గ్రామంలో జరిగిన క్రిస్మస్ వేడుకలు క్రైస్త ఇవాంజికల్ లూథరన్ చర్చ్ ,పాస్టర్ మరియు యూత్ సభ్యుల ఆహ్వానం మేరకు ,క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాడు మండల వైస్ ఎం పీ పీ ,ఏనుగు శ్రీనివాస్ ,బంకు శ్రీను మరియు గ్రామ సర్పంచ్ సారిపల్లి లోవ లక్ష్మి గంగరాజు మాజీ వైస్ సర్పంచ్ పెద్దిరెడ్డి నాని బాబు మండల వైయస్సార్సీపి వాణిజ్య విభాగ అధ్యక్షులు వమ్మి వెంకటరమణ ముత్యాల సత్యనారాయణ సుందర శివ పెట్టం మూర్తి మర్రి గోవిందు మరియు వైఎస్ఆర్ ,పార్టీ ,అభిమానులు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ డిసెంబర్ 26:** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా శ్రీశైల భ్రమరాంబామల్లికార్జునస్వామి భజనసేవా సమితి, నంద్యాల వారిచే భజన కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శివశంభో, ఈశ్వార: సర్వభూతానం, పరమేశ్వరా నీకు పరిహాసమా, కైలాసగిరివాస మొదలైన పలు భక్తీగీతాలు, అష్టకాలు మొదలైన వాటిని శ్రీనివాసరెడ్డి, చెంబిరెడ్డి, భూపాల్ రెడ్డి, బాలచంద్రుడు, లక్ష్మీదేవి, రవణమ్మ, రామలక్ష్మమ్మ తదితరులు ఆలాపిస్తున్నారు. కాగా శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## జె పి ఎల్ సీజన్ 6 విజేత చీమ ఏ లెవెల్స్ టీంకు బహుమతి ప్రధానం చేసి పదివేల రూపాయలు అందించిన జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు

### యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి మంచి గుర్తింపు పొందాలని అన్నారు.





**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 26:** అఖండ భూమి ప్రతినిధి శ్రీనివాస్: స్థానిక గుర్రంపాలెం రోడ్ లోని బాలాజీ రైస్ మిల్ ఎదురుగా ఉన్న గ్రౌండ్లో జగ్గంపేట ప్రీమియర్ లీగ్ (జె పి ఎల్) సీజన్ సిక్స్ క్రికెట్ పోటీలు వైభవంగా ముగిశాయి. ఈ పోటీలలో విజేతగా చీమ ఎలివేన్స్,రన్నర్ గా ఏజీకే చాలెంజర్స్, మూడో స్థానంలో కోటి కింగ్స్ నిలిచాయి. బెస్ట్ బ్యాట్స్ మన్: %+% చిన్న బెస్ట్ బౌలర్: సంజయ్ రాజా బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట మండలం టిడిపి అధ్యక్షులు జీనుమణి బాబు హాజరై విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.లిజె పి ఎల్ సీజన్ 6 విజేత చీమ ఎలివేన్స్ టీంకు బహుమతి ప్రధానం చేసి పదివేల రూపాయలు జీను మణి బాబు స్పాన్సర్ చేశారు.లిజె పి ఎల్ సీజన్ 6 రెండవ ఏ జీకే ఛాలెంజర్స్ టీంకు 8000 రూపాయలు దేవరపల్లి మూర్తి స్పాన్సర్ చేశారులిజె పి ఎల్ సీజన్ 6 మూడవ స్థానంలో నిలిచిన కోటి కింగ్స్ టీంకు బహుమతి ప్రధానం చేసి 7 రూపాయలు పాలచర్ల నాగేంద్ర చౌదరి స్పాన్సర్ చేశారు. విన్నర్స్ కప్పు ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ కేఎస్ రాజు అందించగా, రనర్స్ కప్పు ముక్క సింగరయ్య అందించారు. క్రీడాకారులకు భోజన వసతి గట్టి సాయిరాం గట్టి అయ్యప్ప సమకూర్చారు. టోర్నమెంట్ అంతటికీ బాల్స్ పీల మణికంఠ, ఫ్రూట్స్ లావేటి నాయుడు సమకూర్చారు. అనంతరం జీను మణిబాబు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు, క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడకుండా క్రీడలు లో రాణించాలని దీని ద్వారా శరీర దృఢత్వం స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు రావడం జరుగుతుందని మీకు క్రికెట్ స్టేడియం కూడా జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ద్వారా నిర్మించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయి సాయి, పిలా మహేష్, బండారు నాని, హరి గోపాల్, తోట అనిల్, లావేటి నాయుడు, పి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను ఘనంగా సత్కరించిన గండేపల్లి ఆర్యవైశ్య సేవా సంఘం



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 26:** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు జ్యోతుల నవీన్ రెండోసారి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన శుభ సందర్భంగా గండేపల్లి ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన జ్యోతుల నవీన్ కు మరోసారి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన శు భ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆర్యవైశ్యులను గుర్తించి ఎప్పటికప్పుడు మాకు మంచి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వర్రావు (కొండబాబు) మండవిల్లి వెంకన్న బాబు, జల్లూరి ప్రదీప్, వాకచర్ల నాగేశ్వరరావు, మాతంశెట్టి రాము, కటకం రాంబాబు, ఎక్కి శెట్టి అప్పారావు, సత్యవరపు సత్యనారాయణ, మామిడిపాక వెంకటరత్నం, సత్య వరపు ప్రసాద్, వాకచర్ల గోపి,కటకం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 26:** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి, నిత్యం ప్రజల సమస్యల స్వీకరణ కొనసాగించడమే కాకుండా, ప్రజల విజ్ఞప్తులు, ఫిర్యాదులు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి వారం గ్రీవెన్స్ డే'గా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నమోదు చేసి, దాని పరిష్కారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటూ, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్వర్ణాంధ్ర టీం సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్యప్రభ రాజా ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాల గోల్లు వరలక్ష్మి



**రౌతులపూడి (అఖండభూమి న్యూస్ డిసెంబర్ 26):** గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి వరపుల సత్య ప్రభ రాజా ఆశీస్సులతో ఇటీవల జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షురాలిగా నియమితులైన రౌతులపూడి మండలం ఎస్. పైడిపాల గ్రామానికి చెందిన గొల్లు వరలక్ష్మి పెద శంకర్లపూడి టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే సత్య ప్రభ ని మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో పార్టీ లో స్థానం కల్పించి బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మెల్యే కి వరలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ వరలక్ష్మి కి అభినందనలు తెలియజేస్తూ పార్టీ అభివృద్ధి, మహిళల ప్రగతి కోసం మరింత చురుకుగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు.

# అసభ్య పోస్టులపై హైకోర్టును ఆశ్రయిస్తా: అను యాదవ్







**రాజమహేంద్రవరం డిసెంబర్ 26 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి వైసీపీ నాయకురాలు అను యాదవ్ తనపై సోషల్ మీడియాలో అసభ్యంగా పోస్ట్ చేసినందుకు హైకోర్టును ఆశ్రయించి పరువు నష్టం దావా వేస్తానని తెలిపారు. శుక్రవారం రాజమండ్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, టీడీపీ నాయకులు తనపై ఉద్దేశ్యపూర్వకంగా కేసులు బనాయిస్తున్నారని, తన ఎదుగుదలను తట్టుకోలేక తనను రచ్చ కీడుస్తున్నారని, ఆవేదన వ్యక్తపరుస్తున్నారు, పర్సనల్ లైవ్ జోలికి వెళ్ళితే పర్యావసనం వేరేగా ఉంటుంది

**–ఆదిరెడ్డి... దమ్ముంటే ధైర్యంగా వచ్చి మాట్లాడు...**

**–మహిళామణులతో మాట్లాడించడం, నీ స్థాయికి తగదు,**

**– ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసక్కు చురకలు వేసిన మహిళా నాయకురాలు అను యాదవ్..**

**–పోలీసుల వ్యవహారశైలి హేయం...**

తెలుగు మహిళలకు కొంతవరకు పర్సనల్ లైఫ్ ఉంటుందని, అలాగే రాజకీయ జీవితం అనేది కూడా ఉంటుంది పర్సనల్ లైఫ్ ని తీసుకొచ్చి రాజకీయ జీవితంలో ముడిపెట్టి ట్రోల్ చేయడం ఎంతవరకు సమంజసం అన్నది మీ విజ్ఞతకే వదిలేస్తున్నానని, అలాగే పర్సనల్ లైఫ్ నీ రాజకీయ జీవితానికి ముడి పెడితే దానికి జరిగే పర్యావసరాలు కూడా విపరీతంగా ఉంటాయని, ఎవరైతే ట్రోల్ చేస్తున్నారో వారు అనుభవించడానికి సిద్ధంగా ఉండాలని రాష్ట్ర బీసీ అధ్యక్షురాలు అను యాదవ్ హెచ్చరించారు. మహిళామణులతో ప్రెస్మీటపెట్టి పర్సనల్ విషయాలపై జోక్యం చేసుకునేలా వారిని ప్రేరేపించడం సరికాదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కు రాష్ట్ర అను యాదవ్ చురకలు వేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. దాదాపు రెండు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన నాపై మీ పార్టీ వ్యక్తులతో నేను లేని సమయంలో అనుకోకుండా జరిగిన రగడకు నేడు బాధ్యురాలిని కాదన్నారు. వివరాల్లోకి వెళ్ళితే నేను షిర్డీ వెళ్ళిన సమయంలో స్థానిక టీడీపీ కార్పొరేటర్ టూలెట్ బోర్డు ఉన్న తన ఇంటికి ఒక జంటను పంపించడం జరిగిందన్నారు. షిర్డీలో ఉన్న నాకు వారెవరన్న విషయం తెలియక మధ్యవర్తి, ఇంటి పైన అద్దెకు ఉండేవారి ద్వారా నేను వారికి ఇంటిని అద్దెకు ఇవ్వడం జరిగిందన్నారు. తదనాతరం తన ఇంటిలోకి అద్దెకు దిగిన అతను ఒక కేసులో ముద్దాయిని తెలియడంతో వారిని ఇళ్ళు కాళీ చెయ్యాలని సూచిండం జరిగిందని పేర్కొన్నారు. టీడీపీ నేతలు తాను ముద్దాయిలకు సహకరిస్తున్నానని, ముద్దాయిలకు ఇంటిని అద్దెకు ఇస్తున్నానంటూ మాట్లాడడం సబబు కాదన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే సత్తాలేక అవ్వాకులు.. చవ్వాకులు చెప్పడం సరికాదన్నారు. తనను ఏమి చెయ్యలేని టీడీపీ నాయకులు పార్టీకి, మాజీ ఎంపీ భరత్కు తనకు చెడ్డపేరు ఆపాదించాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. పోలీసులు కూడా పార్టీలకు అంటకాగుతూ తన పట్ల ప్రవర్తించిన తీరు సరికాదన్నారు. వారికి వీడియోలు కావాలంటే కాఫీ చేసుకోవాలే తప్ప తన ఇంటిలో ఉన్న కమెరాలను, డివిఆర్ లను పోలీసులు తీసుకుపోవడం ఎంతవరకు సమంజనమని ఆమె ప్రశ్నించారు.

# దేవస్థానంధర్మకర్తల మండలి సమావేశం




**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ డిసెంబర్ 26:** దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్నాయుడుఅధ్యక్షన ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించబడింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారియం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యులైన శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు, ప్రత్యేక ఆహ్వానితులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈనాటి సమావేశంలో మొత్తం 55 అంశాలు చర్చించబడ్డాయి. వీటిలో 47, అంశాలు ఆమోదించబడగా, 2 అంశాలను వాయిదా వేయడం జరిగింది. ఒక అంశం తిరస్కరించబడింది. మరో 5 అంశాలను మరింత కూలంకషంగా చర్చించి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడు. సమావేశంలో తీసుకోబడిన ముఖ్యమైన నిర్ణయాల గురించి ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతు గుంట రమేష్నాయుడు వివరించారు. రోజురోజుకు పెరుగుతున్న భక్తులరద్దీని దృష్టిలో పెట్టుకుని భక్తుల సౌకర్యార్థం క్యూ కాంప్లెక్సునిర్మాణాన్ని నిర్మించాలని తీర్మానించామన్నారు. ఇందుకు సంబంధించిన ప్లాన్ మరియు అంచనాలను రూపొందించి తదనుగుణంగా చర్యలు తీసుకోబడుతాయన్నారు. భక్తులలో మరింతగా భక్తిభావాలను పెంపొందింపజేసి వారిలో ఆధ్యాత్మికచింతనను కలిగించేందుకు నక్షత్రవనంలో 150 అడుగుల అర్థనారీశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. వైదిక, శిల్పరంగాలకు చెందిన నిపుణుల సూచనలు సలహాల మేరకు ఈ విగ్రహం రూపొందించబడుతుందన్నారు.సిమెంటుతో ఈ విగ్రహాన్ని తయారు చేయాలని నిర్ణయించినట్లుగా తెలియజేశారు.



చెంచుగూడాలలో విరివిగా ధర్మప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని తీర్మానించామన్నారు. ఈ ధర్మప్రచార కార్యక్రమాలలో పాల్గొను చెంచు గిరిజనులకు హుండీల ద్వారా వచ్చే వస్త్రాలను చీర, పంచెలను బహూకరించడం జరుగుతుందని కూడా తెలియజేశారు. హాటకేశ్వరం వద్ద గల దేవస్థానం స్థలంలో విశాలమైన పార్కింగు ప్రదేశం ఏర్పాటు చేయాలని తీర్మానించినట్లుగా తెలియజేశారు. ఈ పార్కింగు ప్రదేశాలలోనే శౌచాలయం వంటి మౌలిక సదుపాయాలను కూడా కల్పించడం జరుగుతుందన్నారు. శ్రీ భ్రమరాంబాదేవి ఆలయ ప్రవేశద్వార మండపంలో ఒక స్తంభం లోపలివైపుకు కొద్దిగా ఒరిగినట్లుగా కనిస్తుందన్న కారణంగా భద్రతను దృష్టిలో ఉంచుకుని మరియు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకుగాను నిపుణుల సూచనలు అనుసరించి అమ్మవారి రాజగోపుర పునర్నిర్మాణాన్ని చేయాలని తీర్మానించడం జరిగిందన్నారు. ఈ విషయమై ఆయా రంగాలలోని నిపుణుల సలహాలను కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. శ్రీశైలక్షేత్ర పరిరక్షణలో భాగంగా దేవదాయశాఖ నియమనిబంధనలను అనుసరించి క్షేత్రపరిధిలో అన్యమత ప్రచారం జరగకుండా చూసేందుకు, క్షేత్రంలో మద్యం, మాంసం మొదలైన నిషేధిత వస్తువులు రాకుండా కట్టడి చేసేందుకు ప్రత్యేకంగా దేవస్థానం అధికారులతో విజిలెన్సు కమిటీ ఏర్పాటు చేయాలని తీర్మానించడం జరిగిందన్నారు. దేవస్థానంలో విధులు నిర్వహించే ఎస్.పి.ఎఫ్ సిబ్బందిని పర్యవేక్షించేందుకు మరియు క్షేత్ర భద్రతా చర్యల పర్యవేక్షణకు డి.ఎస్.పి స్థాయి అధికారిని ఏర్పాటు చేసుకోవాలని తీర్మానించినట్లు తెలియజేశారు.అదేవిధంగా భద్రతా చర్యలలో భాగంగా క్షుణ్ణంగాతనిఖీలు చేసేందుకు బాంబు స్క్వాడ్ను కూడా ఏర్పాటుచేసుకోవాలని కూడా తీర్మానించామన్నారు. ఇంకా ధర్మకర్తల మండలి అధ్యక్షులు మాట్లాడుతూ రాబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మరియు ఉగాది మహెూత్సవాల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భక్తులకు ఏ మాత్రం అసౌకర్యం కలగకుండా వుండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా క్షేత్రాన్ని దర్శించే సామాన్య భక్తులకు మరియు మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు.

# ఎండలతో కార్లకు తీవ్ర నష్టం.. ఈ చిట్కాలు పాటిస్తే ఉపశమనం..



వేసవి నేపథ్యంలో ఎండలు విపరీతంగా పెరిగిపోయాయి. ఉదయం 8 గంటలు దాటితే చాలు సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఒక మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ రోడ్లపై జన సంచారం కనిపించడం లేదు. అత్యవసర పనులైతే తప్ప మామూలుగా ఎవ్వరూ బయటకు రావడం లేదు. ఎండ వేడిమి నుంచి రక్షించుకోవడానికి ప్రజలు అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే ఎండ వల్ల మనుషులకే కాదు కార్లకు కూడా అనేక నష్టాలు కలుగుతాయి. వాటిని కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. ఈ నేపథ్యంలో ఎండ నుంచి కార్లను రక్షించుకునే చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాం. దేశంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ప్రస్తుతం 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలాంటి సమయంలో కార్లను కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. ఎండలో డ్రైవింగ్ చేయడం వల్ల మీకు అసౌకర్యం కలగడంతో పాటు కారుకూ నష్టం వాటిల్లుతుంది. ముఖ్యంగా విండ్ షీల్డ్ పగుళ్లు తీస్తుంది. పెయింట్ వాడిపోయే ప్రమాదం ఉంది. అధిక వేడి కారణంగా టైర్లు హీటెక్కిపోతాయి. ఇలాంటి సమయంలో ఈ కింద తెలిసిన విధంగా కార్లను సంరక్షించుకోవాలి. ఎండా కాలంలో కారును వాడకుండా ఇంటిలోనే ఉంచడం కుదరదు. మన అవసరాలకు అనుగుణంగా దాన్ని ఉపయోగించుకోవాలి. కాబట్టి సాధ్యమైనంత వరకూ కారును నీడ కింద పార్కు చేయాలి. ఎందుకంటే సుమారు 30 నిమిషాల పాటు కారు ఎండలో ఉంటే లోపలి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయి. ప్రయాణం సమయంలో ఒక అరగంట పాటు చెట్ల కింద ఆపడం వల్ల మీతో పాటు కారుకు మంచి జరుగుతుంది. క్యాబిన్ చల్లబడడమే కాకుండా పెయింట్, డాష్ బోర్డు లో పగుళ్లు రాకుండా ఉంటాయి. పార్కింగ్ చేసే ప్రదేశాల్లో నీడ లేనప్పుడు సన్ షేడ్ లు, విండో నైజర్లను ఉపయోగించుకోవాలి. ఇవి సూర్యరశ్మిని నిరోధించి, కారు లోపలి భాగాన్ని చల్లగా ఉంచుతాయి. ముందు వెనుక ఉన్న కిటికీలపై వీటిని ఉంచడం మంచిది. అదే సమయంలో స్టీరింగ్ వీల్, సీట్లపై తువాళు కప్పడం మర్చిపోవద్దు. తువాళ్లపై నీటిని చల్లడం వల్ల మరింత చల్లదనం అందుతుంది. ఈ పద్ధతులు కారు లోపల భాగం వేడెక్కకుండా చూడటానికి ఎంతో సహాయ పడతాయి.

### ఒక్కసారి ఛార్జ్తో 449 కిలోమీటర్లు జాలీ జాలీగా..

బయట గాలి కారు లోపలకు వెళ్లడానికి వీలుగా, లోపలి భాగం వేడెక్క కుండా ఉండేందుకు కొద్దిగా కిటికీల తెరవడం చాలా మంచిది. దీని వల్ల లోపలి గాలి బయటకు, బయట గాలి లోపలకు వెళ్లి ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. ఇటీవల సౌరశక్తితో పనిచేసే ఫ్యాన్లు ఎక్కువగా తయారవుతున్నాయి. వాటిని కారులో ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇంజిన్ ఆఫ్ లో ఉన్నప్పుడు క్యాబిన్ ఉష్ణోగ్రతను సరి చేస్తాయి. ఎండలో పార్కు చేసిన సమయంలోనూ ఉపయోగపడతాయి.

# మీ అద్దెదారు, ఉద్యోగి మీకు ఇచ్చే ఆధార్ నకిలీదా? కాదా? గుర్తించడం ఎలా?

ఈ రోజుల్లో చాలా మంది నకిలీ ఆధార్ కార్డులను తయారు చేసుకుంటున్నారు. సాధారణంగా ఎవరైనా ఇంట్లో అద్దెకు దిగితే ఇంటి యజమాని ఆధార్ కార్డు జిరాక్స్ను అడుగుతాడు. అలాంటి సమయంలో అద్దెకు ఉండేవారు, లేదా ఉద్యోగులు నకిలీ ఆధార్కార్డును సమర్పించుకుంటారు. మరి వారి ఆధార్ నకిలీదా? ఒరిజినలా? తెలుసుకోవడం ఎలా? ఆధార్ కార్డు ఒక ముఖ్యమైన పత్రం. నేడు అది ప్రతి భారతీయుడి గుర్తింపుతో ముడిపడి ఉంది. ఏ పనికైనా ఆధార్ కార్డు ఖచ్చితంగా అవసరం. అటువంటి పరిస్థితిలో చాలా మంది స్కామర్లు, బయటి వ్యక్తులు నకిలీ ఆధార్ కార్డుల సహాయం తీసుకుంటున్నారు. అందువల్ల ఆధార్ కార్డును ధృవీకరించడం ముఖ్యం. ఇంటి నుండే వెబ్సైట్, మొబైల్ యాప్ ద్వారా ఆధార్ కార్డును ఎలా ధృవీకరించాలో తెలుసుకుందాం.

### మొబైల్ యాప్ ద్వారా ఎలా ధృవీకరించాలి?

**ఆధార్ కార్డును నియంత్రించే సంస్థ యాప్ను ప్రారంభించింది. ఈ యాప్ ద్వారా మీరు నకిలీ ఆధార్ కార్డును క్షణాల్లో తెలుసుకోవచ్చు.**

1. ముందుగా మీరు ప్లే స్టోర్ నుండి యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలి.

2..డౌన్లోడ్ చేసుకున్న తర్వాత మీరు లాగిన్ అవ్వాలి.

3. లాగిన్ అయిన తర్వాత, మీరు ఇక్కడ ఇచ్చిన మై ఆధార్ విభాగానికి వెళ్లాలి.

4. ఇక్కడ మీరు ఆధార్ వివరాలు, స్థానాన్ని నమోదు చేయాలి.

5.ఆ తర్వాత ఆధార్ కార్డు నకిలీదా కాదా అని మీకు




తెలుస్తుంది.

### కోడ్తో తనిఖీ చేయాలా?

ఇప్పుడు కొత్త ఆధార్ కార్డులో ద్వారా కోడ్ కూడా అందించింది. ఆ వ్యక్తికి సంబంధించిన మొత్తం సమాచారం ఈ కోడ్లో ఉంటుంది. వీటిలో పేరు, చిరునామా, పుట్టిన తేదీ, ఫోటో మొదలైనవి ఉన్నాయి.

1. ముందుగా మీరు ప్లే స్టోర్ నుండి ఆధార్ స్కానర్ యాప్ను డౌన్లోడ్ చేసుకోవాలి.

2. దీని తర్వాత ఈ యాప్ ద్వారా ఆధార్ కార్డులో ఇచ్చిన కోడ్ను స్కాన్ చేయండి.

3. ఆ తర్వాత మీరు వివరాలను చూస్తారు. కానీ ఈ ఆధార్ కార్డు నకిలీదైతే, కోడ్ స్కాన్ చేసిన తర్వాత కూడా ఎటువంటి సమాచారం కనిపించదు.

ఈ విధంగా మీరు నకిలీ ఆధార్ కార్డును గుర్తించవచు

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559